## శబరిమల, తదితర ప్రాంతాల్లో మహిళలకు ప్రవేశం

**విచారణకు 9మంది న్యాయమూర్తులతో ధర్మాసనం**

న్యూఢిల్లీ,ఫిబ్రవరి16(ప్రజాజ్యోతి): కేరళలోని శబరిమల అయ్యప్ప ఆలయంలోకి అన్ని వయసుల మహిళలకు ప్రవేశం కల్పిస్తూ

మిగతా1 2లో..


జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం


## జేఈఈ మెయిన్ ఫలితాల విడుదల

**వందశాతంతో సత్తాచాటిన ముగ్గురు తెలుగు విద్యార్థులు**

న్యూఢిల్లీ,ఫిబ్రవరి16(ప్రజాజ్యోతి): దేశ వ్యాప్తంగా లక్షలాది మంది విద్యార్థులు ఉత్కంఠతో ఎదురుచూస్తోన్న జేఈఈ (మెయిన్) పేపర్-1

మిగతా 2లో..



ఆదిలాబాద్, హైదరాబాద్ | మంగళవారం 17 ఫిబ్రవరి 2026 | సంపుటి: 18 | సంచిక: 343 | పేజీలు: 12 | వెల: రూ.5 | RNI No : TELTEL/2008/24799

విశ్వావసు నామ సంవత్సరం , మాఘ మాసము , ఉత్తరాయణము , శిశిర రుతువు, సూర్యోదయం : 06:40 AM , సూర్యాస్తమయం : 06:26 PM. దిన ఆనందాది యోగము : అమృత యోగము, ఫలితము: కార్యసిద్ధి , నూతన ఆభరణ వస్త్ర లాభము


Published from ADILABAD, RANGAREDDY (HYDERABAD), NIZAMABAD, WARANGAL http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com


# గందరగోళంగా మున్సిపల్ చైర్మన్ల ఎంపిక




## మెజార్టీ చైర్మన్లు, వైస్ చైర్మన్లు హస్తగతం

- ఎంఐఎం మద్దతుతో నిజామాబాద్‌లో పాగా
- హంగ్ మున్సిపాలిటీల్లో చక్రం తిప్పిన హస్తం
- ఎక్స్ అఫీషియో సభ్యుల బలంతో కాంగ్రెస్ పైచేయి
- ఏడు కార్పోరేషన్లలో ఐదింటిని దక్కించుకున్న కాంగ్రెస్
- కొత్తగూడెంలో సిపిఐకి మద్దతు ప్రకటన
- కరీంనగర్ పీఠంపై జెండా పాతిన కమలం
- 105 మున్సిపాలిటీల్లో చైర్మన్, వైస్ చైర్మన్ ఎన్నిక
- 84 కాంగ్రెస్ ,17 బీఆర్ఎస్, 1 బిజెపి
- కోరం లేక 11 మున్సిపాలిటీల్లో ఎన్నిక వాయిదా





హైదరాబాద్,ఫిబ్రవరి16(ప్రజాజ్యోతి): తెలంగాణలో మున్సిపల్ చైర్మన్లు, వైఎస్ చైర్మన్ల ఎన్నికలో తీవ్ర గందరగోళం నడిచింది. పలుచోట్ల ఫిరాయింపులు చోటుచేసుకున్నాయి. అత్యధిక సీట్లు సాధించినా కొన్నిచోట్ల ఎక్స్ అఫీషియో సభ్యుల మద్దతుతో కాంగ్రెస్ పలు మున్సిపాలిటీలను సొంతం చేసుకుంది. జనగామ, తొర్రూరు తదితర ప్రాంతాల్లో గందరగోళం వల్ల ఎన్నికను వాయిదా వేశారు. ఇకపోతే అధికార కాంగ్రెస్ పార్టీ అన్నిచోట్లా ఆధిక్యం ప్రదర్శించింది. హంగ్ ఏర్పడిన చోట్ల పైచేయి సాధించింది. సిఎం రేవంత్ ఆదేశాలతో కాంగ్రెస్ వ్యూహాత్మకంగా అడుగులు వేసింది. తెలంగాణ వ్యాప్తంగా 105 మున్సిపాలిటీల్లో చైర్మన్, వైస్ చైర్మన్ ఎన్నిక పక్రియ పూర్తయింది. మరో 11 మున్సిపాలిటీల్లో చైర్మన్ల ఎన్నిక వాయిదా పడింది. ఎన్నిక జరిగిన 105 మున్సిపాలిటీల్లో 84 కాంగ్రెస్ కైవసం చేసుకోగా.. 17 బీఆర్ఎస్ చేజిక్కించుకుంది.

మిగతా 2లో..

## జనగామ మున్సిపల్ ఎన్నికలో హైడ్రామా

- కాంగ్రెస్, బిఆర్ఎస్‌ల పోటాపోటీ నినాదాలు
- హంగ్ ఏర్పడడంతో దక్కించుకునేందుకు ఎత్తులు
- కౌన్సిలర్ ఫాతిమా కిడ్నాప్ అంటూ ప్రచారం
- కాంగ్రెస్ తీరుపై మండిపడ్డ ఎమ్మెల్యే పల్లా

జనగామ,ఫిబ్రవరి16(ప్రజాజ్యోతి): తెలంగాణ మున్సిపల్ ఎన్నికల ఫలితాల అనంతరం మున్సిపల్ పీఠాలను దక్కించుకునే క్రమంలో రాజకీయంగా తీవ్ర ఉత్కంఠ నెలకొంది. ముఖ్యంగా జనగామ మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్ ఎన్నిక సోమవారం నాటకీయ పరిణామాల మధ్య వాయిదా పడింది. మున్సిపల్ కార్యాలయం వద్ద చోటుచేసుకున్న ఆందోళనలు, కౌన్సిల్ హాల్‌లో సభ్యుల మధ్య నెలకొన్న గందరగోళం వల్ల సభ నియంత్రణలో లేదని, అందుకే ఎన్నికను రేపటికి వాయిదా వేస్తున్నట్లు

మిగతా 2లో..

## తొర్రూరులో ఇరు వర్గాల

# బాహాబాహీ

- పరస్పర నినాదాలతో స్వల్ప ఉద్రిక్తత
- బీఆర్ఎస్ ఆధిక్యాన్ని దెబ్బతీసిన ఎక్స్ అఫీషియో
- ఎర్రబెల్లిని అడ్డుకున్న కాంగ్రెస్ కార్యకర్తలు
- రంగంలోకి దిగి పరిస్థితిని అదుపు చేసిన ఎస్పీ
- కరీంనగర్‌పై బిజెపి జెండా
- మేయర్‌గా కొలగాని శ్రీనివాస్ ఎన్నిక
- డిప్యూటీ మేయర్‌గాసునీల్ రావు ఎంపిక
- బిజెపికి లాభించిన బీఆర్ఎస్ తటస్థ వైఖరి
- జగిత్యాలలో కుదిరిన సయోధ్య
- మున్సిపల్ చైర్‌పర్సన్‌గా సమిండ్ల వాణిని ఎంపిక
- వైస్ చైర్మన్ పదవికి పర్వీన్‌కు అవకాశం
- కామారెడ్డి చైర్‌పర్సన్‌గా ఇప్ప ఉమారాణి
- నిజామాబాద్ మేయర్ పీఠం దక్కించుకున్న కాంగ్రెస్
- నారాయణపేట చైర్‌పర్సన్‌గా శ్వేతాయాదవ్



మహబూబాబాద్,ఫిబ్రవరి16(ప్రజాజ్యోతి): తెలంగాణలో మేయర్లు, డిప్యూటీ మేయర్‌లు, మున్సిపల్ చైర్మన్‌లు, వైస్ చైర్మన్‌ల ఎన్నిక పక్రియ కొనసాగుతున్న వేళ పలుచోట్ల తీవ్ర ఉద్రిక్తతలు నెలకొన్నాయి. స్పష్టమైన మెజారిటీ ఉన్న కార్పొరేషన్లు, మున్సిపాలిటీల్లో ఎన్నిక సజావుగా సాగుతోంది. కానీ హంగ్ వచ్చిన పలు మున్సిపాలిటీల్లో పరిస్థితులు ఉద్రిక్తంగా మారాయి. ఆయా మున్సిపాలిటీల్లో పాగా వేసేందుకు ప్రధాన రాజకీయ పార్టీలు ఎత్తులకుపైఎత్తులు వేస్తున్నారు. ఈ క్రమంలో పలు మున్సిపాలిటీల్లో ఘర్షణలు, ఆందోళనలు జరిగాయి. ముఖ్యంగా మహబూబాబాద్ జిల్లా తొర్రూర్‌లో ఉద్రిక్తత నెలకొంది. అక్కడ బీఆర్ఎస్‌కు మెజారిటీ వచ్చినా ఎక్స్అఫిషియో మెంబర్ల ఓట్లతో బలాలు సమానం

మిగతా 2లో..

## నేటినుంచి హైటెక్స్ వేదికగా బయో ఏషియా సదస్సు

**రెండ్రోజుల పాటు జరుగనున్న అంతర్జాతీయ సదస్సు**

**సదస్సును ప్రారంభించనున్న సీఎం రేవంత్ రెడ్డి**




హైదరాబాద్,ఫిబ్రవరి16(ప్రజాజ్యోతి): తెలంగాణ ప్రభుత్వం ప్రపంచ స్థాయిలో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న 23వ బయో ఏషియా 2026 అంతర్జాతీయ సదస్సు ఫిబ్రవరి 17 మంగళవారం నుండి భాగ్యనగరంలో అట్టహాసంగా ప్రారంభం కానుంది.
హైదరాబాద్‌లోని హైటెక్స్ వేదికగా రెండు రోజుల పాటు జరగనున్న ఈ సదస్సును రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి ప్రారంభించనున్నారు. ఈ ఏడాది సదస్సును 'టెక్‌బయో అన్‌లీష్డ్ ఏఐ, ఆటోమేషన్, జీవశాస్త్ర రంగంలో

మిగతా 12లో..

## అన్నిరంగాల్లో కృత్రిమ మేధ

# వినియోగం

- సానుకూల దిశగా ఆలోచిస్తేనూ మేలు
- దుర్వినియోగం చేస్తే దుష్ఫలితాలు తప్పవు
- కేంద్రమంత్రి జితిన్ ప్రసాద్ వెల్లడి
- ఏఐ సదస్సుకు భారీగా భద్రతా ఏర్పాట్లు
- ఏఐ సమ్మిట్‌కు భారత్ వేదిక కావడం గర్వకారణం
- ప్రపంచ దేశాలకు ప్రధాని మోడీ ఆహ్వానం

న్యూఢిల్లీ,ఫిబ్రవరి16(ప్రజాజ్యోతి): అన్ని రంగాల్లో కృత్రిమ మేధ వినియోగం రోజు రోజుకూ పెరుగుతోంది. దీనివల్ల అనేక ప్రయోజనాలు ఉన్నప్పటికీ ఏఐను దుర్వినియోగం చేయడం వల్ల తీవ్ర పరిస్థితులు ఏర్పడుతాయని ఎలక్ట్రానిక్స్, ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ సహాయ మంత్రి జితిన్ ప్రసాద హెచ్చరించారు. ఏఐ వాడకంలో అప్రమత్తత అవసరమని..దీనిని తప్పుడు సమాచార వ్యాప్తి కోసం వాడితే దేశంలోని

మిగతా 12లో..



## అంగరంగ వైభవంగా మల్లన్న పెద్దపట్నం

- లింగోద్భవ కాలంలో మహాన్యాస రుద్రాభిషేకం
- వేలాదిమంది భక్తులతో కొమురవెల్లి జనసంద్రం
- శివసత్తుల పూనకాలతో మార్మోగిన ఆలయ ప్రాంగణం

8లో

## రైతులకు ప్రభుత్వం తీపి కబురు

**సన్నవడ్ల బకాయిలు రూ.514.36 కోట్లు విడుదల**

హైదరాబాద్, ఫిబ్రవరి16(ప్రజాజ్యోతి): ధాన్యం రైతులకు తెలంగాణ ప్రభుత్వం తీపి కబురు అందించింది. ఖరీఫ్‌లో సన్న వడ్లు కొనుగోలుకు సంబంధించి పెండింగ్‌లో ఉన్న బోనస్ బకాయిలను క్లియర్ చేస్తూ రూ.514.36 కోట్ల నిధులను విడుదల చేసింది. క్వింటల్‌కు రూ.500 చొప్పున బోనస్ రూపంలో రైతుల ఖాతాల్లో

మిగతా 12లో..

## సెంట్రల్ వర్సిటీ ల్యాప్‌టాప్ చోరీ కేసు

**ముగ్గురు నిందితులను అరెస్ట్ చేసిన పోలీసులు**

హైదరాబాద్, ఫిబ్రవరి16(ప్రజాజ్యోతి): హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీలో ల్యాప్‌టాప్‌ల చోరీ కేసును గచ్చిబౌలి పోలీసులు చేధించారు. ఈ కేసులో ముగ్గురు నిందితులను అరెస్ట్ చేశారు. సీఆర్ రావు ఏఐఎమ్‌సీఎస్ విభాగం టార్గెగా చోరీ జరిగినట్లు పోలీసులు తెలిపారు. చోరీలో

మిగతా 12లో..

## ఇక ఈ అవమానాన్ని

# భరించలేను

- పార్టీలో కొనసాగడం కష్టంగానే ఉంది
- జగిత్యాలను బీఆర్ఎస్ ఎమ్మెల్యేకు రాసిచ్చారు
- మాజీ ఎమ్మెల్సీ కాంగ్రెస్ నేత జీవన్ రెడ్డి ఆవేదన




జగిత్యాల,ఫిబ్రవరి16(ప్రజాజ్యోతి): కాంగ్రెస్ సీనియర్ నేత, మాజీ ఎమ్మెల్యే జీవన్‌రెడ్డి ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. పార్టీలో కొనసాగడంపై ఆలోచిస్తున్నట్లు చెప్పారు. భవిష్యత్ ఏంటో గోచరించడం లేదని, అవమానాలు ఇంకెంతకాలం భరించాలని ఆవేదన వ్యక్తం చేశారు. జగిత్యాల మున్సిపల్ ఎన్నికల సందర్భంగా జీవన్‌రెడ్డి, ఎమ్మెల్యే సంజయ్ వర్గాల మధ్య విభేదాలు తలెత్తిన సంగతి తెలిసిందే. కాంగ్రెస్ మెజార్టీ స్థానాలు కైవసం చేసుకున్నప్పటికీ.. చైర్మన్ పదవి ఎవరికి ఇస్తారన్న దానిపై ప్రతిష్టంభన ఏర్పడింది. ఈ క్రమంలోనే జీవన్‌రెడ్డి, ఎమ్మెల్యే సంజయ్ వర్గీయులు క్యాంప్ రాజకీయాలు చేశారు. చివరికి సంజయ్ వర్గానికి చెందిన వ్యక్తి చైర్మన్‌గా

మిగతా 12లో..

# బడ్జెట్‌లో గల్ఫ్ కార్మికుల సంక్షేమానికి 1000 కోట్లు కేటాయించాలి




**జన్నారం, ఫిబ్రవరి 16 (ప్రజాజ్యోతి) :** ఈనెల ఫిబ్రవరి 26న ప్రారంభమయ్యే తెలంగాణ బడ్జెట్లో గల్ఫ్ కార్మికుల సంక్షేమం కోసం గల్ఫ్ వెల్ఫేర్ బోర్డు ఏర్పాటు చేసి 1000 కోట్లు కేటాయించాలని తెలంగాణ గల్ఫ్ కార్మికుల సంక్షేమ సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు కల్లెడ భూమయ్య డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టోలో గల్ఫ్ బోర్డ్ ఏర్పాటు చేస్తామని ఇచ్చిన హామీతోపాటు 2024 ఏప్రిల్ 16న హైదరాబాద్ లో జరిగిన గల్ఫ్ సంఘాల సమావేశంలో సీఎం రేవంత్ రెడ్డి గల్ఫ్ కార్మికులకు ఇచ్చిన మాటను నిలబెట్టుకోవాలని కోరారు. 2024 నుండి గల్ఫ్ దేశాల్లో ప్రాణాలు కోల్పో యిన కార్మికుల కుటుంబాలకు 5 లక్షల ఎక్స్గ్రేషియా అమలులో ఉన్నప్పటికీ, 20 24 సంవత్సరానికి ముందు మృతి చెందిన వారికి కూడా వర్తింపజేయాలని అంతే కాకుండా పెండింగ్‌లో ఉన్న నిధులను వెంటనే విడుదల చేయాలని కోరారు. విదేశీ జైళ్లలో ఉన్నవారికి న్యాయ సహాయం, మృతదేహాల రవాణా సరళీకరణ వంటి చర్య లను ఈ బడ్జెట్‌లో ప్రవేశపెట్టాలని కోరారు. 2026 27 బడ్జెట్లో రాష్ట్ర ప్రభుత్వం గల్ఫ్ కార్మికుల కోసం స్పష్టమైన నిధులు కేటాయించి గల్ఫ్ కార్మికులకు న్యాయం చేయాలని ఇచ్చిన మాట నిలబెట్టుకోవాలని డిమాండ్ చేశారు. లేనియెడల రానున్న రోజుల్లో గల్ఫ్ జేఏసీతో కలిసి ఉద్యమాన్ని ముందుకు తీసుకెళ్తామని అన్నారు,

## ఆకట్టుకున్న నటరాజ కళాక్షేత్రం విద్యార్థుల కూచిపూడి నృత్య ప్రదర్శన



**జన్నారం, ఫిబ్రవరి 16 (ప్రజాజ్యోతి) :** హైదరాబాద్ రాష్ట్రపతి నిలయం ప్రాంగణంలో నిర్వహించిన సాంస్కృతిక మహోత్సవంలో నటరాజ కళాక్షేత్రం జన్నారం, లక్షెట్టిపేట శాఖలకు చెందిన విద్యార్థులు ప్రదర్శించిన కూచిపూడి నృత్యం పలువురిని ఆకట్టుకుంది. వారు చేసిన కూచిపూడి నృత్య ప్రదర్శనతో సభలోని ప్రతి ఒక్కరు మంత్రముగ్ధులయ్యారు. సభకు హాజరైన ప్రముఖులు, కళాభిమానులు విద్యార్థుల ప్రతి ప్రశంసిస్తూ అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా నటరాజ కళాక్షేత్రం డాన్స్ మాస్టర్ నర్మల గౌడ్ మాట్లాడుతూ రాష్ట్రపతి నిలయంలో నాట్యం చేయడం చాలా అదృష్టంగా భావిస్తున్నామని మా విద్యార్థులు చేసిన కూచిపూడి నృత్య పరిచిన పలువురిని ఆకట్టుకుందని అన్నారు.

## గుండా స్నేహ నిర్ణయంతో మారిన సమీకరణాలు

- పార్టీ వ్యతిరేక చర్యలపై డీసీసీ కఠిన చర్యలు
- గుండా స్నేహ, గుండా శ్యామ్, అనిల్ గౌడ్ సస్పెన్షన్
- ఆసిఫాబాద్ జిల్లా రాజకీయాల్లో సంచలనం



**ఆసిఫాబాద్ టౌన్ ఫిబ్రవరి 16 ప్రజా జ్యోతి :** కుమురం భీమ్ జిల్లాలో రాజకీయ పరిణామాలు మరింత ఉత్కంఠ రేపుతున్నాయి. ఆసిఫాబాద్ మున్సిపల్ చైర్మన్ పీఠం కాంగ్రెస్ పార్టీకి దక్కకపోవడంతో జిల్లా రాజకీయాలు వేడెక్కాయి.

మున్సిపల్ చైర్మన్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గుండా స్నేహ కీలక సమయంలో బీఆర్ఎస్ అభ్యర్థికి మద్దతు తెలపడంతో భారత రాష్ట్ర సమితి (బీఆర్ఎస్) చైర్మన్ పీఠాన్ని దక్కించుకుంది.

మెజారిటీ సమీకరణాలు కాంగ్రెస్ వైపు ఉన్నాయనే అంచనాల మధ్య ఈ పరిణామం చోటుచేసుకోవడం రాజకీయంగా ప్రాధాన్యత సంతరించుకుంది. ఈ వ్యవహారంపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసిన జిల్లా కాంగ్రెస్ కమిటీ (డీసీసీ) పార్టీ వ్యతిరేక చర్యలకు పాల్పడ్డారనే ఆరోపణలతో కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థి గుండా స్నేహ, కాంగ్రెస్ యూత్ జిల్లా అధ్యక్షుడు గుండా శ్యామ్, కాంగ్రెస్ పార్టీ నాయకుడు అనిల్ గౌడ్‌లను సస్పెండ్ చేసినట్లు ప్రకటించింది. పార్టీ క్రమశిక్షణకు విరుద్ధంగా వ్యవహరించిన వారిపై కఠిన చర్యలు తప్పవని డీసీసీ స్పష్టం చేసింది. మరోవైపు బీఆర్ఎస్ నాయకులు మాత్రం ఇది తమ రాజకీయ వ్యూహంలో భాగమని పేర్కొంటున్నారు. ఆసిఫాబాద్ మున్సిపాలిటీలో చోటుచేసుకున్న ఈ పరిణామం స్థానిక రాజకీయాల్లో కొత్త చర్చలకు దారితీస్తోంది.

## ఆసిఫాబాద్ జిల్లాలో ఫిబ్రవరి 17న విద్యాసంస్థలకు సెలవు



**ఆసిఫాబాద్ టౌన్, ఫిబ్రవరి 16 ప్రజా జ్యోతి :** ఈ నెల 17న జిల్లాలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేట్ విద్యాసంస్థలకు సెలవు ప్రకటించారు. కే హరిత ప్రకటించిన ప్రకారం శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతిని పురస్కరించుకుని ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. అయితే 10వ తరగతి విద్యార్థులకు ప్రీ-ఫైనల్ పరీక్షలు నిర్వహించాల్సి ఉన్నందున వారికి ఈ సెలవు వర్తించదని స్పష్టం చేశారు. ఈ సెలవు దినాన్ని మార్చి 14న (రెండో శనివారం) పని దినంగా నిర్వహించాలని అన్ని విద్యాసంస్థలకు సూచించారు. జిల్లాలోని విద్యాసంస్థలు సంబంధిత ఆదేశాలను పాటించాలని కలెక్టర్ కార్యాలయం పేర్కొంది.

# నిర్మల్ మున్సిపాలిటీలో చైర్‌పర్సన్, వైస్ చైర్‌పర్సన్ ఎన్నికలు ఏకగ్రీవం







**నిర్మల్ జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 16, (ప్రజాజ్యోతి) :** నిర్మల్ మున్సిపాలిటీ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన చైర్‌పర్సన్, వైస్ చైర్‌పర్సన్ ఎన్నికల ప్రక్రియ ప్రశాంతంగా పూర్తైంది. జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ నియమించిన అధికారిగా పంచాయతీరాజ్ అధికారి శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఉదయం 11 గంటలకు ప్రత్యేక సమావేశం జరిగింది. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన 42 మంది కౌన్సిలర్లు ప్రమాణ స్వీకారం చేశారు. సమావేశానికి జనరల్ అబ్జర్వర్ వీరారెడ్డి హాజరయ్యారు. కోరం పూర్తి కావడంతో చైర్‌పర్సన్, వైస్ చైర్‌పర్సన్ ఎన్నికలను ఏకగ్రీవంగా నిర్వహించారు. చైర్‌పర్సన్‌గా అప్పాల కావ్య ఎన్నికయ్యారు. ప్రతిపాదకుడిగా కత్తి నరేందర్, బలపరిచిన వారిగా ఎం.డి. ఇమాన్ ఉల్లా ఉన్నారు. వైస్ చైర్‌పర్సన్‌గా అప్పాల గణేష్ చక్రవర్తి ఎన్నికయ్యారు. ప్రతిపాదకుడిగా తాజ్ అద్దీన్, బలపరిచిన వారిగా గొల్లా గోపినాథ్ ఉన్నారు. ప్రత్యేక అధికారి ఎన్నిక ఫలితాలను అధికారికంగా ప్రకటించి సమావేశాన్ని ముగించారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ జగదీశ్వర్ గౌడ్, డి.ఈ. హరి భువన్, తాహసిల్దార్ రాజు తదితరులు పాల్గొన్నారు.

# అప్పాల వంశానికే నిర్మల్ పురపీఠం

- నూతన చైర్ పర్సన్ అప్పాల కావ్య
- ఆలుమగలు ఛైర్మన్, వైస్ ఛైర్మన్





**నిర్మల్ జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 16, (ప్రజాజ్యోతి) :** నిర్మల్ పురపీఠం మళ్లీ అప్పాల వంశానికే దక్కింది. నూతన చైర్ పర్సన్ గా సోమవారం అప్పాల కావ్య ఎంపిక లాంఛనంగా జరిగింది. ఒకే కుటుంబానికి చెందిన నాలుగో వ్యక్తి చైర్మన్ అప్పాల కావ్య ప్రమాణం స్వీకారం చేశారు. కావ్య భర్త యువనేత మాజీ చైర్పర్సన్ ప్రస్తుతం వైస్ చైర్మన్ గా నియమించబడ్డారు. మున్సిపల్ చరిత్రలో భార్యాభర్తలు చైర్ పర్సన్, వైస్ చైర్మన్ గా ఎంపిక కావడం ఇదే తొలిసారి. బహుశా రాష్ట్ర చరిత్రలో కూడా ఇదే మొదటి రికార్డుగా నిల్వనుందని పలువురు అంటున్నారు. గతంలో అప్పల నర్సయ్య మున్సిపల్ చైర్ పర్సన్ గా ఆ తర్వాత కొద్ది కాలానికి అప్పల అనురాధ 2019లో అప్పల గణేష్ చక్రవర్తి చైర్ పర్సన్ గా తమ సేవలు అందించారు. ప్రస్తుతం ఎన్నికల్లో చైర్పర్సన్ పదవి జనరల్ మహిళకు కేటాయించడంతో గణేష్ చక్రవర్తి వ్యూహాత్మకంగా తన భార్యను 32 వ వార్డు నుంచి కౌన్సిలర్ గా పోటీ చేయించారు. తన రాజకీయ చతురతతో ఆమేను గెలిపించుకున్నారు .కాంగ్రెస్ సీనియర్ నేతలతో పలుసార్లు చర్చలు జరిపి అవగాహన కుదుర్చుకొని చైర్ పర్సన్ పీఠాన్ని కావ్య కే ప్రకటించడంలో సఫలీకృతులయ్యారు. ఫలితాల అనంతరం మరింత వ్యూహాత్మకంగా వ్యవహరించి చైర్పర్సన్ పాలనకు ఎలాంటి అవరోధం లేకుండా ఉండడానికి తానే వైస్ చైర్మన్ గా నిలబడడానికి మిగతా కౌన్సిలర్ల మద్దతు కూడగట్టుకున్నారు. నిర్మల్ కౌన్సిల్లో జరిగిన చైర్ పర్సన్ ఎన్నికలో కావ్య చైర్పర్సన్ గా తాను వైస్ చైర్మన్ గా లాంఛనంగా ఎంపిక కావడానికి మార్గం సుగమం చేసుకున్నారు. యువనేతగా తనకంటు ఓ ప్రత్యేకతను సొంతం చేసుకున్న గణేశ్ మరోమారు తన విలక్షణ చతురతను విస్పష్టం చేశారని రాజకీయ పరిశీలకులు అభిప్రాయ పడుతున్నారు. పుట్టినింట మెట్టినింట రాజకీయ నేపథ్యం కలిగిన కుటుంబం కావడం ఛైర్ పర్సన్ గా కావ్య తనకంటూ ప్రత్యేకతను చాటనుంది. ఉన్నత విద్యాధికురాలైన ఆమే విచక్షణతో తన పదవికి వన్నెతెస్తుందని పలువురు అంటున్నారు.

# భైంసా మున్సిపాలిటీలో చైర్మన్-వైస్ చైర్మన్ ఎన్నికలకు జిల్లా ఎస్పీ ప్రత్యక్ష పర్యవేక్షణ

– రాజ్యాంగబద్ధ ప్రక్రియకు కట్టుదిట్టమైన పోలీస్ భద్రత – జిల్లా ఎస్పీ జానకి షర్మిల








**నిర్మల్ ఫిబ్రవరి 16(ప్రజా జ్యోతి) :** జిల్లా కేంద్రంతో పాటు మూడు మున్సిపాలిటీలో ఈరోజు ప్రమాణస్వీకారాలు, చైర్మన్, వైస్ చైర్మన్ ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో జిల్లా ఎస్పీ డాజానకి షర్మిల భైంసా మున్సిపాలిటీ కార్యాలయాన్ని సందర్శించి భద్రతా ఏర్పాట్లను పరిశీలించారు. ఈ క్రమంలో గెలుపొందిన వారందరూ ఈరోజు ప్రమాణస్వీకారం చేయనుండగా, అనంతరం చైర్మన్ మరియు వైస్ చైర్మన్ ఎన్నిక ప్రక్రియ తెలంగాణ రాష్ట్ర ఎన్నికల కమిషన్ మార్గదర్శకాల ప్రకారం నిర్వహించబడనుంది. ఈ పక్రియలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా పోలీస్ శాఖ పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేసింది. ఎన్నికల ప్రక్రియ పూర్తిగా పారదర్శకంగా, ప్రశాంతంగా సాగేందుకు అవసరమైన అన్ని భద్రతా చర్యలు అమలు చేయబడ్డాయి. ఇదే విధంగా జిల్లాలోని ఇతర మున్సిపాలిటీలలో కూడా ప్రత్యేక పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేసినట్లు జిల్లా ఎస్పీ జానకి షర్మిల తెలిపారు. ప్రజలు ప్రలోభాలకు లోనుకాకుండా రాజ్యాంగబద్ధంగా తమ ఓటు హక్కును వినియోగించినట్లే, అభ్యర్థులు కూడా ఎలాంటి ఒత్తిళ్లకు లోనుకాకుండా స్వేచ్ఛగా, నిష్పక్షపాతంగా తమ ఓటు హక్కును వినియోగించుకునేందుకు అవసరమైన సదుపాయాలు కల్పించినట్లు జిల్లా ఎస్పీ జానకి షర్మిల స్పష్టం చేశారు. మున్సిపల్ చైర్మన్--వైస్ చైర్మన్ ఎన్నిక ప్రక్రియ ప్రశాంతంగా, విజయవంతంగా పూర్తయ్యేలా పోలీస్ శాఖ అప్రమత్తంగా పనిచేస్తుందని తెలిపారు.

# భక్తుల రక్షణకు వైద్య శాఖ ప్రత్యేక చర్యలు



**జైపూర్ ఫిబ్రవరి 16 ప్రజా జ్యోతి :** జైపూర్ మండలంలోని వేలాల జాతర లో 24 గంటలు వైద్య సేవలు అందిస్తున్న శిబిరాన్ని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఎస్. అనిత సందర్శించారు. శిబిరంలో అందుబాటులో ఉన్న వైద్య సదుపాయాలను పరిశీలించి, వైద్య సిబ్బందికి తగు సూచనలు, ఆదేశాలు జారీ చేశారు. జాతర సందర్భంగా అత్యవసర పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని అన్ని రకాల అత్యవసర మందులను సమృద్ధిగా నిల్వ ఉంచుకోవాలని ఆదేశించారు. ముఖ్యంగా వృద్ధులు, చిన్నపిల్లలు, గర్భిణీలు ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. జాతరలో తినుబండారాలను మూతలు కప్పి ఉంచాలని, దుమ్ము ధూళి వాలిన ఆహార పదార్థాలను తీసుకోరాదని భక్తులకు అవగాహన కల్పించారు. కేవలం శుభ్రమైన మంచినీరు తాగాలని, వేడి ఆహార పదార్థాలు మాత్రమే తీసుకోవాలని సూచించారు. దుమ్ము ధూళి ప్రభావం తగ్గించేందుకు ముఖానికి మాస్క్ లేదా గుడ్డ కట్టుకోవాలని చెప్పారు. వాతావరణ మార్పుల కారణంగా సర్ది, దగ్గు, జ్వరం వంటి వ్యాధులు వచ్చే అవకాశమున్నందున ముందస్తు జాగ్రత్తలు అవసరమని పేర్కొన్నారు. వైద్య శిబిరంలో సీపీఆర్‌పై సిబ్బంది అవగాహన పెంపొందించుకొని అత్యవసర పరిస్థితుల్లో తక్షణ చర్యలు చేపట్టాలని ఆదేశించారు. అత్యవసర సేవల కోసం 108 అంబులెన్స్‌ను సిద్ధంగా ఉంచినట్లు తెలిపారు. జాతర అనంతరం పరిసర గ్రామాల్లో కూడా జ్వరాలు ప్రబలే అవకాశమున్నందున గ్రామపంచాయతీ సహకారంతో వ్యాధి నియంత్రణ చర్యలు చేపట్టాలని సూచించారు. అత్యవసర కేసులను వెంటనే ఆసుపత్రికి తరలించాలని ఆదేశించారు. ఈ వైద్య శిబిరంలో అన్ని రకాల మందులతో పాటు వైద్యులు, వైద్య సిబ్బంది అందుబాటులో ఉన్నారు. భక్తులందరూ వైద్య శిబిరంలో అందిస్తున్న సేవలను వినియోగించుకోవాలని డాక్టర్ అనిత కోరారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారి డాక్టర్ శ్రావ్య, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ బృందం, డీపీఓ ప్రశాంతి, డీపిహెచ్ఎన్ ఆర్ఎస్ పద్మ, మార్తా, సుమన్, వసుమతి, జ్యోతి, పర్యవేక్షకులు, ఆర్బిఎస్‌కే వైద్యులు, ఆశా కార్యకర్తలు, 108 సిబ్బంది పాల్గొన్నారు.

# సామాజిక కార్యకర్త చప్పిడి ప్రకాశ్‌కు శాలువాతో సన్మానకార్యక్రమం..

## డబ్బా గ్రామ సర్పంచ్ డోంగ్రీ సంతోష్

**చింతలమానేపల్లి ఫిబ్రవరి 16 (ప్రజాజ్యోతి) ప్రతినిధి :** కుమురం భీం ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్ నియోజకవర్గం చింతలమనేపల్లి మండలం డబ్బా గ్రామ పంచాయతీ కార్యక్రమంలో యువ నూతన సర్పంచ్ డోంగ్రీ సంతోష్ సామాజిక కార్యకర్త చప్పిడి ప్రకాశ్‌ను అభినందించి శాలువాతో సన్మానం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పేద మధ్య తరగతి కుటుంబాలకు చెందిన పేద ప్రజలకు ఉచితంగా సహాయ కార్యక్రమాలు చేపట్టడం ఎంతో అభినందనీయం అని కొనియాడుతూ ఇలాంటి సామాజిక సేవ కార్యక్రమాలు మరిన్ని చేపట్టాలని ఆశిస్తూ యువత కి స్ఫూర్తి గా నిలవాలని కోరారు. ఈ కార్యక్రమం లో గ్రామ పంచాయతీ కార్యదర్శి కృష్ణ యాదవ్ మరియు తదితరులు పాల్గొన్నారు.



## వరుసగా ఉచిత వైద్య శిబిరలు నిర్వహిస్తున్న ఏ ఆర్ కే హాస్పిటల్




**అదిలాబాద్ టౌన్, ఫిబ్రవరి 16 (ప్రజాజ్యోతి) :** అదిలాబాద్ జిల్లా ఇంద్రవెల్లి మండల కేంద్రంలో ఏ ఆర్ కె హాస్పిటల్ అదిలాబాద్ వారి ఆధ్వర్యంలో సోమవారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఇందులో గ్రామ ప్రజలకు బీపీ షుగర్ టెస్టులు ఉచితంగా చేశారు. సంబంధించిన మందులు ఉచితంగా పంపిణీ చేశారు. ఇందులో సుమారు 200 మంది శిబిరంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్. రజిత్ కుమార్ ఎంబిబిఎస్ (జనరల్ లాప్రోస్కోపీ లెజర్) సర్జన్), డాక్టర్ అశ్విని రాథోడ్ (జనరల్ మెడిసిన్) మరియు వైద్య సిబ్బంది పాల్గొన్నారు. డాక్టర్.రజిత్ కుమార్ మాట్లాడుతూ ఉచిత వైద్య శిబిరానికి ఇంతటి స్పందన రావడం సంతోషకరమని, ఉచిత వైద్య శిబిరం నిర్వహించడంతో మరుముల గ్రామ ప్రజలకు అవగాహన వస్తుందని, ప్రతి ఒక్క యువతీ యువకులు బిపి షుగర్ టెస్టులు తప్పక చేసుకోవాలని అన్నారు. ఆదివాసి నిరుపేదలకు ఏ సమస్యలు ఉన్న మా హాస్పిటల్‌కు రావాలని తక్కువ ఖర్చుతో వైద్యం చేస్తామన్నారు.

## భక్తి శ్రద్ధలతో శివపార్వతుల కళ్యాణం



**జన్నారం, ఫిబ్రవరి 16 (ప్రజాజ్యోతి) :** జన్నారం మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్ సమీపంలో వీర్లగుట్ట పై వెలిసిన కంకాలమ్మ కేతేశ్వర స్వామి ఆలయంలో సోమవారం రోజున శివ పార్వతుల కల్యాణాన్ని ఆలయ కమిటీ ఆధ్వర్యంలో భక్తి శ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఆలయ పూజారి భూమయ్య శివపార్వతుల కల్యాణాన్ని ఘనంగా జరిపించారు. కళ్యాణం అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు. కల్యాణానికి వచ్చిన భక్తులకు ఆలయ ఛైర్మెన్ ఎం.ఆర్ నర్సింగరావు ఆధ్వర్యంలో అన్నదానం నిర్వహించారు. ఈ కళ్యాణ మహోత్సవంలో ఆలయ కమిటీ చైర్మన్ ఎమ్మార్ నరసింగ రావు, కోశాధికారి పిల్లి మల్లయ్య, గౌరవ అధ్యక్షులు చిలువేరు నర్సయ్య,ఉపాధ్యక్షులు పర్ల కనకయ్య, ఆలయ కమిటీ సభ్యులు సూరనేని కొండయ్య, పోతు సురేష్, పోతు రమణ, మదిరే సతీష్, నగురు మహేందర్, పిల్లి అంజయ్య, కోడి జుట్టు రాజన్న, నగురు సతీష్ నగురు, నరేష్ ,సంద కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ అభివృద్ధిలో రాజీ పడవద్దు

– మంచిర్యాల ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు



**మంచిర్యాల, 16, ఫిబ్రవరి (ప్రజా జ్యోతి) :** మంచిర్యాల: మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ అభివృద్ధిలో ఎలాంటి రాజీకి అవకాశం లేదని మంచిర్యాల ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు స్పష్టం చేశారు. సోమవారం మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయంలో కొత్తగా ఎన్నికైన మేయర్, ఉపమేయర్ మరియు కార్పొరేటర్ల ప్రమాణ స్వీకార కార్యక్రమానికి ఆయన ఎక్స్‌అఫీషియో సభ్యుడిగా హాజరయ్యారు. ప్రమాణ స్వీకారం అనంతరం విలేకరులతో మాట్లాడిన ఆయన, మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్‌ను రాష్ట్రంలోని అత్యుత్తమ కార్పొరేషన్‌గా తీర్చిదిద్దేందుకు అన్ని రకాలుగా తన వంతు కృషి చేస్తానని తెలిపారు. 60 డివిజన్లలో సమగ్ర అభివృద్ధి పనులు చేపట్టేలా పూర్తి సహకారం అందిస్తానని, అభివృద్ధి విషయంలో వెనక్కి తగ్గే ప్రసక్తే లేదని స్పష్టం చేశారు. పాలకవర్గం అభివృద్ధి దిశగా ముందడుగు వేయాలని, ఈ విషయంలో తన పూర్తి సహకారం ఎప్పుడూ ఉంటుందని హామీ ఇచ్చారు. మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల్లో ప్రజలు కాంగ్రెస్ పార్టీపై విశ్వాసం ఉంచి 44 మంది కార్పొరేటర్లను గెలిపించినందుకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. మంచిర్యాల ప్రజానీకం ఇచ్చిన తీర్పు బాధ్యతను మరింత పెంచిందని అన్నారు. ఈ సందర్భంగా కొత్తగా ఎన్నికైన మేయర్ ధరణి మధుకర్‌కు, డిప్యూటీ మేయర్‌గా ఎన్నికైన రమ్యకు ఆయన శుభాకాంక్షలు తెలిపారు. మున్సిపల్ అభివృద్ధికి సంబంధించి ఏ సహాయం అవసరమైనా తనను నిరభ్యంతరంగా సంప్రదించవచ్చని ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు అన్నారు.

## ప్రజావాణి దరఖాస్తుల సమస్యల పరిష్కారంపై దృష్టి సారించండి

- బల్దియా కమిషనర్ చాహత్ బాజ్ పాయ్
- ప్రజల నుండి ఫిర్యాదు సంబంధ దరఖాస్తులను స్వీకరించిన కమిషనర్
- వివిధ విభాగాలకు చెందిన 65 ఫిర్యాదుల స్వీకరణ



**వరంగల్ సిటీ, ఫిబ్రవరి 16(ప్రజాజ్యోతి) :** ప్రజావాణి దరఖాస్తుల సమస్యల పరిష్కారంపై దృష్టి సారించాలని బల్దియా కమిషనర్ చాహత్ బాజ్ పాయ్ అధికారులను ఆదేశించారు. సోమవారం ప్రజావాణి (గ్రీవెన్స్) కార్యక్రమాన్ని పురస్కరించుకొని బల్దియా ప్రధాన కార్యాలయం లోని కౌన్సిల్ హాల్ లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కమిషనర్ ప్రజల నుండి ఫిర్యాదులను స్వీకరించి పరిష్కార నిమిత్తం ఆయా విభాగాల ఉన్నతాధికారులకు అందజేశారు. ఈ సందర్భంగా స్వీకరించిన ఫిర్యాదులు వివరాలు విభాగాల వారిగా.. టౌన్ ప్లానింగ్ 33, ఇంజనీరింగ్ 22, రెవిన్యూ 04, హెల్త్ అండ్ శానిటేషన్ 02, నీటి సరఫరా 04 మొత్తం 65 దరఖాస్తులు వచ్చినట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కమిషనర్ చంద్రశేఖర్, సి ఎం హెచ్ ఓ డా.రాజారెడ్డి, డి ఎఫ్ ఓ శంకర్ లింగం, సి హెచ్ ఓ రమేష్ , ఇంచార్జి సిటీ ప్లానర్ రవీందర్ రాడేకర్, డిప్యూటీ కమిషనర్ లు ప్రసన్న రాణి, సమ్మయ్య, ఎం హెచ్ ఓ డా.రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

## నర్సంపేట మున్సిపల్ చైర్ పర్సన్‌గా పెండం శ్రీలక్ష్మీ రామానంద్, వైస్ చైర్మన్గా గంధం నరేందర్



**నర్సంపేట ఫిబ్రవరి 16 (ప్రజా జ్యోతి) :** నర్సంపేట మున్సిపల్ చైర్ పర్సన్ గా 25 వ వార్డు కౌన్సిలర్ శ్రీ లక్ష్మీ రామానంద్, వైస్ చైర్మన్ గా ఏడవ వార్డు కౌన్సిలర్ గంధం నరేందర్ బాధ్యతలు స్వీకరించారు.సోమవారం జరిగిన ప్రత్యేక సమావేశంలో కాంగ్రెస్ పార్టీ తరఫున ఇద్దరినీ ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు రెండవ సాధారణ మున్సిపల్ ఎన్నికల అధికారి నర్సంపేట ఆర్డీవో ఉమారాణి అధికారికంగా ధ్రువీకరించారు. ఈ సందర్భంగా మున్సిపల్ పాలకవర్గ సభ్యులచే ప్రమాణ స్వీకార కార్యక్రమం నిర్వహించారు. నర్సంపేట ఆర్డీవో పొలం ఉమారాణి, మున్సిపల్ కమిషనర్ భాస్కర్ నూతనంగా ఎన్నికైన చైర్మన్ వైస్ చైర్మన్ కౌన్సిలర్లను ప్రమాణ స్వీకారం చేయించి శాలువాలతో ఘనంగా సత్కరించారు.నూతనంగా ఎన్నికైన చైర్పర్సన్, శ్రీ లక్ష్మీ రామానంద్,వైస్ చైర్మన్ గంధం నరేందర్ లకు నర్సంపేట శాసనసభ్యులు దొంతి మాధవరెడ్డి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పట్టణ అభివృద్ధి, మౌలిక వసతులు కల్పన, ప్రజా సమస్యల పరిష్కారంలో పాలకవర్గ సమన్వయం తో పనిచేస్తుందని తెలిపారు, నర్సంపేట పట్టణాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో ముందుకు నడిపిస్తామని నూతన పాలకవర్గం స్పష్టం చేసింది.

## సినీ నటుడు మహేష్ బాబు క్యాలండర్ ఆవిష్కరణ

**వరంగల్ సిటీ, ఫిబ్రవరి 16(ప్రజాజ్యోతి) :** సినీనటుడు సూపర్ స్టార్ మహేష్ బాబు చిత్రంతో కూడిన నూతన సంవత్సర క్యాలెండర్‌ను వరంగల్ జిల్లా మహేష్



బాబు ఫ్యాన్స్ అధ్యక్షుడు గందే నవీన్ ఆధ్వర్యంలో ఆవిష్కరించారు. సోమవారం నగరంలోని పిన్నవారి స్ట్రీట్ లో జరిగిన ఈ కార్యక్రమంలో ప్రముఖ పాటల రచయిత మరియు సింగర్ కాసర్ల శ్యామ్ ముఖ్య అతిథిగా హాజరై తన చేతుల మీదుగా క్యాలెండర్ ను విడుదల చేశారు. ఈ సందర్భంగా జిల్లా మహేష్ బాబు ఫ్యాన్స్ అధ్యక్షుడు గందే నవీన్ మాట్లాడుతు బాల్య మిత్రుడు కాసర్ల శ్యామ్ ఇప్పటికి 200 పాటలను రచించి, పాడి తెలుగు ప్రజల మనసును దోచుకున్న వ్యక్తి, కింది స్థాయి నుంచి ఉన్నత శిఖరాలను చేరుకున్నాడని అన్నారు. అనంతరం మహేష్ బాబు రాబోయే సినిమాలో ధరించిన ప్రత్యేకమైన లాకెట్ ను వారి మెడలో వేయడం జరిగింది. వరంగల్ భద్రకాళి గుడి ధర్మకర్త అనంతుల శ్రీనివాస్ ఈ లాకెట్‌లను మహేష్ బాబు ఫ్యాన్స్ అందరికీ అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో వరంగల్ జిల్లా మహేష్ బాబు ఫ్యాన్స్ జిల్లా అధ్యక్షులు గందే నవీన్, ఉప్పుల అనిల్ కుమార్, వడిచెర్ల ప్రసాద్, చెల్పూర్ రవి కుమార్, బాను సంతోష్, వెనిశెట్టి వెంకన్న, కళ్యాన్, రాము, శివ తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపల్ చైర్మన్‌గా పావుశెట్టి సునీల్ కుమార్ అనే నేను..

• వైస్ చైర్ పర్సన్‌గా ఏకు దివ్య.. • మున్సిపల్ కౌన్సిలర్ల ప్రమాణ స్వీకారం..





**పరకాల, ఫిబ్రవరి 16, (ప్రజాజ్యోతి) :** పరకాల మున్సిపల్ కార్యాలయంలోని సమావేశపు హాలులో నూతనంగా ఎన్నికైన వార్డు కౌన్సిలర్‌ల ప్రమాణ స్వీకార కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించారు. కౌన్సిలర్‌ల చేత పరకాల ఆర్డీవో డాక్టర్ కన్నం నారాయణ ప్రమాణ స్వీకారం చేయించారు. ప్రమాణ స్వీకారం చేసిన కౌన్సిలర్ లను మున్సిపల్ కమిషనర్ అంజయ్య, అధికారులు, సిబ్బంది శాలువాలతో ఘనంగా సన్మానించారు. కౌన్సిలర్ లకు ధ్రువపత్రాలను అధికారులు అందజేశారు. ముందుగా నూతన కౌన్సిలర్‌ల ప్రమాణ స్వీకార కార్యక్రమం జరగగా అనంతరం పురపాలక చైర్మన్, వైస్ చైర్మన్‌ల ఎన్నిక ప్రక్రియను నిర్వహించారు. చైర్మన్, వైస్ చైర్మన్‌ల ఎన్నికకు కౌన్సిలర్ల నుండి ప్రతిపాదనలు అధికారులు ఆహ్వానించారు. ముందుగా చైర్మన్‌గా పావుశెట్టి సునీల్ కుమార్ ను కౌన్సిలర్ లు ప్రతిపాదించి బలపరిచారు. అదేవిధంగా వైస్ చైర్ పర్సన్‌గా ఏకు దివ్య ను ఎన్నుకున్నారు. చైర్మన్‌గా పావుశెట్టి సునీల్ కుమార్, వైస్ చైర్ పర్సన్‌గా ఏకు దివ్య ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందర్భంగా పరకాల తహసిల్దార్ విజయలక్ష్మి, ఎంపీడీవో రవీందర్, టిపిఓ సుష్మ, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## వైస్ చైర్మన్ ఎంపికపై ఉద్రిక్తత




**పరకాల, ఫిబ్రవరి 16,(ప్రజా జ్యోతి) :** పరకాల మున్సిపల్ చైర్మన్‌గా పావుశెట్టి సునీల్ ప్రమాణ స్వీకారం అనంతరం వైస్ చైర్మన్ ఎన్నికను చేపట్టాల్సి ఉండగా, ఏకాభిప్రాయం కుదరక ఆర్డీఓ రేపటికి వాయిదా వేశారు. ఇదే సమయంలో నాలుగో వార్డు కౌన్సిలర్ దివ్యను వైస్ చైర్మన్‌గా ఎంపిక చేస్తారని సమాచారం వెలువడటంతో బీఆర్ఎస్, బీజేపీకి చెందిన కౌన్సిలర్లు, నాయకులు మున్సిపాలిటీ కార్యాలయం ఎదుట ధర్నాకు దిగారు. పరిస్థితి ఉద్రిక్తంగా మారడంతో ఏసీపీ సతీష్ కుమార్ జోక్యం చేసుకుని శాంతి భద్రతలు కట్టుదిట్టం చేశారు. ఎన్నికల నియమావళి ఉల్లంఘిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. తమను బయటకు పంపించి వైస్ చైర్మన్ ఎన్నిక ఎలా నిర్వహిస్తారని ప్రతిపక్ష కౌన్సిలర్లు ప్రశ్నించారు.

## వేయిస్తంభాల దేవాలయంలో 3వ రోజు
## నాగవల్లి మహాసదస్యం ఘనంగా మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు



**హనుమకొండ ఫిబ్రవరి 16 (ప్రజా జ్యోతి) :** చారిత్రాత్మక వేయి స్తంభాల దేవాలయంలో జరుగుతున్న మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలలో భాగంగా సోమవారం 3వ రోజు మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని శ్రీ రుద్రేశ్వరి సమేత రుద్రేశ్వర స్వామి వారికి కళ్యాణోత్సవం అనంతరం నాగవల్లి సదస్యం వైభవంగా నిర్వహించారు. సాయంత్రం 6 గంటలకు ఆదిదంపతులకు గణపతి పూజ, నీలాంబరి పూజ (నల్ల పూసలు), నీలా సూక్త మంత్రపఠనం, శ్రీ సూక్త మంత్రపఠనాలతో విశేష పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం నివేదన, నీరాజనం, మంత్రపుష్పం కార్యక్రమాలు నిర్వహించగా, వేద పండితులు ఋగ్వేదం, యజుర్వేదం, సామవేదం, అధర్వణవేదాలలోని గణమంత్రాలతో వేదగోష్టి నిర్వహించి మహాసదస్యం ఘనంగా నిర్వర్తించారు.ఈ నాగవల్లి కార్యక్రమంలో ప్రముఖ ఆధ్యాత్మికవేత్త వద్దిరాజు వెంకటేశ్వర్లు దంపతులు, మండవ శేషగిరిరావు, 11 మంది వేద పండితులు పాల్గొని స్వస్తివాచనాలతో వేదపఠనం చేశారు. ఆలయ కార్యనిర్వాహణాధికారి డి. అనిల్ కుమార్, ఆలయ ప్రధాన అర్చకులు గంగు ఉపేంద్ర శర్మ కార్యక్రమంలో పాల్గొన్నారు.మంగళవారం 17వ తేదీన శ్రీ రుద్రేశ్వర స్వామివారికి 51 కిలోల పెరుగన్నంతో మహా అన్నపూజను అన్నసూక్త మంత్రపఠనంతో నిర్వహించనున్నట్లు కార్యనిర్వాహణాధికారి డి. అనిల్ కుమార్ తెలిపారు. అనంతరం ఆలయ ప్రాంగణంలో భక్తులకు అన్నదానం కార్యక్రమం నిర్వహించబడుతుంది.

## నర్సంపేట మున్సిపల్ చైర్మన్ పెండశీ లక్ష్మీ రామానంద్‌లను సన్మానించిన నర్సంపేట పిసిసి సభ్యులు రంజిత్ రెడ్డి



**నర్సంపేట ఫిబ్రవరి 16 (ప్రజా జ్యోతి) :** నర్సంపేట మున్సిపల్ చైర్మన్ గా ఏకగ్రీవంగా ఎన్నికైన పెండం లక్ష్మీ రామానంద్ లను నర్సంపేట శాసనసభ్యులు దొంతి మాధవరెడ్డి సమక్షంలో ఘనంగా సన్మానించిన నర్సంపేట పిసిసి సభ్యులు సొంటి రెడ్డి రంజిత్ రెడ్డి ఆయనతోపాటు నెక్కొండ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బక్కి అశోక్ నెక్కొండ సర్పంచ్ పెండ్యాల హరిప్రసాద్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ ఆవుల శ్రీనివాస్ ఓబీసీ జిల్లా ప్రధాన కార్యదర్శి రాచకొండ రఘు నర్సంపేట కోర్టు ఏ జి పి బండి శివ కుమార్ మాజీ పిఎసిఎస్ చైర్మన్ కొమ్మారెడ్డి రవీందర్ రెడ్డి మార్కెట్ డైరెక్టర్ రావుల మహిపాల్ రెడ్డి యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు సింగం ప్రశాంత్ సోషల్ మీడియా కన్వినర్ రావుల తిరుపతి రెడ్డి మైనారిటీ నాయకులు షైక్ షబ్బీర్ మహ్మద్ అన్వర్ యూత్ కాంగ్రెస్ నాయకులు కొంగర దినేష్ తదితరులు పాల్గొన్నారు.

## నిట్ వరంగల్‌లో అంతర్జాతీయ నానోథెరానోస్టిక్స్ వర్క్‌షాప్





**వరంగల్ బ్యూరో, ఫిబ్రవరి 16 (ప్రజాజ్యోతి) :** నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ వరంగల్ (నిట్ వరంగల్) రసాయన శాస్త్ర విభాగం ఆధ్వర్యంలో స్పర్క్ పథకం కింద "నానోథెరానోస్టిక్స్–II: ట్రాన్స్‌లేషనల్ మెడిసిన్ వైపు ఒక అడుగు" అనే అంతర్జాతీయ వర్క్‌షాప్‌ను ఫిబ్రవరి 16 నుంచి 21 వరకు నిర్వహిస్తున్నారు. ఈ ఆరు రోజుల కార్యక్రమంలో దేశవ్యాప్తంగా వివిధ రాష్ట్రాల నుంచి సుమారు 70 మంది అధ్యాపకులు, పరిశోధకులు, విద్యార్థులు పాల్గొన్నారు. కెనడాలోని యూనివర్సిటీ ఆఫ్ ఒట్టవా నుంచి నానోథెరానోస్టిక్స్ రంగంలో అంతర్జాతీయ నిపుణులు ప్రొఫెసర్ సురేష్ గద్దే, ప్రొఫెసర్ లీషెంగ్ వాంగ్ ముఖ్య అతిథులుగా పాల్గొని నానో టెక్నాలజీ ఆధారిత నిర్ధారణ, చికిత్స విధానాలపై విలువైన ఉపన్యాసాలు అందించారు. ప్రారంభోత్సవంలో నిట్ వరంగల్ డైరెక్టర్ ప్రొఫెసర్ బిద్యాధర్ సుబుధి మాట్లాడుతూ, భారత పరిశోధనా సంస్థలు అంతర్జాతీయ స్థాయిలో భాగస్వామ్యాలు ఏర్పరుచుకోవడంలో స్పర్క్ కీలకమని పేర్కొన్నారు. ఐరా డీన్ ప్రొఫెసర్ ఎస్. శ్రీనివాస రావు, ప్రపంచ అగ్రశ్రేణి విశ్వవిద్యాలయాలతో దీర్ఘకాలిక సహకారాన్ని స్పర్క్ ప్రోత్సహిస్తుందని వివరించారు. వర్క్‌షాప్ సమన్వయకర్తలు ప్రొఫెసర్ రఘు చిత్తా, ప్రొఫెసర్ పి.వి. శ్రీలక్ష్మి మరియు విభాగాధిపతి డాక్టర్ సంతోష్ పెంటా మాట్లాడుతూ, వ్యాధుల ముందస్తు నిర్ధారణ, లక్ష్యిత చికిత్స, వ్యక్తిగత వైద్యంలో నానోథెరానోస్టిక్స్ ప్రాధాన్యత పెరుగుతోందని తెలిపారు. ఈ వేదిక ద్వారా పరిశోధన సహకారాలు, జ్ఞాన పరస్పర మార్పిడి, ట్రాన్స్‌లేషనల్ పరిశోధన వేగవంతం చేయడం లక్ష్యమని నిర్వాహకులు తెలిపారు.

## పరకాల అభివృద్ధికి ప్రజల తీర్పు

ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి



**పరకాల, ఫిబ్రవరి 16 (ప్రజా జ్యోతి):** పరకాల పట్టణ ప్రజలు కాంగ్రెస్ పార్టీపై విశ్వాసంతో 13 మంది కౌన్సిలర్లను గెలిపించడం అభివృద్ధికి ఇచ్చిన తీర్పు అని ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి అన్నారు. సోమవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో జరిగిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. నూతన మున్సిపల్ పాలకవర్గం ప్రజల ఆశయాలకు అనుగుణంగా పని చేస్తుందని తెలిపారు. పరకాల మున్సిపల్ చైర్మన్‌గా పావుశెట్టి సునీల్, వైస్ చైర్మన్‌గా ఏకు దివ్యవిద్యాసాగర్‌ను ఎన్నుకున్నట్లు చెప్పారు. పట్టణంలో ఇప్పటికే రూ.38 కోట్లతో అభివృద్ధి పనులు చేపట్టామని, మరో రూ.35 కోట్లతో డ్రైనేజీ, సీసీ రోడ్ల నిర్మాణం చేసి పరకాలను మోడల్ మున్సిపాలిటీగా తీర్చిదిద్దుతామని పేర్కొన్నారు. ఎన్నికల హామీల మేరకు మంచినీరు, డ్రైనేజీ, రోడ్ల సమస్యలను రెండేళ్లలో పరిష్కరిస్తామని తెలిపారు. విద్యా రంగాభివృద్ధికి యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్, ఐటీఐ, టాస్క్, స్కిల్ డెవలప్‌మెంట్ కేంద్రాలు ఏర్పాటు చేస్తామని వెల్లడించారు. పరకాల నియోజకవర్గంలో రౌడీయిజాన్ని కఠినంగా అణచివేస్తామని ఎమ్మెల్యే స్పష్టం చేశారు.

## ములుగు మున్సిపల్ చైర్మన్‌గా చంద్రకళ

• మంత్రి సీతక్క నిర్ణయంతో పీఠంపైకి చంద్రకళ
• వైస్ చైర్మన్‌గా ఆసియా షాహిన్ రియాజ్ మీర్జా ప్రమాణ స్వీకారం




**ములుగు జిల్లా స్టాఫ్ రిపోర్టర్ (ప్రజాజ్యోతి) :** ములుగు మున్సిపల్ రాజకీయాల్లో రోజుల తరబడి కొనసాగిన ఉత్కంఠకు ఎట్టకేలకు తెరపడింది.తీవ్ర పోటీ, అంతర్గత చర్చలు, సమీకరణాల మధ్య చింతనిప్పుల చంద్రకళ మున్సిపల్ చైర్మన్‌గా ఎన్నికయ్యారు.కాంగ్రెస్ పార్టీలో పలువురు ఆశావహులు పోటీలో ఉన్నప్పటికీ,చివరకు సీనియార్టీ,అనుభవానికి ప్రాధాన్యం ఇస్తూ చంద్రకళను చైర్మన్ పీఠానికి ఎంపిక చేయడం రాజకీయంగా ప్రాధాన్యం సంతరించుకుంది. చైర్మన్ పదవి కోసం పార్టీలో తీవ్ర పోటీ నెలకొంది.కొత్త వారికి అవకాశం ఇవ్వాలన్న వాదన ఒకవైపు ఉండగా, పార్టీ కోసం ఎన్నో ఏళ్లుగా కృషి చేసిన సీనియర్ నాయకులకు అవకాశం ఇవ్వాలన్న అభిప్రాయం మరోవైపు బలంగా వినిపించింది. ఈ నేపథ్యంలో మంత్రి సీతక్క కీలకంగా వ్యవహరించి, సీనియార్టీ, విశ్వసనీయత,పార్టీకి చేసిన సేవలను పరిగణనలోకి తీసుకుని చంద్రకళ పేరును ఖరారు చేసినట్లు పార్టీ వర్గాలు తెలిపాయి. చింతనిప్పుల చంద్రకళ బిక్షపతి గత 30 ఏళ్లుగా రాజకీయాల్లో



చురుకుగా కొనసాగుతూ సీతక్కతో వెన్నంటి ఏ పార్టీలో ఉంటే ఆ పార్టీ బలోపేతానికి కృషి చేశారు.స్థానికంగా ప్రజలతో సన్నిహిత సంబంధాలు, వివాదరహిత నాయకుడిగా గుర్తింపు,ఎన్నికల్లో పార్టీ విజయంలో కీలక పాత్ర పోషించడం వంటి అంశాలు చైర్మన్ పదవి దక్కడంలో కీలకంగా మారాయి.ఈ చైర్మన్ పదవి రాజకీయ జీవితంలో ఒక కీలక మైలురాయిగా నిలిచింది. వైస్ చైర్మన్‌గా ఆసియా షాహిన్ రియాజ్ మీర్జా : చైర్మన్ ఎన్నిక అనంతరం జరిగిన ప్రక్రియలో ఆసియా షాహిన్ రియాజ్ మీర్జా మున్సిపల్ వైస్ చైర్మన్‌గా ప్రమాణ స్వీకారం చేశారు. కొత్తగా బాధ్యతలు స్వీకరించిన చైర్మన్ వైస్ చైర్మన్ ములుగు మున్సిపాలిటీ అభివృద్ధికి కట్టుబడి పనిచేస్తామని తెలిపారు.ఉత్కంఠభరితంగా సాగిన మున్సిపల్ చైర్మన్ ఎన్నికలో సీనియార్టీకి ప్రాధాన్యం ఇస్తూ చింత నిప్పుల చంద్రకళను ఎంపిక చేయడం పార్టీలోనూ,స్థానిక రాజకీయాల్లోనూ చర్చనీయాంశంగా మారింది.

## వర్ధన్నపేట మున్సిపాలిటీ చైర్మన్, వైస్ చైర్మన్ కాంగ్రెస్ కైవసం




• చైర్మన్‌గా పాలకుర్తి సారంగపాణి, వైస్ చైర్మన్‌గా నేతావత్ శిభారాణి ఎన్నిక.
• మున్సిపల్ కార్యాలయం నుండి అంబేద్కర్ సెంటర్ భారీ విజయోత్సవ ర్యాలీ.
• చైర్మన్, వైస్ చైర్మన్, కౌన్సిలర్లను శాలువాతో సత్కరించిన ఎమ్మెల్యే నాగరాజు
• వర్ధన్నపేట మున్సిపాలిటీ కైవసం చేసుకునే విధంగా కృషి చేసిన పార్టీ శ్రేణులు అందరికీ కృతజ్ఞతలు అభినందనలు తెలియజేసిన ఎమ్మెల్యే నాగరాజు

**వర్ధన్నపేట ఫిబ్రవరి 16, ప్రజా జ్యోతి :** వర్ధన్నపేట మున్సిపాలిటీ పీఠాన్ని కాంగ్రెస్ పార్టీ కైవసం చేసుకున్న నేపథ్యంలో వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే నాగరాజు ఆధ్వర్యంలో భారీ విజయోత్సవ ర్యాలీ ఘనంగా నిర్వహించబడింది. వర్ధన్నపేట మున్సిపాలిటీ కార్యాలయం నుండి అంబేద్కర్ సెంటర్ వరకు నిర్వహించిన ఈ ర్యాలీలో చైర్మన్, వైస్ చైర్మన్, కౌన్సిలర్లు, పార్టీ శ్రేణులు, కార్యకర్తలు, అభిమానులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు. ర్యాలీ అంతటా కాంగ్రెస్ పార్టీ జెండాలు ఎగురవేస్తూ, నినాదాలతో పట్టణం మార్మోగింది. ప్రజల ఆశీస్సులతో మున్సిపాలిటీ పీఠాన్ని గెలుచుకున్నామని, ఇది పార్టీ శ్రేణుల కృషి, కార్యకర్తల త్యాగాల ఫలితమని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ప్రజలు ఇచ్చిన తీర్పు అభివృద్ధికి అనుకూలమని, వర్ధన్నపేట పట్టణాన్ని ఆదర్శ మున్సిపాలిటీగా తీర్చిదిద్దేందుకు సమగ్ర కార్యాచరణ చేపడతామని తెలిపారు. అనంతరం పార్టీ శ్రేణులతో కలిసి బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. 6 వార్డులో ఘన విజయం సాధించి ప్రమాణ స్వీకారం చేపట్టిన కౌన్సిలర్ శుభాకాంక్షలు అభినందనలు తెలియజేశారు.ఈ సందర్భంగా మీడియాతో ఎమ్మెల్యే మాట్లాడుతూ, వర్ధన్నపేట మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఘనవిజయం సాధించిన సందర్భంగా ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు పార్టీ శ్రేణులకు, నాయకులకు, కార్యకర్తలకు, పట్టణ ప్రజలకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ప్రజాస్వామ్యంపై విశ్వాసంతో కాంగ్రెస్ అభ్యర్థులకు మద్దతుగా నిలిచిన ప్రతి ఓటరికి ఆయన ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ సందర్భంగా చైర్మన్‌గా ఎన్నికైన పాలకుర్తి సారంగపాణి, వైస్ చైర్మన్‌గా ఎన్నికైన నేతావత్ శిభారాణిలను ఎమ్మెల్యే ఘనంగా సన్మానించారు. పట్టణ అభివృద్ధికి సమన్వయంతో పనిచేస్తూ ప్రజల ఆకాంక్షలను నెరవేర్చే దిశగా ముందుకు సాగుతామని తెలిపారు. కొంతమంది వ్యక్తులు వెన్నుపోటు రాజకీయాలకు పాల్పడి అసత్య ప్రచారాలు నిర్వహించినా ప్రజలు వాటిని తిరస్కరించి కాంగ్రెస్ పార్టీకి పట్టం కట్టారని ఆయన పేర్కొన్నారు. అధికార దుర్వినియోగం చేశామనే ఆరోపణలు పూర్తిగా నిరాధారమని, తాము ఎప్పుడూ రాజ్యాంగబద్ధంగా, ప్రజాస్వామ్య పద్ధతిలోనే పనిచేస్తామని స్పష్టం చేశారు. పేద, బలహీన వర్గాల సంక్షేమం, మౌలిక వసతుల అభివృద్ధి, పారదర్శక పాలనకు తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని వెల్లడించారు.

వర్ధన్నపేట కాంగ్రెస్ గెలుపులో కీలక పాత్ర పోషించిన హనుమకొండ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు వెంకటరామిరెడ్డి, వరంగల్ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు ఆయూబ్లకు, అలాగే మండలాధ్యక్షులు, పట్టణ నాయకులు, యువజన, మహిళా విభాగాల ప్రతినిధులకు ఎమ్మెల్యే ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు. వర్ధన్నపేట పట్టణ ప్రజలు తమపై ఉంచిన విశ్వాసాన్ని నిలబెట్టుకుంటూ అహర్నిశలు శ్రమించి వర్ధన్నపేటను రాష్ట్రంలోనే ఆదర్శ మున్సిపాలిటీగా తీర్చిదిద్దేందుకు ప్రత్యేక కార్యాచరణ ప్రణాళిక రూపొందించి అమలు చేస్తామని ఎమ్మెల్యే నాగరాజు తెలిపారు. ప్రజల సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత ఇస్తూ పారదర్శక, ప్రజాకేంద్రిత పాలన అందిస్తామని హామీ ఇచ్చారు.

## మాజీ మంత్రి, మాజీ ఎమ్మెల్యేను మర్యాదపూర్వకంగా కలిసిన సర్పంచ్ తప్పట్ల ఎల్లయ్య

తుంగతుర్తి, ఫిబ్రవరి 16,(ప్రజా జ్యోతి): గ్రామ అభివృద్ధి లక్ష్యంగా ముందుకు సాగుతున్న వెంపటి గ్రామ సర్పంచ్ తప్పట్ల ఎల్లయ్య తిరుమలగిరి లోని మాజీ ఎమ్మెల్యే గాదరి కిషోర్ కుమార్ క్యాంప్ కార్యాలయంలో మాజీ మంత్రి, సూర్యాపేట



నియోజకవర్గ ఎమ్మెల్యే గుంతకండ్ల జగదీశ్వర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే గాదరి కిషోర్ కుమార్ లను సోమవారం మర్యాదపూర్వకంగా కలిసి ఆశీర్వాదాలు పొందారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ... గ్రామ అభివృద్ధికి ఎల్లప్పుడూ సహకారం అందిస్తామని వారు హామీ ఇచ్చారనీ తెలిపారు. ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా పారదర్శక పాలన అందించాలని సర్పంచ్ కు వారు సూచించారన్నారు. సర్పంచ్ వెంట మాజీ సర్పంచ్ కొండగడుపుల నాగయ్య, బి ఆర్ ఎస్ పార్టీ మహిళా మండల కమిటీ అధ్యక్షురాలు తునికి లక్ష్మి,బిఆర్ఎస్ పార్టీ నాయకులు రచ్చ నవీన్, తూము బిక్షం, అబ్బగాని ఉప్పలయ్య తదితరులు ఉన్నారు.

## విహారయాత్రలతో విజ్ఞానం

విహారయాత్రకు వెళ్లిన వెంపటి ప్రాథమిక పాఠశాల విద్యార్థులు

తుంగతుర్తి, ఫిబ్రవరి 16,(ప్రజా జ్యోతి): విహారయాత్రలు విజ్ఞానానికి దోహదపడతాయని మండల పరిధిలోని వెంపటి ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు చిత్తలూరి వెంకట్రామ నరసమ్మ అన్నారు. రాష్ట్ర రాజధాని లోని చారిత్రక, సాంస్కృతిక ప్రదేశాలైన సాలార్జంగ్ మ్యూజియం, నెహ్రూ జూలాజికల్



పార్క్, శిల్పారామం, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సచివాలయం, అంబేద్కర్ విగ్రహం, మహాత్మా గాంధీ టెంపుల్ వంటి ప్రదేశాలను విద్యార్థులకు చూపించారు. ఈ సందర్భంగా ప్రధాన ఉపాధ్యాయురాలు మాట్లాడుతూ...ఈ విహారయాత్రలతో విద్యార్థులకు వినోదంతో పాటు పుస్తకాల్లో పొందుపరిచిన చారిత్రక ప్రదేశాల ప్రాధాన్యతను తెలుసుకున్నారని తెలిపారు. ఇలాంటి విహారయాత్రలతో విద్యార్థుల సమగ్ర అభివృద్ధికి ఎంతో ఉపయోగపడతాయని భవిష్యత్తులో కూడా ఇలాంటి కార్యక్రమాలు కొనసాగిస్తామని తెలిపారు. ఈ విహారయాత్ర లో ఉపాధ్యాయులు మల్లెపాక రవీందర్, గుండ్ల ఆంజనేయులు,గట్టు మాధవి,బండారు భవాని, జీడి అనిల్ కుమార్, మిట్టగడుపుల విక్రం, మాలోతు కృష్ణ, రామనబోయిన మౌనిక, అబ్బగాని మంజుల, శిలోజు రమాదేవి తదితరులు పాల్గొన్నారు.

## క్రాంతి యువజన సంఘం అధ్యక్షుడిగా చిప్పలపెల్లి శ్రీకాంత్ ఎంపిక

నాగారం ఫిబ్రవరి 16 ప్రజా జ్యోతి: నాగారం మండల కేంద్రానికి చెందిన చిప్పలపెల్లి శ్రీకాంత్‌ను క్రాంతి యువజన సంఘం అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎంపిక అయినట్లు క్రాంతి యువజన సంఘం వ్యవస్థాపకుడు చిప్పలపెల్లి విక్రమ్ తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, యువతలో సామాజిక చైతన్యం పెంపొందించడం, గ్రామాభివృద్ధికి యువశక్తిని వినియోగించడం, విద్యార్థులకు మార్గదర్శనం చేయడం వంటి లక్ష్యాలతో సంఘం ముందుకు సాగుతుందని తెలిపారు. నూతన అధ్యక్షుడిగా బాధ్యతలు స్వీకరించిన శ్రీకాంత్ మాట్లాడుతూ, యువతను ఐక్యంగా చేర్చి సేవా కార్యక్రమాలు చేపడతామని చెప్పారు.గ్రామంలో విద్య, క్రీడలు, సామాజిక సేవా కార్యక్రమాలకు ప్రాధాన్యం ఇస్తూ యువజన సంఘాన్ని మరింత బలోపేతం చేస్తానని ఆయన హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో క్రాంతి యువజన సంఘం గౌరవ అధ్యక్షుడు చిప్పల పెల్లి చిరంజీవి సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



## మోత్కూర్ మున్సిపల్ నూతన చైర్మన్ వైస్ చైర్మన్‌లకు ఎమ్మెల్యే మందుల సామేల్ శుభాకాంక్షలు

మోత్కూర్ ఫిబ్రవరి 16 (ప్రజా జ్యోతి): యాదాద్రి భువనగిరి జిల్లా మోత్కూర్ మున్సిపాలిటీలో నూతనంగా ఎన్నికైన మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్‌లను తుంగతుర్తి ఎమ్మెల్యే



మందుల సామేల్ అభినందించి సన్మానించారు. మున్సిపల్ చైర్మన్‌గా ఎన్నికైన గడ్డం స్వప్నసోమనర్సయ్య, వైస్ చైర్మన్‌గా ఎన్నికైన పల్లెర్ల వెంకన్నలకు శుభాకాంక్షలు తెలియజేస్తూ ఎమ్మెల్యే మాట్లాడారు. ప్రజలు ఇచ్చిన మద్దతును నిలబెట్టుకుని పారదర్శక పాలన అందించాలని సూచించారు. పట్టణ అభివృద్ధి, మౌలిక వసతుల విస్తరణ, పారిశుధ్యం, తాగునీటి సమస్యల పరిష్కారం వంటి అంశాల్లో సమగ్ర ప్రణాళికతో ముందుకు సాగాలని సూచించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్, బీఆర్ఎస్‌కు చెందిన కౌన్సిలర్లందరికీ కూడా ఎమ్మెల్యే శుభాకాంక్షలు తెలిపారు. ప్రజా సేవలో పార్టీ భేదాలు పక్కన పెట్టి పట్టణ అభివృద్ధి కోసం కలిసికట్టుగా పనిచేయాలని పిలుపునిచ్చారు. నూతన పాలకవర్గం ప్రజల ఆశలను నెరవేర్చేలా కృషి చేస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఎమ్మెల్యే చేతుల మీదుగా పూలమాలలు వేసి, శాలువాలు కప్పి సన్మానించారు. కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# రాష్ట్రంలో విచిత్రమైన పాలన నడుస్తుంది

**కెసిఆర్, కేటీఆర్ పై పెట్టిన కేసులు ఉత్తివే..**
**రాష్ట్రంలో ఎన్నికల సంఘం ప్రేక్షకపాత్ర పోషిస్తుంది**
**మాజీమంత్రి గుంతకండ్ల జగదీశ్వర్ రెడ్డి విమర్శలు**
**తిరుమలగిరి మున్సిపాలిటీలో 33 కోట్ల అభివృద్ధి నిధులు తీసుకొచ్చాను**
**రానున్న ఎన్నికల్లో గులాబీ జెండా అత్యధిక స్థానాలు గెలుచుకుంటుంది**
**మాజీ ఎమ్మెల్యే గాదరి కిషోర్ కుమార్**

తుంగతుర్తి, ఫిబ్రవరి 16,(ప్రజా జ్యోతి): రాష్ట్రంలో విచిత్రమైన పాలన నడుస్తోందనీ ,అడుగడుగునా అరాచకాలు, దాడులు జరుగుతున్నాయనీ సూర్యాపేట నియోజకవర్గ ఎమ్మెల్యే, మాజీమంత్రి గుంతకండ్ల జగదీశ్వర్ రెడ్డి అన్నారు. సోమవారం తిరుమలగిరిలో మున్సిపల్ చైర్మన్ గా సంకేపల్లి రఘునందన్ రెడ్డి, వైస్ చైర్మన్ గా ఏమోజు గోవిందమ్మ, మిగతా సభ్యులకు కౌన్సిలర్ గా ప్రమాణ స్వీకారం చేసిన అనంతరం మాజీ ఎమ్మెల్యే గాదరి కిషోర్ కుమార్ నివాసంలో వారిని శాలువాతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఏర్పాటుచేసిన మీడియా



సమావేశంలో పార్టీ శ్రేణులతో కలిసి వారు మాట్లాడారు. బీజేపీ పార్టీ కేసీఆర్ ను చూసి భయపడుతుందనీ,అందుకే రేవంత్ రెడ్డి తో చేతులు కలిపిందనీ మండిపడ్డారు.కేసీఆర్, కేటీఆర్ పై కాళేశ్వరం విషయంలో పెట్టిన కేసులు అన్ని వొత్తివే నని,అవి అన్ని పనికమాలిన కేసులని వాటిల్లో పస లేదనీ ఎద్దేవ చేశారు.ఇక రాష్ట్రంలో ఎన్నికల సంఘం ప్రేక్షకపాత్ర పోషిస్తుందని,ఎన్నికల సంఘం కాంగ్రెస్ కు, బి టీం లా వ్యవహరిస్తోందన్నారు.ఇవ్వాళ కూడా చాలా చోట్ల బిఆర్ఎస్ కౌన్సిలర్ లపై దాడులు జరిగాయనీ అన్నారు. కిడ్నాప్ లు చేస్తున్నారనీ,కాంగ్రెస్ బీజేపీ పార్టీలు తోడు దొంగలుగా తయారయ్యారని అన్నారు.ఈ మున్సిపాలిటీ ఎన్నికల్లో చాలా చోట్ల పొత్తులు పెట్టుకొని,బీజేపీ కాంగ్రెస్ కలిసి రాష్ట్రాన్ని దోచుకుంటున్నాయనీ ఉన్నారు.కేసీఆర్ పై ఎన్ని కుట్రలు దాడులు చేసిన,కేస్ లు పెట్టిన మా కార్యకర్తలు వీరోచితంగా పోరాటం చేస్తున్నారన్నారు.రాబోయే అన్ని రోజులు బిఆర్ఎస్ పార్టీ దేనని రాష్ట్రంలో వచ్చేది బిఆర్ఎస్ ప్రభుత్వమే అన్నారు.ఇప్పటికే ప్రజలు నిర్ణయించుకున్నారనీ, అందులో భాగంగానే తిరుమలగిరి మున్సిపాలిటీ లో గులాబీ జెండా ఎగరవేశారని అన్నారు. సగానికి పైగా పంచాయతీ లను గెల్చుకున్నాం, రాబోయే ఎంపీటీసీ జెడ్పిటిసి ఎన్నికల్లో అత్యధిక స్థానాలు గెలుచుకుంటామని ఆశాభావం వ్యక్తం చేశారు. అనంతరం మాజీ ఎమ్మెల్యే గాదరి కిషోర్ కుమార్ మాట్లాడుతూ... ఎవరు ఎన్ని కుట్రలు కుతంత్రాలు చేసిన తిరుమలగిరి గడ్డపై గులాబీ జెండా ఎగిరిందనీ అన్నారు. నేను ఎమ్మెల్యేగా అధికారంలో ఉన్నప్పుడు తిర్మలగిరి మున్సిపాలిటీ అభివృద్ధికి రూ.33 కోట్లు నిధులు మంజూరు చేయిస్తే వాటిని అన్నింటినీ ఇప్పుడున్న



ప్రభుత్వం నిలిపి వేసిందని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో ఈ నియోజకవర్గంలో స్థానిక ఎమ్మెల్యే వి దందాలు, దోపిడీలు దాడులు ఎక్కువ అయ్యాయనీ అన్నారు.గతంలో ఎప్పుడు ఈలాంటి దౌర్జన్యం న్నీ చూడలేదన్నారు. దాడులు చేస్తూ భయభ్రాంతులకు గురి చేస్తూన్నారనీ,ఎవ్వరికి భయపడం, తెలంగాణ ఉద్యమ పోరాటం చేసినోల్లమ్ ఈ కాంగ్రెస్ దొంగలకు భయపడే ప్రసక్తే లేదనీ హెచ్చరించారు.వచ్చే ఎన్నికల్లో తుంగతుర్తి లో గెలిచి చూపిస్తామని,తెలంగాణ కు కేసీఆర్ మాత్రమే శ్రీరామరక్ష అన్నారు.

## జర్నలిస్టుల హక్కులను కాపాడడానికే యూనియన్ నిర్మాణం

**అక్రిడిటేషన్ జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు అందేలా కృషి**
**పిల్లలకు స్కూల్ ఫీజుల్లో రాయితీ కలిగేలా పోరాడుతాం**
**టీజేయు జిల్లా అధ్యక్షుడు మహమ్మద్ షానూర్ బాబా**
**మోత్కూర్ మండల నూతన అధ్యక్షుడిగా చింతల నర్సయ్య ఎన్నిక**

మోత్కూర్, ఫిబ్రవరి 16(ప్రజాజ్యోతి): యాదాద్రి భువనగిరి జిల్లా మోత్కూర్ పట్టణంలోని ఆర్యవైశ్య సంఘ భవనంలో తెలంగాణ జర్నలిస్టు యూనియన్ యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు మహమ్మద్ షానూర్ బాబా సోమవారం జరిగిన సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరై నూతన మండల కమిటీ ఎన్నికలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. అక్రిడిటేషన్ పొందిన జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు కేటాయించేలా. హెల్త్ కార్డులు అందేలా. ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకువస్తామని తెలిపారు. అలాగే జర్నలిస్టుల పిల్లలకు స్కూల్ ఫీజుల



విషయంలో ప్రత్యేక రాయితీలు కల్పించే దిశగా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. జర్నలిస్టుల సంక్షేమం కోసం యూనియన్ ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటుందని స్పష్టం చేశారు. నిర్వహించిన ఎన్నికల్లో నూతన మండల అధ్యక్షులుగా చింతల నర్సయ్య ను, ప్రధాన కార్యదర్శిగా పబ్బు ప్రవీణ్‌ను, ఉపాధ్యక్షులు గా శ్రీరంగం నర్సయ్యను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నూతనంగా ఎన్నికైన కమిటీ సభ్యులు తమపై ఉంచిన విశ్వాసాన్ని నిలబెట్టుకుంటామని, మండలంలోని జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని ప్రతిన బూనారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు గుర్రం మల్లేష్, గుండాల మండల అధ్యక్షులు సూరారం నరేష్, ఆత్మకూరు మండల అధ్యక్షులు గడ్డం నాగరాజు, కార్యవర్గ సభ్యులు నాయిని ఉపేందర్, బంగారు రోజు సోమన్న, ముక్కెర్ల బిక్షం యూనియన్ సభ్యులు, జర్నలిస్టులు పాల్గొని నూతన కమిటీకి అభినందనలు తెలిపారు.

## అద్భుతప్పి వాహనం పల్టీ

ఇద్దరు మృతి ఏడుగురికి గాయాలు

ఆలేరు ఫిబ్రవరి 16 ప్రజా జ్యోతి: ప్రమాదవశత్తు అదుపుతప్పి వాహనం పల్టీ కొట్టి ఇద్దరు మృతి 7 గురి కి గాయాలు అయినా సంఘటన ఆలేరు పట్టణ సమీపంలో చోటుచేసుకుంది. స్థానిక సీఐ యాలాద్రి తెలిపిన వివరాల ప్రకారం ఆలేరు మండలం తూర్పు గూడెం గ్రామానికి చెందిన వంగాల రాములమ్మ ఆదివారం మరణించగా వారి అంతక్రియలకు గుండాల మండలానికి చెందిన రాసుకుచ్చల లక్ష్మి ( 80) చెన్నైకి చెందిన మల్లిక





(50) వారితోపాటు ఇంకా ఏడుగురు ప్రయాణికులు చెన్నె నుండి కాజీపేటకు రాజ్కోట్ ఎక్స్ప్రెస్ కు వచ్చి అక్కడే దిగి అక్కడినుండి తూర్పు గూడనికి రావాలని స్థానిక బంధువులకు సమాచారం ఇవ్వడంతో వారు క్వాలిస్ వంశీ అతని ఫ్రెండుకు ఇచ్చి పంపించారు. ఆలేరు పట్టణ ప్రాంతానికి సమీపంలో ఒక్కసారిగా అదుపుతప్పి వాహనం పలాటి కొట్టింది . మల్లికా అక్కడికక్కడే చనిపోగా లక్ష్మి హైదరాబాద్కు హాస్పటల్ కి తీసుకుపోతున్న మధ్యలో చనిపోయింది. గాయాలు అయిన వారిని జనగాం ఆస్పత్రికి తరలించారు. వంగల మని చంద్ర ప్రసాద్ పిటిషన్ మేరకు కేసు నమోదు చేశామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ ఐ వినయ్ కుమార్, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పోచంపల్లి మున్సిపాలిటీ పాలకవర్గం ప్రమాణస్వీకారం

**చైర్మన్‌గా తడక వెంకటేశ్వర్లు**
**వైస్ చైర్మన్‌గా కొయ్యడ రజిని శ్రీనివాస్ గౌడ్ ఏకగ్రీవం**

భూదాన్ పోచంపల్లి, ఫిబ్రవరి 15 (ప్రజాజ్యోతి): భూదాన్ పోచంపల్లి మున్సిపాలిటీలో నూతన పాలకవర్గం సోమవారం ఘనంగా ప్రమాణస్వీకారం చేసింది. మున్సిపల్





కార్యాలయంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి ప్రజాప్రతినిధులు, పార్టీ యకులు, కార్యకర్తలు, పట్టణ ప్రజలు భారీగా హాజరయ్యారు. ఎన్నికల నిర్వహణ అధికారి విష్ణువర్ధన్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో కార్యక్రమం సజావుగా సాగింది. మున్సిపల్ చైర్మన్‌గా తడక వెంకటేశ్వర్లు, వైస్ చైర్మన్‌గా కొయ్యడ రజిని శ్రీనివాస్ గౌడ్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. అనంతరం వారు పదవీ ప్రమాణం చేసి బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ తడక వెంకటేశ్వర్లు మాట్లాడుతూ, రాజకీయాలకు అతీతంగా పట్టణ ప్రజలకు సేవ చేయడం తమ ముఖ్య లక్ష్యమని తెలిపారు. మున్సిపాలిటీ పరిధిలో మౌలిక వసతుల అభివృద్ధి, పారిశుద్ధ్యం, తాగునీటి సమస్యల పరిష్కారం, రహదారుల అభివృద్ధి వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి సారిస్తామని పేర్కొన్నారు. పట్టణాన్ని అభివృద్ధి పథంలో నడిపించేందుకు అందరి సహకారం అవసరమని అన్నారు. వైస్ చైర్మన్ కొయ్యడ రజిని శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ, చైర్మన్‌తో సమన్వయంతో పనిచేస్తూ ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టుకుంటామని చెప్పారు. ప్రతి వార్డులో సమస్యలను గుర్తించి దశలవారీగా పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో 1వ వార్డు నుంచి 13వ వార్డు వరకు



ఎన్నికైన కౌన్సిలర్లు పదవీ ప్రమాణం చేశారు. వారిలో శ్రీరామ్ మంజుల లింగస్వామి యాదవ్, కొండమడుగు ఎల్లస్వామి, రావుల జంగయ్య యాదవ్, పెద్దల చక్రపాణి, బాత్క లింగస్వామి యాదవ్, కర్నాటి వరలక్ష్మి నరసింహ, రాపోలు కావ్య వేణు, దేవరాయ కుమార్, జింకల లావణ్య యాదగిరి, కుడికాల అఖిల బలరాం, సూరేపల్లి రాధిక రమేష్ తదితరులు ఉన్నారు. ప్రమాణస్వీకారం అనంతరం కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు భారీ ర్యాలీ నిర్వహించి నూతన పాలకవర్గాన్ని అభినందించారు. పట్టణంలోని ప్రధాన వీధుల గుండా ర్యాలీ కొనసాగింది. నాయకులకు పూలమాలలు వేసి శుభాకాంక్షలు తెలిపారు.

## చైర్మన్ ను సన్మానించిన తహసిల్దార్ రఘు

హాలియా,ఫిబ్రవరి16(ప్రజా జ్యోతి) మున్సిపల్ ఎన్నికల్లో ఘన విజయం సాధించి హాలియా మున్సిపల్ చైర్ పర్సన్ గా సోమవారం ప్రమాణ స్వీకారం చేసిన చింతల చంద్రారెడ్డిని అ నుముల తాహాసిల్దార్ రఘు మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందజేసి శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ఆర్ ఐ నవీన్ కుమార్ పిల్లి ఆంజనేయులు, రెవిన్యూ సిబ్బంది పాల్గొన్నారు.



## సంఘ బంధం భవనానికి శంకుస్థాపన చేసిన సర్పంచ్ రవి సరస్వతి నాయక్

కొండమల్లేపల్లి,ఫిబ్రవరి 16, ( ప్రజా జ్యోతి): దేవరకొండ నియోజకవర్గం పరిధిలోని కోల్ ముంతల్ పహాడ్ గ్రామపంచాయతీలో సంఘ బంధం (వివో) భవన నిర్మాణానికి సోమవారం శంకుస్థాపన కార్యక్రమం నిర్వహించారు. స్థానిక ప్రజల సమక్షంలో సంప్రదాయబద్ధంగా ముగ్గు వేసి శంకుస్థాపన చేపట్టారు. ఈ కార్యక్రమం దేవరకొండ శాసనసభ్యులు బాలునాయక్ ఆదేశాల మేరకు గ్రామ సర్పంచ్ రమావత్ సరస్వతి రవి నాయక్ ఆధ్వర్యంలో జరిగింది. సర్పంచ్ మాట్లాడుతూ సంఘ బంధం భవనం నిర్మాణంతో గ్రామంలోని మహిళా సంఘాలకు మరింత సౌకర్యం కలుగుతుందని, గ్రామ అభివృద్ధికి ఇది దోహదపడుతుందని సర్పంచ్ తెలిపారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి నరేందర్ రెడ్డి, పీఆర్ ఏఈ ఇందిరా, సంఘ బంధం అధ్యక్షురాలు ధనలక్ష్మి, వివో శ్రీరాములు, వార్డు సభ్యులు బొడ్డుపల్లి మల్లయ్య, సీతారాం, గ్రామ ప్రతినిధి వసుకుల లక్ష్మణ్, గ్రామ పెద్దలు, మహిళలు, యువత పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



### ప్రజావాణి పెండింగ్
# దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలి
– జిల్లా పాలనాధికారి ఆశిష్ సాంగ్వాన్




**కామారెడ్డి ప్రతినిధి ఫిబ్రవరి 16. (ప్రజాజ్యోతి)** ప్రతీ సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా కలెక్టరేట్ సమావేశ మందిరంలో వివిధ మండలాల నుండి వచ్చిన అర్జీలను అర్జీదారుల నుండి స్వీకరించి సంబంధిత అధికారులకు ఇస్తూ తక్షణమే స్పందించి పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా ప్రతీ రోజూ సాయంత్రం టెలికాన్ఫరెన్స్ నిర్వహించడం జరుగుతుందని భూభారతి, రెవెన్యు సదస్సులు, ప్రజావాణి లో ఉన్న పెండింగ్ దరఖాస్తులు పై చర్చించడం జరుగుతుందని తెలిపారు. ప్రజావాణి లో 32 దరఖాస్తులు వచ్చాయని అన్నారు. ఈ గ్రీవెన్స్ లో అదనపు కలెక్టర్ విక్టర్, ఆర్డిఓ వీణ, జిల్లా అధికారులు, తహసీల్దార్లు, తదితరులు పాల్గొన్నారు.

### బిచ్కుంద మున్సిపాలిటీలో నూతన పాలకవర్గం
## చైర్మన్‌గా సీమ షెట్కార్, వైస్ చైర్మన్‌గా భాగ్యలక్ష్మి ఏకగ్రీవ ఎన్నిక






**జుక్కల్ ఆర్సి ప్రజా జ్యోతి ఫిబ్రవరి 16** బిచ్కుంద మున్సిపాలిటీలో నూతన పాలకవర్గం ఘనంగా కొలువుదీరింది. బిచ్కుంద వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో మున్సిపల్ చైర్మన్‌గా సీమ షెట్కార్, వైస్ చైర్మన్‌గా భాగ్యలక్ష్మి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా ఎన్నికైన చైర్మన్ సీమ షెట్కార్, వైస్ చైర్మన్ భాగ్యలక్ష్మి పదవీ బాధ్యతలను స్వీకరించి ప్రమాణ స్వీకారం చేశారు. కార్యక్రమం ఉత్సాహభరిత వాతావరణంలో జరిగింది. నూతన పురపాలక వర్గ ప్రమాణ స్వీకార కార్యక్రమంలో జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతారావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన నూతనంగా ఎన్నికైన చైర్మన్, వైస్ చైర్మన్‌లను ప్రత్యేకంగా అభినందించి శుభాకాంక్షలు తెలిపారు. బిచ్కుంద పట్టణ అభివృద్ధిలో నూతన పాలకవర్గం చురుకైన పాత్ర పోషించాలని, ప్రజా సమస్యల పరిష్కారమే ప్రధాన ధ్యేయంగా పని చేయాలని ఎమ్మెల్యే ఆకాంక్షించారు. పట్టణంలో అభివృద్ధి పనులు వేగవంతం చేసి ప్రజలకు మెరుగైన మౌలిక సదుపాయాలు కల్పించాలని సూచించారు. కార్యక్రమానికి మున్సిపల్ కౌన్సిలర్లు, అధికారులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు అభిమానులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.

# వెంకీ ఫ్రెండ్స్ యూత్ అన్నదాన కార్యక్రమం
– మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని



**కామారెడ్డి (ఆర్ సి) ఫిబ్రవరి 16 భిక్కనూరు (ప్రజా జ్యోతి)** భిక్కనూరు మండలంలోని కంచర్ల గ్రామంలో మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని వెంకీ ఫ్రెండ్స్ యూత్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. కాబట్టి యూత్ నిర్వాహకులు మాట్లాడుతూ అన్ని దానాల్లోకెల్లా అన్నదానం గొప్పదని, ప్రతి మహాశివరాత్రి రోజున సేవా భావంతో అన్నదానం నిర్వహిస్తామని, దీని ద్వారా దూర ప్రాంతాల నుండి వచ్చిన భక్తులకు సాయపడినట్లుగా అవుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సుధీర ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులు గ్రామస్తులు పరిసర ప్రాంతాల ప్రజలు పాల్గొన్నట్లు వెంకీ ఫ్రెండ్స్ యూత్ సభ్యులు తెలిపారు.

# ఘనంగా సేవాలాల్ జయంతి






**ఇందల్వాయి ఫిబ్రవరి 16 ( ప్రజా జ్యోతి న్యూస్)** బంజారా సోదరుల ఆరాధ్య దైవం గురువుగారు అయినా సంత్ శ్రీ సేవాలాల్ మహారాజ్ 287వ జయంతోత్సవాన్ని ఇందల్వాయి మండల కేంద్రంలో మండల బంజారా సోదరులు ఘనంగా నిర్వహించారు, మండలంలోని 15 గిరిజన తండాలకు చెందిన ప్రస్తుత సర్పంచ్ ఉప సర్పంచ్లతో పాటు, మాజీ సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు, మాజీ ఉపసర్పంచ్ పెద్ద ఎత్తున పాల్గొని సంత్ శ్రీ సేవాలాల్ మహారాజ్ జయంతిని ఘనంగా నిర్వహించారు, ఈ సందర్భంగా సేవాలాల్ మహారాజ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు, అలాగే శ్రీ జగదాంబ మాతా చిత్రపటానికి పూలమాలలు వేసి జై భవాని బంజారా సోదరుల ఐక్యత అంటూ నినాదించారు అనంతరం సంత్ శ్రీ జగదుర్గ్ బంజరుల ఆరాధ్య దైవమైన సన్ సేవాలాల్ మహారాజ్ జయంతిని పురస్కరించుకొని మండలంలోని 20 తాండలకు సంబంధించిన బంజారా గిరిజన నాయకులు యువకులు, మహిళలు కుల పెద్దలు అందరూ కలిసి శ్రీ బాల బ్రహ్మచారి సంతోష్ మహారాజ్ ఆధ్వర్యంలో మండలంలోని అన్ని తాండాలలో బోగ్ బండారు కార్యక్రమం చేయడం జరిగింది , మండలంలో పెద్ద ఎత్తున ర్యాలీ తీయడం జరిగింది ర్యాలీలో దాదాపు 200 మంది పాల్గొన్నారు ఈ ఈ సందర్భంగా అక్కడ పోలీసులు భారీ బందోబస్తును ఏర్పాటు చేశారు, ఎస్సై సందీప్ తో పాటు డిచ్పల్లి, ధర్పల్లి, పోలీసులు, ప్రత్యేక పోలీసులు భారీ బందోబస్తును నిర్వహించారు, ఈ కార్యక్రమంలో ఆల్ ఇండియా బంజారా సేవా సంఘం మండల అధ్యక్షులు తుకారం నాయక్, జిల్లా సదర్ నాయక్ బాధావత్ రాజు నాయక్, మాజీ ఎంపీపీ రమేష్ నాయక్, బంజారా సేవా సంఘం జిల్లా ఉపాధ్యక్షులు మోతిలాల్ నాయక్. లౌడియా అనిల్ నాయక్ జాయింట్ సెక్రెటరీ బంజారా సేవా సంఘం మండల కార్యదర్శి రవీందర్, సర్పంచ్ల ఫోరం మండల అధ్యక్షులు సుదర్శన్ నాయక్, మైపాల్ నాయక్, దిలీప్ కుమార్, కుమార్, సీతారాం నాయక్, మాజీ ఎంపీటీసీ హుస్సేన్ నాయక్. సోమ్లా నాయక్. దేవి నాయక్. భాగ్య నాయక్ తదితరులు పాల్గొన్నారు

# పదవ తరగతి పరీక్షల నిర్వహణకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలి
– జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్



**కామారెడ్డి ప్రతినిధి ఫిబ్రవరి 16. (ప్రజాజ్యోతి)** జిల్లాలో మార్చి--2026లో నిర్వహించబడనున్న ఎస్ఎస్సి పబ్లిక్ పరీక్షలు 14.03.2026 నుండి 16.04.2026 వరకు ప్రతిరోజు ఉదయం 09:30 గంటల నుండి మధ్యాహ్నం 12:30 గంటల వరకు నిర్వహించడం జరుగుతుందని, ఈ పరీక్షలను సజావుగా, పారదర్శకంగా నిర్వహించేందుకు జిల్లా స్థాయి అధికారులతో సోమవారం మినీ సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన సమావేశం లో పరీక్షల సందర్భంగా తీసుకోవలసిన ముఖ్యమైన చర్యల పై అధికారులకు దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా భద్రతా ఏర్పాట్లు, ట్రెజరీ స్ట్రాంగ్ రూమ్‌లో భద్రపరచిన ప్రశ్నాపత్రాల రక్షణ కోసం 24 గంటలూ 14 సాయుధ గార్డులు నియమించాలని, ఐదు రూట్లలో ప్రశ్నాపత్రాల పంపిణీకి సాయుధ గార్డుల బృందాలు ఏర్పాటు చేయబడతాయన్నారు. జిల్లాలోని 65 పరీక్షా కేంద్రాలలో పోలీసు బందోబస్తుతో పాటు పరీక్షా సమయాల్లో (ఉ. 8:00 నుండి మ. 1:00 వరకు) కేంద్రాల పరిసర ప్రాంతాలలోని జిరాక్స్ కేంద్రాలు మూసివేయాలని, ఫ్లయింగ్ స్క్వాడ్ విధుల కోసం ముగ్గురు పోలీసు అధికారులు నియమించాలని అన్నారు. డిఇఓ కార్యాలయంలో పోలీస్ వైర్‌లెస్ సెట్ ఏర్పాటు చేయాలని

**రెవెన్యూ శాఖ చర్యలు**

పరీక్షా రోజులలో ఉదయం 9:00 నుండి మధ్యాహ్నం 1:00 వరకు పరీక్షా కేంద్రాల పరిసర ప్రాంతాలలో యు.ఎస్ 163 బిఎన్ఎస్ఎస్ (యూఎస్ 144 సి ఆర్. పి సి) అమలు చేయబడుతుందన్నారు.'సి' కేటగిరీ కేంద్రాలలో సిట్టింగ్ స్క్వాడ్‌లుగా 12 మంది రెవెన్యూ అధికారులను నియమించడం జరుగుతుందని, ఫ్లయింగ్ స్క్వాడ్‌లకు ముగ్గురు డిప్యూటీ తహశీల్దార్ స్థాయి అధికారులను నియమించాలని,

**ట్రెజరీ శాఖ**

పరీక్షల నిర్వహణకు సంబంధించిన బిల్లులు సకాలంలో ఆమోదించాలని, గోప్యమైన సామగ్రి భద్రపరచేందుకు ఐడిఓసి ట్రెజరీ స్ట్రాంగ్ రూమ్‌ను వినియోగించాలని తెలిపారు. హైదరాబాద్‌లోని ప్రభుత్వ పరీక్షల సంచాలకుల కార్యాలయం నుండి రహస్య సామగ్రి స్వీకరణకు జాయింట్ కస్టోడియన్‌ను నియమిస్తారు.

**రవాణా సదుపాయాలు**

తెలంగాణ స్టేట్ రోడ్ ట్రాన్స్‌పోర్ట్ కార్పొరేషన్ (టిఎస్ఆర్టిసి) ద్వారా పరీక్షా తేదీలలో అదనపు బస్సులు ఏర్పాటు చేయాలని, గ్రామాల నుండి కేంద్రాలకు ఉదయం 8:00 గంటల లోపు , మధ్యాహ్నం 1:00 గంటల తర్వాత ప్రత్యేక సర్వీసులు అందుబాటులో ఉండాలని, సంబంధిత పోస్టాఫీసుల నుండి జిల్లా కేంద్రానికి ఎస్ఎస్సి పార్శిల్స్ రవాణా కు అవసరమైన బస్సు సౌకర్యం కల్పించాలని

**విద్యుత్ సరఫరా**

పరీక్షా కాలంలో ఎటువంటి అంతరాయం లేకుండా నిరంతర విద్యుత్ సరఫరా అందించేందుకు చర్యలు తీసుకోవాలని, వైద్య సదుపాయాలు ప్రతి పరీక్షా కేంద్రంలో ప్రథమ చికిత్స కిట్ , అవసరమైన మందులతో పాటు ఏఎన్ఎం సిబ్బంది అందుబాటులో ఉంటారు. పోస్టల్ శాఖఎస్ఎస్సి పరీక్షా మెటీరియల్ పార్శిల్స్‌ను సాయంత్రం 4:00 గంటల వరకు స్వీకరించేలా సూచనలు జారీ చేయాలని,గోప్యమైన వస్తువులు పోస్టల్ మార్గదర్శకాల ప్రకారం సురక్షితంగా సీల్డ్ కవర్లలో పంపిణీ చేయాలని,జిల్లాలో ఎస్ఎస్సి పబ్లిక్ పరీక్షలను ప్రశాంతంగా, అవాంఛనీయ ఘటనలు లేకుండా నిర్వహించేందుకు అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ సూచించారు. ఈ సమావేశం లో అదనపు కలెక్టర్ విక్టర్, డిఈఓ రాజు, ఇంటర్మీడియట్ అధికారి, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# బాన్సువాడలో మున్సిపల్ పాలకవర్గం కొలువుదీరింది
– చైర్‌పర్సన్‌గా కాసుల విజయ బాలరాజ్ ప్రమాణ స్వీకారం




**బాన్సువాడ ఆర్ సి ఫిబ్రవరి 16 (ప్రజా జ్యోతి)** బాన్సువాడ మున్సిపల్ పాలకవర్గం సోమవారం కొలువుదీరింది. ఇటీవల జరిగిన మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ స్పష్టమైన మెజారిటీ సాధించడంతో మున్సిపల్ పాలనను చేపట్టింది. మొత్తం 19 వార్డులకు గాను కాంగ్రెస్ పార్టీ 11 స్థానాలు కైవసం చేసుకోగా, బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలు తలా 3 స్థానాలు గెలుచుకున్నాయి. అలాగే ఎంఐఎం పార్టీ ఒక స్థానం సాధించగా, ఒక స్వతంత్ర అభ్యర్థి విజయం సాధించారు. కాంగ్రెస్ పార్టీకి స్పష్టమైన మెజారిటీ రావడంతో మున్సిపల్ చైర్‌పర్సన్‌గా కాసుల విజయ బాలరాజ్, వైస్ చైర్‌పర్సన్‌గా రేష్మా బేగం ఎజాజ్ ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీకి చెందిన మరో 9 మంది కౌన్సిలర్లు కూడా పదవీ ప్రమాణ స్వీకారం చేశారు. ఒకరు ఎంఐఎం పార్టీకి చెందిన కౌన్సిలర్ ప్రమాణ స్వీకారం చేశారు. మున్సిపాలిటీ అభివృద్ధికి కౌన్సిలర్లు సమిష్టిగా పనిచేయాలని, ప్రజలకు మెరుగైన సేవలు అందించే దిశగా కృషి చేయాలని కొత్తగా ప్రమాణ స్వీకారం చేసిన కౌన్సిలర్లకు సబ్ కలెక్టర్ సూచించారు. నూతన పాలకవర్గం పట్టణ అభివృద్ధి, మౌలిక సదుపాయాల మెరుగుదల, ప్రజా సమస్యల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి సారిస్తామని తెలిపారు. మున్సిపల్ కార్యాలయంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి పార్టీ నాయకులు, అధికారులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.

### పదవి విరమణ పొందిన వడ్ల లక్ష్మీపతికి
## జిల్లా పోలీస్ కార్యాలయంలో ఆత్మీయ వీడ్కోలు
– కామారెడ్డి జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర



**కామారెడ్డి ఫిబ్రవరి 16 (ప్రజా జ్యోతి)** కామారెడ్డి జిల్లా పోలీస్ శాఖలో హోంగార్డా సుమారు 27 సంవత్సరాల పాటు విశిష్ట సేవలు అందించి పదవీ విరమణ పొందుతున్న వడ్ల లక్ష్మీపతికి జిల్లా పోలీస్ కార్యాలయంలో ఆత్మీయ వీడ్కోలు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ యం.రాజేష్ చంద్ర, ఆయనను పూలమాలతో, శాలువాతో ఘనంగా సన్మానించి ఆయన సేవలను ప్రత్యేకంగా కొనియాడారు. జిల్లా పోలీస్ యంత్రాంగం తరఫున లక్ష్మీపతికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ, హోంగార్డ్ వడ్ల లక్ష్మీపతి పోలీస్ శాఖలో సుదీర్ఘ కాలం పాటు అత్యంత నిబద్ధతతో, అంకితభావంతో విధులు నిర్వహించి శాఖకు ఎనలేని సేవలు అందించారని ప్రశంసించారు. క్షేత్రస్థాయిలో ఆయన చేసిన పనులు, చూపిన క్రమశిక్షణ తోటి సిబ్బందికి ఆదర్శమని, ఆయన చేసిన సేవలు పోలీస్ శాఖలో ఎప్పటికీ గుర్తుండిపోతాయని ఎస్పీ పేర్కొన్నారు.పదవీ విరమణ అనంతరం లక్ష్మీపతి తన కుటుంబ సభ్యులతో కలిసి ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో ప్రశాంతమైన జీవితం గడపాలని ఎస్పీ ఆకాంక్షించారు. భవిష్యత్తులో ఆయనకు ఎలాంటి అవసరం వచ్చినా పోలీస్ శాఖ తరఫున తగిన సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని ఈ సందర్భంగా ఎస్పీ భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో లక్ష్మీపతి కుటుంబ సభ్యులు కూడా పాల్గొని, తమ ఆనందాన్ని పంచుకున్నారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ (అడ్మిన్) శ్రీ కె. నరసింహారెడ్డి, ఆర్ఐ శ్రీ నవీన్ మరియు కార్యాలయ సిబ్బంది పాల్గొని లక్ష్మీపతి కి ఘనంగా వీడ్కోలు పలికారు.

### భక్తులకు భోజన ప్రసాదం
## అందించి సేవాభావం చాటిన సంఘ సభ్యులు




**మెండోరా: ఫిబ్రవరి/16 (ప్రజా జ్యోతి):** మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని మెండోరా మండల కేంద్రంలో పద్మశాలి కుల సంఘ సభ్యులు భక్తులకు ఘనంగా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. స్థానిక మార్కండేయ ఆలయానికి భారీగా తరలివచ్చిన భక్తులకు ఉదయం నుంచే భోజన ప్రసాదం అందించి సేవాభావాన్ని చాటుకున్నారు. మహాశివరాత్రి సందర్భంగా శివాలయ పరిసరాలు భక్తులతో కళకళలాడగా, పద్మశాలి కుల సంఘ సభ్యులు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి అన్నదాన కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించారు. భక్తులకు అన్నం, పప్పు, కూరలు, ప్రసాదం వడ్డించి వారి ఆకలి తీర్చడమే కాకుండా, శివుని ఆశీస్సులు అందరికీ కలగాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా సంఘ సభ్యులు మాట్లాడుతూ, మహాశివరాత్రి పర్వదినం హిందువులకు అత్యంత పవిత్రమైనదని, ఈ రోజున భక్తులకు సేవ చేయడం ఎంతో పుణ్యఫలాన్ని ఇస్తుందని తెలిపారు. సమాజ సేవలో భాగంగా ప్రతి సంవత్సరం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహిస్తూ వస్తున్నామని, భవిష్యత్తులో కూడా ఇటువంటి సేవా కార్యక్రమాలను కొనసాగిస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పద్మశాలి కుల సంఘ సభ్యులు, రాజు, శ్రీనివాస్, మూర్తి, నాగరాజు ధర్మేందర్, దయానంద్ , రమేష్ తదితరులు పాల్గొన్నారు. భక్తులు సంఘ సభ్యుల సేవా కార్యక్రమాన్ని అభినందిస్తూ, ఇలాంటి కార్యక్రమాలు సమాజంలో ఐక్యతను పెంపొంది స్తాయని పేర్కొన్నారు. శివరాత్రి పర్వదినం సందర్భంగా నిర్వహించిన ఈ అన్నదాన కార్యక్రమం మెండోరా మండలంలో ఆధ్యాత్మిక వాతావరణాన్ని మరింత బలోపేతం చేసి, భక్తుల్లో భక్తి భావాన్ని పెంపొందించింది.

# ఘనంగా మహాశివరాత్రి వేడుకలు
– శివనామ స్మరణతో మారు మ్రోగిన శివాలయలు



**రెంజల్, ఫిబ్రవరి 16( ప్రజాజ్యోతి):** రెంజల మండలంలోని సాటాపూర్, రెంజల్, తదితర గ్రామంలో మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని శివరాత్రి వేడుకలను ఘనంగా నిర్వహించారు. భక్తులు తెల్లవారుజాము నుండే శివలింగయ్యను దర్శించుకున్నారు హర హర మహాదేవ శంభో శంకర అంటూ శివనామ స్మరణతో ఆలయలు మారుమ్రోగాయి. ఆలయం వద్ద పెద్ద ఎత్తున భక్తులు బారులు తీరారు. ఇతర ప్రాంతాల నుండి భక్తులు రావడంతో ఆలయం కిటకిట లాడింది ఆలయానికి వచ్చిన భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా గుడి కమిటీ , గ్రామ కమిటీ భక్తుల సౌకర్యార్థం ఏర్పాట్లు చేశారు. అనంతరం భారీ ఎత్తున అన్నదాన కార్యక్రమలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, ఆలయ కమిటీ సభ్యులు, సర్పంచ్ సుహాసినినితిన్, మాజీ సర్పంచ్ శంకర్ గౌడ్, లక్ష్మి నర్సయ్య గౌడ్, కుర్మా సాయిలు,జాడి సాయిలు, రాజు, గంగాధర్,యువకులు, పెద్ద ఎత్తున మహిళలు తదితరులు పాల్గొన్నారు.

### అంగన్వాడి భవన
## నిర్మాణ పనులు ప్రారంభం



**ఇందల్వాయి:( ప్రజా జ్యోతి న్యూస్ ) ఫిబ్రవరి. 16** ఇందల్వాయి మండలంలోని ఇందల్వాయి గ్రామంలో రూరల్ శాసనసభ్యులు డాక్టర్ రేకులపల్లి భూపతిరెడ్డి కృషితో మంజూరైన అంగన్వాడి భవన నిర్మాణ పనులను సోమవారం గ్రామ సర్పంచ్ లోకాన్ని గంగమని ప్రారంభించారు. సుమారు 12 లక్షల రూపాయలతో నిర్మించే అంగన్వాడి భవన నిర్మాణ పనులకు రూరల్ ఎమ్మెల్యే నిధులను మంజూరు చేశారని సర్పంచ్ తెలిపారు. పనులను ఎలాంటి లోపల లేకుండా నాణ్యతతో నిర్మించాలని ఆమె కోరారు నిధులు మంజూరు చేసిన ఎమ్మెల్యేకు ఆమె కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో సర్పంచ్ లోకని గంగామణి గంగారం. ఉప సర్పంచ్ మోత్కూరి శ్రీనివాస్ గౌడ్. పంచాయతీ కార్యదర్శి భరత్. నవీన్ గౌడ్. మహేందర్. వార్డు సభ్యులు జనతా దాసు. బుట్టి గంగాధర్. పాల్తి ఈశ్వర్. కన్నయ్య గౌడ్. నాయకులు మల్లారెడ్డి ఆనంద్. గంగ ప్రసాద్. రాము. జ్ఞానేశ్వర్ కరబర్ పోచయ్య. కాందారులు బిక్షపతి సున్నం నవీ న్. గ్రామస్తులు పాల్గొన్నారు.

### కొండపాక రుద్రేశ్వరాలయంలో
## ఘనంగా ముగిసిన శివరాత్రి బ్రహ్మోత్సవాలు



**కొండపాక, ఫిబ్రవరి 16 (ప్రజా జ్యోతి):-** కొండపాక రుద్రేశ్వరాలయంలో జరుగుతున్న శివరాత్రి వార్షిక బ్రహ్మోత్సవాలు సోమవారం మహా అన్నదానం కార్యక్రమంతో ఘనంగా ముగిశాయి. ఉత్సవాలలో భాగంగా ఆదివారం రాత్రి శివపార్వతుల కళ్యాణం కన్నుల పండుగగా నిర్వహించగా, వేలాది మంది భక్తుల శివనామస్మరణతో దేవాలయ ప్రాంగణం మారుమోగింది. సోమవారం సహస్ర ఘటాలకు ప్రత్యేక పూజలు నిర్వహించి భక్తులు స్వామివారికి అభిషేకాలు చేశారు. అనంతరం అన్నప్రసాద వితరణ కార్యక్రమం భక్తులకు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ చైర్మన్ అనంతల శమ్మోహన్, కార్యదర్శి వెంకటరమణ శర్మ, రేణికింది బాలయ్య, కనక రాములు, రామకృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు. అలాగే మర్పడగ క్షేత్రంలో నిర్వహించిన శివరాత్రి బ్రహ్మోత్సవాలు కూడా సోమవారం ముగిశాయి. క్షేత్ర నిర్వాహకులు హరినాథ్ శర్మ ఆధ్వర్యంలో రాత్రి శివపార్వతి కళ్యాణం ఘనంగా నిర్వహించారు. దేవాలయ ఆవరణలో పెద్దపట్నం సాంస్కృతిక కార్యక్రమాలు భక్తులను ఆకట్టుకున్నాయి. పూర్ణాహుతి, అన్నప్రసాద వితరణతో కార్యక్రమాలు విజయవంతంగా ముగిశాయి.

### నూతనంగా ఎన్నికైన
## వార్డు మెంబర్లకు శిక్షణ తరగతులు
#### - ములుగు ఎంపీడీవో

**ములుగు,ఫిబ్రవరి 16 (ప్రజా జ్యోతి)** గత సంవత్సరం డిసెంబర్ లో జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల్లో వార్డు మెంబర్లుగా ఎన్నికైన అందరికీ విడతల వారీగా శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నట్లు ములుగు ఎంపీడీవో తెలిపారు.మండల పరిధిలోని ఆర్ అండ్ ఆర్ కాలనీ మామిడాల గ్రామంలో గల ఫంక్షన్ హాల్ నందు మొదటి విడతగా17-2-2026 నుండి 6-3-26 వరకు మూడు విడుదలగా ఈ శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మొదటి విడతలో భాగంగా మంగళవారం కొత్తూరు, కొక్కొండ, సింగన్నగూడ, నర్సాపూర్, శ్రీరాంపూర్, బైలంపూర్, బండ మైలారం, బండ తిమ్మాపూర్ గ్రామాల వార్డు సభ్యులకు శిక్షరణ తరగతులు నిర్వహిస్తుండగా,రెండవ విడతలో ఈనెల 23 తేదీ నుండి 27 వరకు తునికి బొల్లారం, బస్వాపూర్, అచ్చాయా పల్లి, దాసర్లపల్లి, చిన్న తిమ్మాపూర్,జప్తిసింగాయపల్లి, అన్న సాగర్, నర్సంపల్లి, మామిడాల గ్రామాల వార్డు సభ్యులకు, మూడో విడత 28-2-26వ తేదీ నుండి6-3-26 తేదీ వరకు అలియాబాద్,నాగిరెడ్డిపల్లి,కొట్యాల, అలీనగర్, ములుగు, గంగాధర్ పల్లి,లక్ష్మక్క పల్లి,వాగునూతి, క్షీరా సాగర్ గ్రామపంచాయతీ మెంబర్లకు శిక్షణ తరగతులు నిర్వహిస్తుండగా ఈ కార్యక్రమానికి హాజరై విజయవంతం చేయాలని కోరారు.

## చర్ల అంకిరెడ్డి పల్లికి గ్రూప్ వన్ అధికారులు

**చిన్నకోడూరు ఫిబ్రవరి16, (ప్రజా జ్యోతి):-** శిక్షణ కార్యక్రమంలో భాగంగా ఏడుగురు గ్రూప్ వన్ అధికారులు నేడు చర్ల అంకిరెడ్డి పల్లి గ్రామాన్ని సందర్శించనున్నారు. ప్రజలతో ప్రత్యక్షంగా మమేకమై గ్రామంలో జరుగుతున్న అభివృద్ధి పనుల తీరు, ప్రజా అవసరాలను తెలుసుకొనున్నారు. అన్ని శాఖల పనితీరు, ప్రజలతో ప్రత్యక్ష సంభాషణ ద్వారా వాస్తవ పరిస్థితులను తెలుసుకోనున్నట్లు ఎంపీడీవో జనార్ధన్ తెలిపారు.

## సీఎం కప్ ఆర్చరీలో రాష్ట్ర స్థాయికి ఎంపిక
#### - జిల్లా స్థాయిలో గోల్డ్ మెడల్





**సిద్దిపేటఅర్బన్, ఫిబ్రవరి16( ప్రజాజ్యోతి):-** సీఎం కప్ క్రీడా పోటీ లలో భాగంగా సిద్దిపేట జిల్లా స్థాయిలో జరిగిన ఆర్చరీ లో సిహెచ్ రశ్మిత రెడ్డి, పాతూరి హేమంత్ రెడ్డిలు రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యారు. జిల్లా స్థాయిలో బాలుర విభాగంలో పాతూరి హేమంత్ రెడ్డి, బాలికల విభాగంలో రశ్మితారెడ్డిలు అత్యధిక ప్రతిభ కనబరిచి గోల్డ్ మెడల్ సాధించారు. వీరు ఇరువురు ఈనెల 19వ తేదీ నుండి ఖమ్మంలో జరిగే రాష్ట్రస్థాయి ఆర్చరీ పోటీలలో పాల్గొనున్నారు. ఈ సందర్భంగా అర్చరీ కోచ్ డాక్టర్ రవిశంకర్ ఇరువురిని అభినందించారు

### ఘనంగా శ్రీ కేతకి బ్రమరాంభ
## సమేత మల్లికార్జున స్వామి కళ్యాణోత్సవం



**తూప్రాన్ ప్రజాజ్యోతి ఫిబ్రవరి 16** మెదక్ జిల్లా చేగుంట మండలం చందాయపేట గ్రామంలో సోమవారం శ్రీశ్రీశ్రీ కేతకి బ్రమరాంభ సమేత మల్లికార్జున స్వామి వారి కళ్యాణోత్సవం మరియు అగ్నిగుండం కార్యక్రమం భక్తి శ్రద్ధలతో వైభవంగా నిర్వహించారు. ఈ పవిత్ర కార్యక్రమానికి శ్రీ మల్లికార్జున స్వామి యాదవ సంఘం ఆధ్వర్యంలో మాజీ సర్పంచ్ బుడ్డ స్వర్ణలత భాగ్యరాజ్ కి ప్రత్యేక ఆహ్వానం పలికారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ బుడ్డ స్వర్ణలత భాగ్యరాజ్ స్వామివారిని దర్శించుకొని ఆశీస్సులు పొందారు. అనంతరం యాదవ సంఘం తరఫున వారికి చిన్న సన్మాన కార్యక్రమం నిర్వహించారు. భక్తుల నినాదాలతో, ఆధ్యాత్మిక వాతావరణంలో గ్రామం మొత్తం పండుగలా మారింది. ఈ వేడుకలో పెద్దలు యాదయ్య, ఎర్ర కిష్టయ్య, కర్రె కిష్టయ్య, తోటగొల్ల యాదయ్య, మాజీ ఉపసర్పంచ్ మల్లేష్, బండ నర్సింలు, కిష్టయ్య, అల్లాడు మల్లయ్య, అల్లాడి నర్సింలు, బండ డాకులు మరియు యాదవ సంఘం సభ్యులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# అంగరంగ వైభవంగా మల్లన్న పెద్దపట్నం

#### - లింగోద్భవ కాలంలో మహాన్యాస రుద్రాభిషేకం - వేలాదిమంది భక్తుల సందడి
#### - భారీ పోలీస్ బందోబస్తు - శివసత్తుల పూనకాలతో మార్మోగిన ఆలయ ప్రాంగణం














**కొమురవెల్లి, ఫిబ్రవరి 16 (ప్రజా జ్యోతి ):-** రాష్ట్రవ్యాప్తంగా భక్తుల కొంగుబంగారంగా ప్రసిద్ధి చెందిన కొమురవెల్లి శ్రీ మల్లికార్జున స్వామి బ్రహ్మోత్సవాల్లో అత్యంత కీలక ఘట్టమైన మహాశివరాత్రి పెద్దపట్నం వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహించబడ్డాయి. ఈ మహోత్సవాన్ని తిలకించేందుకు రాష్ట్ర నలుమూలల నుంచే కాకుండా పొరుగు రాష్ట్రాల నుంచి కూడా భక్తులు తండోపతండాలుగా తరలివచ్చారు. కొమురవెల్లి క్షేత్రం భక్తి పరవశంతో కళకళలాడింది. ఆదివారం అర్ధరాత్రి లింగోద్భవ కాలంలో ఆలయ గర్భగుడిలో అర్చకులు మహాన్యాస పూర్వక రుద్రాభిషేకాన్ని ఘనంగా నిర్వహించారు. అనంతరం కల్యాణ మండపం తోటబావి ప్రాంగణంలో రాత్రి 1.27 గంటలకు ఒగ్గు పూజారులు మైలపోలు నిర్వహిస్తూ పెద్దపట్నం కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఒగ్గు కళాకారులు డోలు చప్పుళ్లతో మల్లన్న నామస్మరణ చేస్తూ 41 వరుసలుగా పెద్దపట్నం నిర్వహించగా, సాయంత్రం నుంచే తోటబావి ప్రాంగణం శివనామస్మరణతో మార్మోగింది. రుద్రాభిషేకం అనంతరం స్వామివారి ఉత్సవ విగ్రహాలను ఒగ్గుడోలు చెప్పులతో భారీ పోలీస్ బందోబస్తు మధ్య ఆలయ అర్చకులు తీసుకువచ్చి పెద్దపట్నం వద్ద ప్రతిష్టించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. శివసత్తులు పెద్దపట్నం దాటి స్వామివారి దర్శనం చేసుకోవడం ఈ ఉత్సవానికి ప్రత్యేకతగా నిలిచింది. మహాశివరాత్రి సందర్భంగా భక్తులు ఉపవాస దీక్షలు ఆచరిస్తూ రాత్రంతా జాగారం చేసి శివధ్యానంలో నిమగ్నమయ్యారు. శనివారం సాయంత్రం నుంచే భక్తులు కొమురవెల్లికి చేరుకుని ఆలయ పరిసరాల్లో బస చేసి ఆదివారం తెల్లవారుజామునే స్వామివారిని దర్శించుకున్నారు. భక్తుల రద్దీ దృష్ట్యా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా దేవస్థాన అధికారులు, సిబ్బంది, పోలీసు శాఖ సంయుక్తంగా భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. పోలీస్ కమిషనర్ ఆదేశాల మేరకు హుస్నాబాద్ ఏసీపీ సదానందం ఆధ్వర్యంలో చేర్యాల సీఐ నేతృత్వంలో కొమురవెల్లి ఎస్ఐ పర్యవేక్షణలో సుమారు 400 మంది పోలీసు సిబ్బంది భద్రతా ఏర్పాట్లలో పాల్గొన్నారు. భక్తులకు తాగునీరు, వైద్య సహాయం, క్యూలైన్ల నిర్వహణ వంటి ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. మహాశివరాత్రి పెద్దపట్నం దర్శనం కోసం వచ్చిన భక్తులతో కొమురవెల్లి క్షేత్రం అంతా శివనామస్మరణతో మార్మోగుతూ ఆధ్యాత్మిక వాతావరణాన్ని సంతరించుకుంది. ఈ కార్యక్రమంలో ఆలయ కార్యనిర్వాహణ అధికారి టాంకసాల వెంకటేష్, సహాయ కార్యనిర్వాహణ అధికారి బుద్ధి శ్రీనివాస్, ప్రత్యేక పర్యవేక్షణ అధికారి రాహుల్ సుదర్శన్ గౌడ్, బ్రహ్మోత్సవ కమిటీ చైర్మన్ గంగం నర్సింహారెడ్డి, కమిటీ సభ్యులు సార్ల లింగం నాగరాజు, కొమురవెల్లి గ్రామ సర్పంచ్ గొల్లపల్లి పద్మ ఆంజనేయులు, అర్చకులు, ఒగ్గు పూజారులు తదితరులు పాల్గొన్నారు.

# విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే సహించేది లేదు
#### - కలెక్టర్ హైమావతి







**ములుగు,ఫిబ్రవరి 16 (ప్రజా జ్యోతి)** గురుకుల, ప్రభుత్వ కళాశాల,పాఠశాలలో చదువుకుంటున్న విద్యార్థిని,విద్యార్థులకు ప్రతిరోజు అందించే మధ్యాహ్న భోజనం ప్రభుత్వం ఇచ్చిన మెనూ ప్రకారం భోజనాన్ని అందించాలని, అలా చేయకుండా నిర్లక్ష్యం వహిస్తే సహించేది లేదని కలెక్టర్ హైమావతి హెచ్చరించారు. సోమవారం ములుగు మండల పరిధిలోని తునికి బొల్లారం సమీపంలో గల బాలికల సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల,ప్రభుత్వ జూనియర్ కళాశాల,మండల కేంద్రమైన ములుగులోని ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మధ్యాహ్న భోజన పథకాన్ని విద్యార్థులకు ఏరకంగా వంటలు చేసి విద్యార్థులకు అందిస్తున్నారని క్షేత్రస్థాయిలో పరిశీలిస్తూ విద్యార్థులకు కూరగాయలతో పాటు నాణ్యమైన భోజనాన్ని అందించాలని, అన్నంతో పాటు కూరకాయలు, ఆలుగడ్డ,పప్పు, సాంబారు, గుడ్డు, పెరుగు, నెయ్యి వంటి రుచికరమైన భోజనాన్ని విద్యార్థులకు అందించాలని అధికారులను ఆదేశించారు. విద్యార్థులతో ముచ్చటిస్తూ ఆప్యాయంగా పలకరిస్తూ రోజు భోజనం ఎలా పెడుతున్నారు రుచికరంగా ఉంటున్నాయా మెనూ ప్రకారం వంటలు చేస్తున్నారా అని విద్యార్థులను అడుగగా భోజనం బాగానే ఉందని విద్యార్థులు కలెక్టర్ తెలిపారు. భోజనం చేసేటప్పుడు క్రమశిక్షణతో పాటు అన్నాన్ని బాగా నమిలి తినడం అలవాటు చేసుకోవాలని విద్యార్థులకు తెలిపారు. రోజు కామన్ డైట్ మెనూ తప్పనిసరిగా పాటించాలి భోజనం చేసే ముందు విద్యార్థులచే ప్రార్థన గీతం ఆలపించాలని ప్రిన్సిపాల్ నీ ఆదేశించారు. విద్యార్థుల హాజరు ప్రకారం వంట సరుకులు అందించి రుచికరమైన వంటలు చేసేలా చూస్తూ ప్రతిరోజు బాధ్యతగా వంట వారి చేత చేయించాలి ఉపాధ్యాయులను ఆదేశిస్తూ స్టోర్ రూమ్ లో సరుకులు తనిఖీ చేసి నాణ్యమైన ఆహార పదార్థాలు వాడాలని సూచించారు. వంటకు సరిపడ సరుకులు ఇచ్చిన రుచికరమైన వంటలు చేయని సిబ్బందిని మార్చాలని, విధుల్లో నిర్లక్ష్య వహిస్తే ఉపేక్షించేది లేదని హెచ్చరించారు. అనంతరం మండల కేంద్రమైన ములుగు లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆరోగ్య కేంద్రంలో రోజు ఔట్ పేషెంట్లను ఎంతమంది పరీక్షిస్తున్నారని, సిబ్బంది సమయపాలన పాటిస్తున్నారా అని ఆరా తీశారు. ఆసుపత్రికి వచ్చే రోగులకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ మెరుగైన వైద్యం అందించాలని, ఆసుపత్రికి వచ్చే రోగులతో మర్యాదపూర్వకంగా వ్యవహరించి వారి సమస్యలను అడిగి తెలుసుకొని తగిన ట్రీట్మెంట్ తో పాటు మందులు ఇవ్వాలని వైద్యాధికారిని ఆదేశించారు.

# పులి చిక్కేదెలా...

- చౌడారం గుండారం గుట్టల్లో పెద్దపులి
- భయాందోళనలో ప్రజలు
- అధికారులకు ప్రజలు సహకరించాలి
- రూరల్ సీఐ శ్రీను



**చిన్నకోడూరు, ఫిబ్రవరి 16,(ప్రజా జ్యోతి):-** రోజుకొక ప్రాంతాన్ని ఎంచుకుంటూ సంచారం చేస్తున్న పులి కదలికలు గ్రామీణ ప్రాంత ప్రజలను భయభ్రాంతులకు గురిచేస్తున్నాయి. మొన్నటి వరకు కోహెడ, ఆరేపల్లి శివార్లలో సంచరించిన పెద్దపులి తాజాగా బెజ్జంకి మండలం గుండారం, చిన్నకోడూరు మండలం చౌడారం గుట్టల పరిసరాల్లో కనిపిస్తోందన్న సమాచారం వెలువడటంతో స్థానికుల్లో ఆందోళన మొదలైంది. గత రెండు రోజుల క్రితం గుండారం గుట్టలో పులి సంచారం ఉన్నట్టు వార్తలు రావడంతో అధికారులు అప్రమత్తమయ్యారు. ఇదే సమయంలో ఆదివారం విఠలాపూర్ గ్రామం వ్యవసాయ పొలాల వద్ద పులి సంచరిస్తోందన్న సమాచారం అందింది. సంఘటనా స్థలానికి చేరుకున్న అటవీ శాఖ, పోలీసులు పులి అడుగుజాడలను గుర్తించి, పరిసరాలను పరిశీలించారు. గుండారం, చౌడారం గ్రామాల ప్రజల వ్యవసాయ భూములు సాల్పల గుట్టల వైపు ఉండటంతో అటు వెళ్లాలంటేనే రైతులు బెంబేలెత్తుతున్నారు. వ్యవసాయంపైనే ఆధారపడ్డ మాకు పులి భయం వెంటాడుతోంది. ఎప్పుడెక్కడి నుంచి వస్తుందో తెలియని పరిస్థితి. ప్రాణ భయం మధ్య జీవిస్తున్నామంటూ గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇదిలా ఉండగా, ప్రస్తుతం పంటపొలాలకు నీరు పారించే కీలక సమయం కావడంతో రైతులు తీవ్ర ఆందోళనలో ఉన్నారు. పొలాలకు వెళ్లకపోతే పంటలు ఎండిపోయే పరిస్థితి. వెళ్లాలంటే భయం. మా పరిస్థితి దారుణంగా మారింది అంటూ అన్నదాతలు వాపోతున్నారు. పులి కదలికలపై అటవీ శాఖ అధికారులు ప్రత్యేక బృందాలతో నిఘా కొనసాగిస్తున్నామని తెలిపారు. అవసరమైన జాగ్రత్తలు తీసుకుంటూ, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. గ్రామాల్లో భరోసా కల్పించేలా అధికారులు వేగంగా చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

**ప్రజలు అధికారులకు సహకరించాలి**

ప్రజల భద్రత, వన్య ప్రాణి సంరక్షణ దృష్ట్యా అటవీ, పోలీసు శాఖల అధికారులకు ప్రజలు సహకరించాలని రూరల్ సీఐ శ్రీనివాస్ కోరారు. చిన్నకోడూరు ఎస్సై చంద్రమోహన్ తో కలిసి చౌడారం, గుండారం నుండి అటవీ ప్రాంతంలోకి వెళ్లే రెండు దారులను మూసివేశారు. పులి కదలికల నేపథ్యంలో గొర్రె కాపరులు అటవీ ప్రాంతంలోకి వెళ్ళొద్దని సూచించారు. పులిని పట్టుకునేందుకు పూణే నుండి వచ్చిన ప్రత్యేక రెస్క్యూ టీం తో పరిస్థితులను సమీక్షిస్తున్నామన్నారు.

# నృత్య ప్రదర్శనలో కీర్తన అద్భుత ప్రతిభ



**అబ్దుల్లాపూర్ మెట్టు ఫిబ్రవరి16(ప్రజాజ్యోతి) :** చదువులో అద్భుత ప్రతిభ కనబరుస్తూ తోటి విద్యార్థులకు ఆదర్శంగా నిలుస్తున్న హయత్ నగర్ శుభోదయ కాలనీకి చెందిన అనిమల్ కీర్తన నృత్య ప్రదర్శనలో కూడా అత్యద్భుత ప్రతిభ కనబరుస్తూ అందరి అభినందనలు అందుకుంటుంది.ఆ యువతి దిల్ సుక్ నగర్‌లోని అనీ బెసెంట్ కళాశాలలో బిఏ సెకండ్ ఇయర్ విద్యను అభ్యసిస్తోంది.ఈ క్రమంలో అనీ బెసెంట్ కళాశాల నిర్వాహకులు వనస్థలిపురం లోని సహారా రోడ్డులో గల ఎంఈ రెడ్డి గార్డెన్‌లో ఏర్పాటుచేసిన ఓ కార్యక్రమంలో కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో అనిమల్ కీర్తన శిరస్సు పై బోనాన్ని ధరించి చేతిలో వేప కొమ్మలు పట్టుకొని తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలను ప్రతిబించేలా నృత్య ప్రదర్శన చేసి సభికులను అలరించింది. స్టేజి పైన తోటి విద్యార్థులతో కలసి చేసిన నృత్య ప్రదర్శన లో కీర్తన ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.తెలంగాణ రాష్ట్రంలో ఎల్లమ్మ, పోచమ్మ, పోలేరమ్మ అంటూ ఇలా పలు పేర్లతో తెలంగాణ ప్రజలు అమ్మవారిని నిత్యం భక్తిశ్రద్ధలతో పూజిస్తూ ఉంటారు,ఇలా తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలను గౌరవిస్తూ ఆమె ప్రదర్శించిన నృత్యం అని బెసెంట్ కళాశాల సిబ్బందితోపాటు, తోటి విద్యార్థులను విశేషంగా ఆకట్టుకుంది.ఈ నృత్య ప్రదర్శనలో దుర్గ మాత వేషధారణలో కనిపించిన అర్చన అనే మరో విద్యార్థినికి దుర్గామాత వేషాధారణకు కావలసిన అలంకరణ చేసింది కీర్తన కావడం మరో విశేషం.

# ఘనంగా ధర్మబిక్షం 104వ జయంతి

**– ధర్మ బిక్షం విగ్రహ కమిటీ అధ్యక్షులు వేముల కొండల గౌడ్**
**– రంగా రెడ్డి జిల్లా అధికార ప్రతినిధి బొంగు వెంకటేష్ గౌడ్**



**ఎల్బీనగర్ ప్రజా జ్యోతి ప్రతినిధి :** దున్నేవాడిదే భూమి అనే తరహాలోనే గీసేవాడిదే చెట్టు అనే నినాదంతో కల్లుగీత కార్మికుల హక్కుల కోసం అఖిల భారత స్థాయిలో పోరాడిన వ్యక్తి, గౌడ సామాజిక వర్గం,తెలంగాణ సమాజం గర్వించదగ్గ గొప్ప నాయకుడు, ధరబిక్షం అని తెలంగాణా రాజ్యాధికార పార్టీ ఎల్ బి నగర్ ఇంచార్జి రంగా రెడ్డి జిల్లా అధికార ప్రతినిధి బొంగు వెంకటేష్ గౌడ్ విగ్రహ కమిటీ అధ్యక్షులు వేముల కొండల్ గౌడ్ మాట్లాడుతూ.పుట్టుక తనది బ్రతుకంత ప్రజలది అని అన్నారు. ఎన్నికల్లో ఎప్పుడు ఓటమి ఎరుగని ప్రజా నాయకుడు బొమ్మగాని ధర్మభిక్షం నేడు 104వ జయంతి సందర్భంగా ఈ రోజు ఉదయం 10గంటలకు ఎల్ బి నగర్ లో ధర్మబిక్షంఫోటో కి నివాళులు అర్పిచారు. చేవగాని సైదులు గౌడ్, వేముల రమేష్ గౌడ్, తదితరులు పాల్గోన్నారు.

# శివ శివ హర హర మహాదేవ శంభో శంకర

**– తులసి మొక్కల పంపిణీ**
**– బీఆర్ఎస్ సీనియర్ నాయకులు చంద్రశేఖర్ రెడ్డి**



**ఎల్బీనగర్, ప్రజాజ్యోతి ప్రతినిధి :** మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని చైతన్యపురి డివిజన్‌లో భక్తి శ్రద్ధలతో శివరాత్రి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఫణిగిరి కాలనీలోని ముచుకుందా శ్రీ రామలింగేశ్వర స్వామి ఆలయంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు చంద్రశేఖర్ రెడ్డి స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ద్వారకాపురంలో స్వామినాథం ఆధ్వర్యంలో జరిగిన శివరాత్రి కార్యక్రమాల్లో పాల్గొని పుస్తకా విష్కరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులకు తులసి మొక్క లను పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో డివిజన్ బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కాలనీ సభ్యులు, యువకులు పాల్గొని వేడుకలను ఘనంగా నిర్వహించారు.

# తప్పు చేయకుంటే తప్పించు తిరుగుడేందుకు
# పోలీస్ అధికారులపై దౌర్జన్యం ఎందుకు




- సోషల్ మీడియాలో అసత్య ప్రచారం
- రౌడీల్లా ప్రవర్తించింది మీరే మాపైనే నిందల
- పార్టీలను పక్కనపెట్టి అభివృద్ధిపై దృష్టి పెట్టాం
- అనవసరమైన ఆరోపణలు మానుకోవాలి
- మాజీ డిసిసిపి వైస్ చైర్మన్ రవి గౌడ్
- మున్సిపల్ చైర్ పర్సన్ నీరజ బాల్ రెడ్డి

**తాండూరు ఫిబ్రవరి 16 ప్రజా జ్యోతి :** ప్రశాంతంగా ఉన్న ప్రాంతంలో అలజడి సృష్టించి పోలీసుల పైన దౌర్జన్యాలు చేస్తే కేసులు పెట్టక ఏం చేస్తారని ఉమ్మడి రంగా రెడ్డి జిల్లా డిసిసిబి వైస్ చైర్మన్ రవి గౌడ్,తాండూర్ మున్సిపల్ చైర్ పర్సన్ పట్లోళ్ళ నీరజ బాల్ రెడ్డి మాజీ ఎమ్మెల్యే రోహిత్ రెడ్డిని మీడియా సమావేశంలో ప్రశ్నించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఏమి తప్పు చేయని నువ్వు ఎందుకు తప్పించుకొని తీరుగు తున్నావ్! అని ప్రశ్నించారు. బీఆర్ఎస్ పార్టీ నాయకులు కావాలని అసత్య ప్రచారాలను చేయడం కోసం సోషల్ మీడియాను వేదికగా చేస్తున్నారని విమర్శించారు. ఇట్టి మాటలు భూటకమని మున్సిపల్ చైర్పర్సన్ నీరజ బాల్ రెడ్డి, వైస్ చైర్మన్ అబ్దుల్ రజాక్, డీసీసీబీ మాజీ వైస్ చైర్మన్ రవీందర్ గౌడ్, మార్కెట్ కమిటీ చైర్మన్ బాల్ రెడ్డిలు తీవ్రంగా ఖం డించారు.ఎన్ని కుట్రలు కుతంత్రాలు చేసిన ఓటర్లను భయబ్రాం తులకు గురిచేసిన కూడా తాండూర్ ప్రజల ఓటు దెబ్బతో ఓటమి పాలైన మాజీ ఎమ్మెల్యే రోహిత్ రెడ్డి ఓటమిని జీర్ణించుకోక ఉన్మాదంతో ఊగిపోతున్నారని హెచ్చరిం చారు. కౌంటింగ్ సెంటర్ వద్ద విధులలో ఉన్న పోలీసు అధికారుల మీద దాడి చేసి తప్పించుకొని పారిపోయి పరారీలో ఉన్న రోహిత్ రెడ్డి ఏమిటో ప్రజలు గమనిస్తారని చెప్పారు.బహిరంగంగా దాడి చేసి ఎలాంటి తప్పు చేయ లేదని సమర్థించుకోవడం సిగ్గుచేటు అని గుర్తు చేశారు. ఇది రోహిత్ రెడ్డి రౌడీయిజానకి నిదర్శనం అన్నారు. ఎలాంటి నేరం చేయకపోతే చట్టం ముందుకు వచ్చి సమాధానం చెప్పలని డిమాండ్ చేశారు. చట్టాన్ని కాపాడే పోలీసుల మీదే దాడి చేసిన మాజీ ఎమ్మెల్యే రోహిత్ రెడ్డి పైన చట్టరీత్య కఠినమైన చర్యలు తీసుకోవాలని తాండూరు ప్రజలు కోరుకుం టున్నారన్నారని చెప్పారు.అదే విధంగా చేసిన తప్పును కప్పిపుచ్చకోవాడనికి అధికార పార్టీపై నిందలు మోపడం అనేది నీ పిరికితన నీ దొంగ పనులకు నిదర్శనం అన్నారు.తాగిన మైకంలో ఉన్న వారిని రెచ్చగొట్టి శాంతి భద్రతలకు భంగం కలిగించిన నీపై కేసులు కాకపోతే మరేం అవుతాయని ప్రశ్నించారు. ఎంత తప్పించుకు తిరిగిన చట్టం తనపని తాను చేసుకుం టుందని ఎలాంటి రాజకీయ ప్రమేయం లేదని గుర్తు చేశారు. ఈకార్యక్రమంలో పలువురు ప్రజాప్రతినిధులు ఉన్నారు.

# బీసీ ముస్లిం మహిళకు చేజారిన మున్సిపల్ చైర్మన్ పదవి

**బీఆర్ఎస్ అభ్యర్థి సమీనా బేగం తాహర్ అలీకి తక్కువైన మద్దతు**

**పరిగి, ఫిబ్రవరి 16 (ప్రజాజ్యోతి) :** మున్సిపల్ చైర్మన్ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థిగా నిలిచిన13 వ వార్డు కౌన్సిలర్ సమీనా బేగం తాహర్ అలీకి అవసరమైన మద్దతు రాకపోవడంతో చైర్మన్ పదవి చేజారిన ఘటన రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది. బీఆర్ఎస్ తరఫున పోటీ చేసిన సమీనా బేగం మీర్ తాహర్ అలీకి మొత్తం 8 మంది కౌన్సిలర్లు తమ మద్దతు ప్రకటించినప్పటికీ, ఇండిపెండెంట్ సభ్యులు, అలాగే ఇతర అభ్యర్థులు మద్దతు ఇవ్వకపోవడంతో ఆమెకు విజయం దూరమైంది. బీసీ ముస్లిం మహిళగా చైర్మన్ పదవికి అర్హురాలైన సమీనా బేగం తాహర్ అలీకి ఇతర బీసీ ముస్లిం సభ్యుల మద్దతు లభిస్తుందని పార్టీ వర్గాలు భావించాయి. అయితే ఆశించిన విధంగా మద్దతు రాకపోవడం పట్ల బీఆర్ఎస్ కౌన్సిలర్లు నిరాశ వ్యక్తం చేశారు. తమ వర్గానికి చెందిన మహిళా అభ్యర్థికి మద్దతు తెలపాల్సిన సమయంలో కొంతమంది సభ్యులు సహకరించకపోవడం బాధాకరమని వారు తెలిపారు. చైర్మన్ పదవికి గట్టి పోటీ నెలకొన్న నేపథ్యంలో రాజకీయ సమీకరణాలు కీలకంగా మారాయి. చివరి వరకు మద్దతు కోసం చర్చలు జరిపినా, అవసరమైన సంఖ్యా బలం సమకూరకపోవడంతో సమీనా బేగం తాహర్ అలీకి చైర్మన్ పదవి వరించలేదు. ఈ పరిణామం స్థానిక రాజకీయాల్లో భవిష్యత్ వ్యూహాలపై ప్రభావం చూపే అవకాశం ఉందని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.

# వైస్ చైర్మన్ పదవికి హామీ ఇచ్చి మాట తప్పారు : అక్కమ్మ



**పరిగి, ఫిబ్రవరి 16 (ప్రజాజ్యోతి) :** పరిగి మున్సిపల్ ఎన్నికల అనంతరం రాజకీయ సమీకరణాలు వేగంగా మారాయి. మున్సిపాలిటీలోని మొత్తం 18 వార్డులకు స్పష్టమైన మెజార్టీ ఏ ఒక్క పార్టీకి రాకపోవడంతో ఉత్కంఠ నెలకొంది. ఎన్నికల ఫలితాల్లో బీఆర్ఎస్ పార్టీకి 8 మంది కౌన్సిలర్లు, కాంగ్రెస్ పార్టీకి 8 కౌన్సిలర్లు గెలుపొందగా, ఇద్దరు ఇండిపెండెంట్ అభ్యర్థులు విజయం సాధించారు. ఈ నేపథ్యంలో చైర్మన్ పదవిపై తీవ్ర ఉత్కంఠ నెలకొంది. ఫిబ్రవరి 16న జరిగిన మున్సిపల్ పాలక మండలి ప్రమాణ స్వీకార కార్యక్రమంలో చైర్మన్ ఎన్నిక ప్రక్రియ చేపట్టారు.

**పోలీస్ స్టేషన్ ముందు నిరసన**

ముందుగా బీఆర్ఎస్ సభ్యులు 13వ వార్డు కౌన్సిలర్ సమీనా బేగంను తమ చైర్మన్ అభ్యర్థిగా ప్రతిపాదించారు. అయితే కీలక సమయంలో కౌన్సిలర్ అక్కమ్మ బీఆర్ఎస్‌కు మద్దతు తెలపకుండా కాంగ్రెస్ వర్గాల వైపు మొగ్గు చూపడంతో కాంగ్రెస్ కౌన్సిలర్లు, ఇండిపెండెంట్ కౌన్సిలర్ ముడావత్ హనుమంతు మద్దతుతో తమ అభ్యర్థి కడుముల రజితను మున్సిపల్ చైర్మన్‌గా ఎన్నుకున్నారు. అలాగే ఇండిపెండెంట్ అభ్యర్థి ముడావత్ హనుమంతును వైస్ చైర్మన్‌గా ఎంపిక చేశారు. ఈ పరిణామంతో పరిగి మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ ఆధీనంలోకి వెళ్లింది. ఇదిలా ఉండగా, తనకు వైస్ చైర్మన్ పదవి ఇస్తామని హామీ ఇచ్చి మాట మార్చారని ఆరోపిస్తూ కౌన్సిలర్ అక్కమ్మ నిరసనకు దిగారు. స్థానిక ఎమ్మెల్యే తనకు రాతపూర్వక హామీ ఇచ్చినప్పటికీ పదవి ఇవ్వలేదని ఆమె ఆరోపించారు. ఈ సందర్భంగా ఆమె పోలీస్ స్టేషన్ సమీపంలో తమ కుమారులు అలాగే నస్కల్ గ్రామస్థులతో కలిసి ధర్నా నిర్వహించారు. పోలీసులు ఆమెను అదుపు చేయడానికి ప్రయత్నించగా, ఆమె కుటుంబ సభ్యులు కూడా అక్కడికి చేరుకుని నిరసన వ్యక్తం చేశారు. మొత్తంగా పరిగి మున్సిపాలిటీలో చోటుచేసుకున్న ఈ రాజకీయ పరిణామాలు స్థానికంగా చర్చనీయాంశంగా మారాయి.




# తాండూరు మున్సిపల్ చైర్ పర్సన్, వైస్ చైర్మన్ ఎన్నిక ఏకగ్రీవం

- కౌన్సిలర్‌గా ప్రమాణస్వీకారం చేసిన పలువురు సభ్యులు
- చైర్మన్ ఎన్నికను బహిష్కరించిన బిఆర్ఎస్ కౌన్సిలర్లు
- మున్సిపల్ చైర్పర్సన్‌గా పట్లోళ్ళ నీరజ బాల్ రెడ్డి.
- వైస్ చైర్మన్‌గా అబ్దుల్ రజాక్





**తాండూరు ఫిబ్రవరి 16 ప్రజాజ్యోతి :** తాండూరు పురపాలక సంఘం పాలక వర్గం చైర్ పర్సన్‌గా పట్లోళ్ళ నీరజ బాల్ రెడ్డిని సభ్యులందరు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అలాగే వైస్ చైర్మన్‌గా అబ్దుల్ రజాక్ ను కూడ ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కాంగ్రెస్ పార్టీ అధిష్టానం సూచన మేరకు అందరు కౌన్సిలర్ల ఆమోదంతో ఏ విధమైన అలజడి లేకుండా ప్రశాంతంగా మున్సిపల్ చైర్ పర్సన్‌గా పట్లోళ్ళ నీరజ బాల్ రెడ్డి, వైస్ చైర్మన్ అబ్దుల్ రజాక్‌ల ఎన్నిక ఏకగ్రీవం అవ్వడంతో చైర్మన్, వైస్ చైర్మన్ కాంగ్రెస్ పార్టీ కైవసం చేసుకుందని అధికారికంగా ప్రకటించారు. అంతకు ముందు పలువురు సభ్యులు కౌన్సిలర్‌గా ప్రమాణ స్వీకారం చేసిన అనంతరం చైర్ పర్సన్, వైస్ చైర్మన్ ఎన్నికల ప్రక్రియలో మేము పాల్గొనమని బిఆర్ఎస్ పార్టీ కౌన్సిలర్లు బాయ్ కాట్ చేసి సమావేశం హాల్ నుంచి బయటికి వెళ్లిపోయారు. ఎన్నిక ప్రక్రియ పుడితేనా అనంతరం తాండూర్ ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి,చైర్ పర్సన్, వైస్ చైర్మన్, కౌన్సిలర్ లకు అభినందనలు తెలిపి శుభాకాంక్షలు చెప్పారు. ఈ సందర్భంగా ఏర్పడిన మీడియా సమావేశంలో ఎమ్మెల్యేమ మాట్లాడుతూ తాండూర్ మున్సిపల్ అభివృద్ధి కోసం రాజకీయాలకు అతీతంగా చైర్మన్, వైస్ చైర్మన్, కౌన్సిలర్ లు అందరూ సమన్వ యంతో పని చేసి పట్టణ అభివృద్ధికి సమిష్టిగా కృషి చేయాలని సూచించారు. ఎన్నికల సమయంలో మాత్రమే రాజకీయాలు అనంతరం రాజకీయాలను పక్కనపెట్టి ప్రజలకు ఇచ్చిన మాట ప్రకారం అభివృద్ధి పనులకు ప్రాధాన్యత ఇస్తామని చెప్పారు. రాజకీయ కుట్రలు చేస్తూ అభివృద్ధికి ఆటంకాలు కలిగిస్తే ఊరుకునేది లేదని హెచ్చరించారు. ఎన్నటి కూడా రాజకీయ పార్టీలను అప్పటికి ఎజెండాలోకి లాగలేదని చెప్పారు. ఈ కార్యక్రమంలో పలువురు కాంగ్రెస్ కౌన్సిలర్లు, డిఆర్ఓ మంగి లాల్, మున్సిపల్ కమిషనర్ మధుసూదన్ రెడ్డి, తదితరులు ఉన్నారు.

# పూరీ జగనాథ్ స్వామిని దర్శించుకున్న చిర్రా రవీందర్ యాదవ్

- శేరిలింగంపల్లిలోని అన్ని డివిజన్‌లల్లో భారాసదే విజయం
- వచ్చే ఎన్నికల్లో గులాబీ జెండాను ఎగరవేస్తాం
- శేరిలింగంపల్లి ఉద్యమకారుడు, భారాస సీనియర్ నేత చిర్రా రవీందర్ యాదవ్ వెల్లడి



**శేరిలింగంపల్లి,ఫిబ్రవరి 16 (ప్రజాజ్యోతి) :** దేశంలోనే అత్యంత పవిత్ర పుణ్యక్షేత్రాలలో ఒకటైన పూరీ జగన్నాధుడి ఆలయాన్ని తెలంగాణ ఉద్యమకారుడు, శేరిలింగంపల్లి భారాస పార్టీ సీనియర్ నేత చిర్రా రవీందర్ యాదవ్ దర్శించుకున్నారు. పూరీ జగన్నాథ స్వామిని దర్శించుకుని, ముక్కోటి పర్వదినాన ప్రత్యేక పూజలు చేశారు. తెలంగాణ జాతి పితగా గౌరవించే మా ఆరాధ్య నాయకులు, తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావుకి పూరీ జగన్నాథ స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించానని స్పష్టం చేశారు. ఒడిశాలోని పూరీ ఆలయంలో తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు జన్మదినం సందర్భంగా ముందస్తుగా పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా భారాస అధి నేత కేసీఆర్ కు ఎల్లప్పుడూ సంపూర్ణ ఆరోగ్యం, సమృద్ధి, ఆనందం, శ్రేయస్సు కలగాలని హృదయపూర్వకంగా ప్రార్థించాను అని వెల్లడించారు. కేసీఆర్ మళ్లీ అధికారంలోకి వచ్చి, తెలంగాణ రాష్ట్రాన్ని మరింత అభివృద్ధి చేసి ప్రజల ఆశయాలను సాకారం చేయాలని ఆ జగన్నాథ స్వామిని వేడుకున్నాను అని చిర్రా రవీందర్ యాదవ్ పేర్కొన్నారు. శేరిలిం గంపల్లి నియోజకవర్గ ప్రజల జీవితాల్లో కష్టాలను పారద్రోలాలని, సుఖ సంతోషాలతో జీవించాలని వేడుకున్నట్లుగా స్పష్టం చేశారు.రానున్న అన్ని ఎన్నికల్లో భారాస సంపూర్ణ మెజార్టీతో విజయం సాధించాలని ప్రార్థించారు. కేసీఆర్ నాయకత్వంలో, వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మార్గదర్శకంలో వచ్చే జీహెచ్ఎంసీ ఎన్నికల్లో అన్ని డివిజన్ లల్లో గులాబీ జెండాను ఎగరవేయనున్నట్లుగా చిర్రా రవీందర్ యాదవ్ ధీమా వ్యక్తం చేశారు. ఇప్పటి నుంచే సరైన కార్యాచరణతో శేరిలింగంపల్లిలో ముందుకు సాగుతామని పేర్కొన్నారు.

# ఎంపీడీవో కార్యాలయంలో ప్రజావాణి

**బిఒక్క పిర్యాదు రాకపోవడంతో విశేషం**



**మర్పల్లి ఫిబ్రవరి 15 ప్రజాజ్యోతి :** మండల కేంద్రంలో సోమవారం ఎంపీడీవో కార్యాలయంలో ప్రజావాణి కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు, ఇట్టి కార్యక్రమంలో ప్రజల నుండి ఎలాంటి పిర్యాదులు రాలేవని ప్రతి సోమవారం ప్రజావాణి ఉంటుంది కావున ప్రజలు సమస్యల పట్ల ఏమైనా ఉంటే ప్రజావాణి కార్యక్రమంలో పిర్యాదు చేయాలని చేయడం వల్ల మీ సమస్యను పరిష్కరిస్తామని పిర్యాదులు ఇవ్వడం వల్ల మీ యొక్క సమస్యలు పరిష్కరించడానికి ఒక మంచి అవకాశం ఉన్నాదని ఏపీఓ అంజి రెడ్డి అన్నారు. ఈ క్రమంలో cc మల్లయ్య, హౌసింగ్ ఏ ఈ మనోహర్, సీనియర్ అసిస్టెన్స్ మల్లికార్జున పాల్గొన్నారు.

# శివాలయంలో అన్న ప్రసాద వితరణ



**కాప్రా జవహర్ నగర్ ఫిబ్రవరి 16 ( ప్రజా జ్యోతి) :** జిహెచ్ఎంసి జవహర్ నగర్ ప్రధాన రహదారికి దగ్గరలో ఉన్న శివాలయంలో ప్రతి సంవత్సరం నిర్వహించే విధంగా అన్న ప్రసాద వితరణ శివాలయం కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించారు. జవహర్ నగర్ భక్తులు స్త్రీలు, పురుషులు అధిక సంఖ్యలో వచ్చి అన్న ప్రసాదాలను స్వీకరించారు. మాజీ సైనికులు శివాలయం కమిటీగా ఏర్పడి శివాలయం కు సంబంధించిన అన్ని కార్యక్రమాలను దిగ్విజయంగా నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమం నిర్వహణకు కొంతమంది భక్తులు వస్తు రూపంలో విరాళాలు ఇచ్చారు అని తెలిపారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు జి శ్రీనాథ్,ఉపాధ్యక్షులు కారింగుల వెంకటేష్ గౌడ్, కోశాధికారి సుబ్బారెడ్డి, బ్రహ్మయ్య, నారాయణ, శిల్పరిశెట్టి చంద్రారావు, రత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

# పరమశివుని ఆశీస్సులు అందరిపై ఉండాలి

**ఎల్బీనగర్ శాసనసభ్యులు దేవి రెడ్డి సుధీర్ రెడ్డి**



**ఎల్బీనగర్ ప్రజా జ్యోతి ప్రతినిధి :** మహా శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని ఎల్.బి.నగర్ శాసనసభ్యులు దేవిరెడ్డి సుధీర్ రెడ్డి బిఆర్ఎస్, సీనియర్ నాయకులు జక్కిడి రఘువీర్ రెడ్డి మన్సూరాబాద్ డివిజన్ మరియు లెక్చరర్స్ కాలనీ డివిజన్ పరిధిలోని పలు శివాలయాలలో నిర్వహించిన విశేష పూజా కార్యక్రమాలలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా సహారా ఎస్టేట్స్, జడ్జెస్ కాలనీ, వీరన్నగుట్ట ప్రాంతాల్లోని శివాలయాలను సందర్శించి, భక్తులతో కలిసి ప్రత్యేక అభిషేకాలు, అర్చనలు నిర్వహించారు. భక్తులకు మహా శివరాత్రి శుభాకాంక్షలు తెలియజేస్తూ, శివుని ఆశీస్సులు అందరికీ లభించాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో డివిజన్ మాజీ కార్పొరేటర్, డివిజన్ అధ్యక్షులు, మాజీ అధ్యక్షులు, సీనియర్ నాయకులు, వివిధ విభాగాల నాయకులు, నాయకురాళ్లు, కార్యకర్తలు, దేవాలయ కమిటీ మరియు, కాలనీ సంక్షేమ సంఘాల ప్రతినిధులు కాలనీ వాసులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# చెట్టుకు ఉరి వేసుకుని గుర్తు తెలియని వ్యక్తి మృతి



**అబ్దుల్లాపూర్ మెట్టు ఫిబ్రవరి 16 (ప్రజాజ్యోతి) :** చెట్టుకు ఉరి వేసుకుని ఓ వ్యక్తి మృతి చెందిన సంఘటన హయత్ నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. హయత్ నగర్ పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ పి.నాగరాజు గౌడ్ తెలిపిన వివరాల ప్రకారం తారామతి పేట్ ఓఆర్ఆర్ సర్వీస్ రోడ్డులోని బీరప్ప దేవాలయం సమీపంలో ఓ వ్యక్తి( సుమారు 40 నుండి 50 సంవత్సరాల మధ్య) చెట్టుకు ఉరి వేసుకొని మృతి చెందాడని 100 నెంబర్ కు కాల్ రావడంతో హెడ్ కానిస్టేబుల్ నరసయ్య తదితరులు ఘటన స్థలానికి మృతదేహాన్ని ఉస్మానియా ఆసుపత్రికి తరలించారు. మృతుడు చెట్టుకు ఉరి వేసుకొని మృతి చెంది సుమారు మూడు నాలుగు రోజులు అవుతున్నట్లుగా భావిస్తున్నామన్నారు. మృతుడు బ్లూ కలర్ టీ షర్ట్, బ్లాక్ కలర్ పెయింట్ ధరించి ఉన్నాడని, మృతుడికి సంబంధించిన వివరాలు ఎవరికైనా తెలిస్తే హయత్ నగర్ పోలీస్ స్టేషన్ ఫోన్ నెంబర్(8712662640)కు సమాచారం అందించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

# మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా : మంత్రి అడ్లూరి

(ప్రజాజ్యోతి) పెగడపెల్లి ఫిబ్రవరి 16

జగిత్యాల జిల్లా పెగడపల్లి మండల కేంద్రంలో సోమవారం రోజున భక్తి వాతావరణం నెలకొంది రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రివర్యులు అడ్లూరి



లక్ష్మణ్ కుమార్ స్వయంభూ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయాన్ని సందర్శించి స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు ఆలయ అర్చకులు మంత్రి కి వేద ఆశీర్వచనాలు అందించి తీర్థ ప్రసాదాలు అందజేశారు ముందుగా స్థానిక పోలీస్ స్టేషన్ ఆవరణలోని సర్కిల్ వద్ద ఏర్పాటు చేసిన శివుని విగ్రహాన్ని మంత్రి ఆవిష్కరించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహాశివరాత్రి పర్వదినం ఆధ్యాత్మిక చైతన్యాన్ని పెంపొందించే పవిత్రమైన రోజు అని పేర్కొన్నారు కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ బుర్ర రాములు గౌడ్ మరియు స్థానిక ప్రజాప్రతినిధులు అధికారులు భక్తులు పాల్గొన్నారు.

# భక్తుల హర్షధ్వనాల మధ్య శివపార్వతుల ఊరేగింపు

## ఆశీస్సులు పొందేందుకు తరలివచ్చిన భక్తులు

ఎండపల్లి,ఫిబ్రవరి 16, ప్రజా జ్యోతి,)

ఎండపల్లి మండలం పడకల్ గ్రామంలో శివ పార్వతుల ఊరేగింపు ఘనంగా ప్రారంభమైంది.మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని ఆదివారం వైభవంగా శివపార్వతుల కళ్యాణం జరిగిన విషయం విదితమే కాగా సోమవారం ప్రారంభమైన శివపార్వతుల ఊరేగింపు వేడుకలో గ్రామం మొత్తం ఆధ్యాత్మిక వాతావరణంతో కళకళలాడింది. ప్రత్యేకంగా అలంకరించిన శివపార్వతుల దర్శనానికి భక్తులు భారీగా తరలివచ్చారు. శివనామస్మరణల మధ్య ఊరేగింపు ఆధ్యాత్మిక ఉత్సాహాన్ని



నింపింది.ఊరేగింపు సందర్భంగా భక్తులు స్వామివారి దర్శనం కోసం భక్తిశ్రద్ధలతో ప్రార్థనలు చేశారు.శివపార్వతుల ప్రతిమలను,పుష్పాలతో అందంగా అలంకరించడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.ఆలయ కమిటీ చైర్మన్ అరిగెల కుమారస్వామి ఆధ్వర్యంలో నిర్వహించిన భక్తి కార్యక్రమాలు వేడుకకు మరింత శోభను చేకూర్చాయి. గ్రామ సర్పంచ్ బెద్దల ప్రవీణ్ గ్రామ పెద్దలు, యువత,మహిళలు సమానంగా పాల్గొని ఆధ్యాత్మిక ఐక్యతను చాటిచెప్పారు. భక్తుల హర్షధ్వానాల మధ్య ఊరేగింపు ముందుకు సాగింది.డీజే చప్పుళ్ళ మధ్య భక్తుల కోలాట నృత్యంతో స్వామివారిని ఘనంగా హనుమాన్ ఆలయ ప్రాంగణానికి తీసుకువెళ్లే ఏర్పాట్లు చేశారు.భక్తులు స్వామివారి ఆశీస్సులు పొందేందుకు పెద్ద సంఖ్యలో తరలి వచ్చారు.అనంతరం హనుమాన్ ఆలయం వద్ద భక్తులకు ప్రజలకు, అన్నసంతర్పణ కార్యక్రమం ఏర్పాటు చేశారు.

# గల్ఫ్ సేవాసమితి నూతన అధ్యక్షుడిగా జంగ రమేష్

బుగ్గారం, ఫిబ్రవరి 16 (ప్రజాజ్యోతి):

బుగ్గారం గల్ఫ్ సేవాసమితి నూతన అధ్యక్షుడిగా జంగ రమేష్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. స్థానికంగా నిర్వహించిన సమావేశంలో కమిటీ సభ్యులు ఈ నిర్ణయం తీసుకున్నారు. విదేశాల్లో ముఖ్యంగా గల్ఫ్ దేశాల్లో ఉపాధి పొందుతున్న కార్మికుల సంక్షేమం కోసం సమితి కృషి చేస్తుందని నూతన అధ్యక్షుడు తెలిపారు. గల్ఫ్ దేశాల్లో పనిచేస్తున్న కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి



పరిష్కారం సాధించేందుకు కమిటీ ప్రత్యేక చర్యలు చేపడుతుందని పేర్కొన్నారు. అవసరమైన సందర్భాల్లో ఆర్థిక సహాయం, చట్టప రమైన మార్గదర్శకత్వం, అత్యవసర పరిస్థితుల్లో సహాయక చర్యలు అందించేందుకు ప్రత్యేక బృందం ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. ఉపాధ్యక్షులుగా జక్కుల సురేష్, సుంకం గంగారెడ్డి, కోశాధికారిగా నగునూరి సత్తయ్య, సభ్యులుగా సాన మల్లేశం ఎన్నికయ్యారు. ప్రధాన కార్యదర్శులుగా ఎండి అజ్జు, జక్కుల అమరేందర్ బాధ్యతలు స్వీకరించగా, కార్యదర్శులుగా పోగుల అంజయ్య, సిరిమల్లె శ్రీనివాస్, నగునూరి జగన్, సిరిమల్లె సురేష్, కొడిమ్యాల తిరుపతి, ఏలేశ్వరం నందయ్య, పోగుల రాజేష్, విలాసాగరం ప్రశాంత్, ఎడ్ల శేఖర్‌లను ఎన్నుకున్నారు. ఈ కమిటీ గత ఆరు సంవత్సరాలుగా కొనసాగుతూ వస్తోందని, ప్రతి రెండు సంవత్సరాలకు ఒకసారి ఎన్నికలు నిర్వహించి కొత్త కమిటీని ఏర్పాటు చేయడం జరుగుతుందని గ్రూప్ వ్యవస్థాపకుడు బత్తిని మహేష్ తెలిపారు. గల్ఫ్ కార్మికుల సంక్షేమమే సమితి ప్రధాన లక్ష్యమని, సభ్యులందరూ ఐక్యంగా పనిచేయాలని కోరారు.

# జన్మదినం సందర్భంగా ఆలయంలో బోరు మరమ్మతులు

రాయికల్ ఫిబ్రవరి 16 (ప్రజా జ్యోతి)

రాయికల్ కు చెందిన జంగం రూపేష్ జన్మదినం సందర్భంగా జంగం నరేష్–లహరి దంపతులు సేవా కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. శివాలయం సమీపంలోని బద్ది పోచమ్మ ఆలయంలో పాడైన బోరును



మరమ్మతులు చేయించి తిరిగి ప్రారంభించారు. ఆలయానికి వచ్చే భక్తులకు తాగునీటి సౌకర్యం కల్పించాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించి నట్లు వారు తెలిపారు.ఈ సందర్భంగా గ్రామ పెద్దలు భక్తులు జంగం నరేష్–లహరి దంపతులను అభినందించారు.ఈ సందర్భంగా మన శివాలయం నిర్వాహకులు ఎనుగందుల రమేష్ మాట్లాడుతూ జన్మదినాన్ని సేవా కార్యక్రమంగా నిర్వహించడం ఆదర్శప్రా యమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో సింగని సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# కోరుట్ల మున్సిపల్ వైస్ చైర్మన్‌గా షాహిదుల్ ఆహద్

## మైనార్టీకి గౌరవం కల్పించిన కాంగ్రెస్ పార్టీ చరిత్రాత్మక నిర్ణయం

కోరుట్ల,ఫిబ్రవరి 16 ప్రజాజ్యోతి

కోరుట్ల మున్సిపాలిటీలో రాజకీయ చరిత్రలో మరో కీలక అధ్యాయం చేరింది. మున్సిపల్ వైస్





చైర్మన్ గా షాహిదుల్ ఆహద్ ఎన్నిక కావడం పట్టణ రాజకీయాల్లో విశేష ప్రాధాన్యత సంతరించుకుంది. ఎలక్షన్‌కు కేవలం రెండు నెలల ముందే రాజకీయాల్లోకి అడుగుపెట్టిన షాహిద్, అతి తక్కువ కాలంలోనే ప్రజల విశ్వాసాన్ని చూరగొని సంచలన విజయాన్ని నమోదు చేశారు.30వ వార్డ్ నుంచి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా ఘన విజయం సాధించిన షాహిద్, ప్రజా సమస్యలపై స్పష్టమైన దృక్పథం, సేవా భావంతో ముందుకు సాగడం వల్లే ఈ స్థాయికి చేరుకున్నారని స్థానికులు అభిప్రాయపడుతున్నారు. ఆయన విజయం యువతకే కాదు, రాజకీయాల్లోకి కొత్తగా వచ్చే వారికి స్ఫూర్తిదాయకంగా నిలిచింది. ముఖ్యంగా మైనార్టీ వర్గానికి వైస్ చైర్మన్ పీఠాన్ని అందించడం ద్వారా కాంగ్రెస్ పార్టీ సామాజిక న్యాయం, సమానత్వం పట్ల తన నిబద్ధతను మరోసారి చాటింది. మైనార్టీలకు రాజకీయంగా తగిన ప్రాతినిధ్యం కల్పించడమే లక్ష్యంగా ఈ నిర్ణయం తీసుకున్నట్లు కాంగ్రెస్ నాయకులు వెల్లడించారు.ఈ సందర్భంగా పట్టణవ్యాప్తంగా కాంగ్రెస్ శ్రేణుల్లో ఉత్సాహం వెల్లివిరిసింది. పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున శుభాకాంక్షలు తెలియజేస్తూ సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన మున్సిపల్ వైస్ చైర్మన్ షాహిద్ మాట్లాడుతూ ప్రజలు ఇచ్చిన బాధ్యతను నిజాయితీగా నిర్వర్తిస్తూ కోరుట్ల అభివృద్ధి కోసం కృషి చేస్తాను. అన్ని వర్గాలను కలుపుకుని ముందుకు సాగడమే నా లక్ష్యం అని ప్రజా జ్యోతి పత్రిక ద్వారా పేర్కొన్నారు.కోరుట్ల మున్సిపాలిటీలో ఈ పరిణామం కాంగ్రెస్‌కు బలమైన రాజకీయ బలం, మైనార్టీలకు నమ్మకమైన ప్రతినిధ్యంగా నిలవనుందని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.

# గుడికోట లో రథోత్సవం

రాయికల్ ఫిబ్రవరి 16 (ప్రజా జ్యోతి)

మహాశివరాత్రి ఉత్సవాల్లో భాగంగా సోమవారం ఆఖరి ఘట్టమైన శివపార్వతుల రథోత్సవం కనుల పండుగ సాగింది. ఆదివారం ఆలయ కమిటీ మరియు ప్రధాన అర్చకులు మంగోలి సతీష్ శర్మ ఆధ్వర్యంలో అర్చకులు మునుగోటి రమేష్ శర్మ శివపార్వతుల కళ్యాణం, అభిషేకం మరియు స్వామివారికి బిల్వార్చన తో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం



విద్యార్థులచే సంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. సోమవారం రోజున స్వామి వారి దర్శనం,రథోత్సవం డప్పు చప్పుల్లు మరియు మంగళవారం వాయిద్యాలు మధ్యన కన్నుల పండుగ సాగింది. అనంతరం భక్తులకు అన్నప్రసాద వితరణ ఆలయ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షుడు మచ్చ శ్రీధర్, ప్రధాన కార్యదర్శి మంతెన మహేందర్, కోశాధికారి సాంబారు శ్రీనివాస్ లతోపాటు ఆలయ కమిటీ సభ్యులు ప్రజాప్రతినిధులు నాయకులు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# మండలం లో మళ్ళీ దొంగల భయం

(ప్రజాజ్యోతి గొల్లపెల్లి ఫిబ్రవరి 16)

గొల్లపల్లి మండలం గుంజపడుగు గ్రామంలో గుర్తుతెలియని దొంగలు ఇంట్లోని బంగారం దొంగలించారు

గుంజపడుగు గ్రామానికి చెందిన చుక్క మమత సోమవారం రోజున 16.02.2026 న ఉదయం అందాద 10 గంటలకు పెంబట్ల దుబ్బ రాజేశ్వర స్వామి దేవాలయంకు వెళ్లగా ఎవరో గుర్తుతెలియని వ్యక్తులు ఇంటి బయట ప్యాంట్ జేబులో ఉన్న తాళం చెవిని తీసుకొని ఇంటి తలుపులు తెరిచి ఇంట్లో ఉన్న స్క్రూ డ్రైవర్ సహాయంతో బీరువా తలుపులు తెరిచి అందులో గల 4-5% తులాల బంగారాన్ని దొంగలించారు ఫిర్యాది చుక్క మమత ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసిన గొల్లపల్లి ఎస్ఐ ఎం. కృష్ణ సాగర్ రెడ్డి



# జేఎన్టీయూ కళాశాల ఆధ్వర్యంలో ఎన్ఎస్ఎస్ స్పెషల్ క్యాంపు ప్రారంభం

కొడిమ్యాల,ఫిబ్రవరి 16,(ప్రజాజ్యోతి):

మండలంలోని నాచుపల్లి గ్రామంలో జేఎన్టీయూ కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్ వన్ ఆధ్వర్యంలో వారం రోజుల స్పెషల్ క్యాంపు ప్రారంభమైంది.ఈ కార్యక్రమంలో భాగంగా గ్రామంలో కాలేజి బృందం పర్యటించారు.మొదటి రోజు కార్యక్రమానికి కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డా. కె. శ్రీనివాస్ ముఖ్య అతిథిగా పాల్గొని




గ్రామీణ అభివృద్ధి కార్యక్రమాల ప్రాముఖ్యతను వివరించారు. డిజిటల్ మోసాలపై అవగాహన కల్పించారు.కార్యక్రమంలో సర్పంచ్ బొడ్డెల్లి నాగమణి,ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ ప్రవీణ్ కుమార్,ఉప సర్పంచ్ మమత,బొడ్డెల్లి భరత్,వార్డు సభ్యులు,ఎన్ఎస్ఎస్ విద్యార్థులు పాల్గొన్నారు.

# బల్దియాపై ఎగిరిన కాషాయం జెండా

- మేయర్‌గా కొలగాని శ్రీనివాస్
- డిప్యూటీ మేయర్ గా సునీల్ రావు
- మేయర్ గా సామాన్య కార్యకర్తకు దక్కిన గౌరవం

కరీంనగర్ బ్యూరో, ఫిబ్రవరి 17( ప్రజాజ్యోతి )

కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్‌లో మేయర్ పదవి సామాన్య కార్యకర్తకు దక్కింది. బీజేపీ పక్షాన 2వ డివిజన్ కార్పొరేటర్ కొలగాని శ్రీనివాస్ మేయర్‌గా ఎన్నికయ్యారు. డిప్యూటీ మేయర్‌గా మాజీ మేయర్ సునీల్ రావు ఎంపికయ్యారు. పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రామచంద్రరావు అధికారికంగా వారి పేర్లను ఖరారు చేశారు.



ఓటింగ్ ఫలితాలు

మేయర్ ఎన్నికలో కొలగాని శ్రీనివాస్‌కు 34 ఓట్లు లభించగా, కాంగ్రెస్ ప్రతిపాదించిన ఆకుల నర్మదకు 22 ఓట్లు మాత్రమే వచ్చాయి. కాంగ్రెస్ కార్పొరేటర్లు అనూహ్యంగా ఆకుల నర్మద పేరును ప్రతిపాదించగా, మజ్లిస్ మరియు ఏఐఎఫ్‌బీ సభ్యులు మద్దతు ఇచ్చారు. బీఆర్ఎస్ కార్పొరేటర్లు సభలో ఉన్నప్పటికీ తటస్థంగా వ్యవహరించారు . డిప్యూటీ మేయర్ పదవికి సునీల్ రావుకు మెజారిటీ లభించగా, కాంగ్రెస్–మజ్లిస్ అభ్యర్థి హీనా అఫ్రీన్‌కు 22 ఓట్లు మాత్రమే వచ్చాయి.

బీజేపీ సమావేశం – ఏకగ్రీవ ఆమోదం

నగరంలోని వి.కన్వెన్షన్ హాల్‌లో బీజేపీ కార్పొరేటర్ల సమావేశం జరిగింది. కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ సమక్షంలో పార్టీ హైకమాండ్ నిర్ణయాన్ని జిల్లా ఇన్‌చార్జి డాక్టర్ గంగిడి మనోహర్ రెడ్డి వెల్లడించారు.39వ డివిజన్ కార్పొరేటర్ మాసం గణేశ్ కొలగాని శ్రీనివాస్ పేరును ప్రతిపాదించారు. 62వ డివిజన్ కార్పొరేటర్ పెద్దపల్లి శ్రీలేఖ బలపర్చారు.డిప్యూటీ మేయర్‌గా సునీల్ రావు పేరును సోమిడి వేణు ప్రసాద్ ప్రతిపాదించగా, బండారి వేణు మద్దతు తెలిపారు.అన్ని బీజేపీ కార్పొరేటర్లు చప్పట్లతో ఏకగ్రీవంగా ఆమోదించారు.



సామాన్య కార్యకర్త నుంచి మేయర్ దాకా కొలగాని ప్రస్థానం

37 ఏళ్ల కొలగాని శ్రీనివాస్ రాజకీయ ప్రస్థానం ఏబీవీపీతో ప్రారంభమైంది. విద్యార్థి దశలోనే అఖిల భారతీయ విద్యార్థి పరిషత్‌లో పనిచేసి, యువజన సమస్యలపై పోరాడారు. ఆపై భారతీయ జనతా యువ మోర్చాలో చురుకుగా పాల్గొన్నారు. సామాజిక సేవలోనూ ముందుంటూ,15 సార్లు రక్తదానం చేశారు.కరోనా కాలంలో సేవలకు 'రక్షక్ అవార్డు'ను అందుకున్నారు.ఎన్ఎస్ఎస్ ఉత్తమ వాలంటీర్ అవార్డు (కాకతీయ విశ్వవిద్యాలయం)

2014–2019: బీజేపీ మండల ప్రధాన కార్యదర్శిగా,

2020–2025: కరీంనగర్ మున్సిపల్ కార్పొరేటర్ గా గెలిచారు. ఈ ఎన్నికల్లో 2 వ డివిజన్ నుండి పోటీ చేసి రెండవ సారి కార్పొరేటర్ గా ఎన్నికయ్యారు.

నాయకత్వానికి కృతజ్ఞతలు తెలిపిన కొలగాని ప్రధాని నరేంద్ర మోదీ, కేంద్ర మంత్రి బండి సంజయ్ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్.రామచంద్రరావు లకు కృతజ్ఞతలు తెలిపారు. బండి సంజయ్ అభినందనలు కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్, కొలగాని ఎంపికపై సంతోషం వ్యక్తం చేశారు. రాష్ట్ర నాయకత్వం అందించిన సహకారం, లీగల్ సాయం ఎనలేనిదని పేర్కొన్నారు.




# రేవంత్ రెడ్డి కుట్రలన్నీ భగ్నం చేశాం

## గ్యారంటీలు అమలు చేసేదాకా పోరాటం చేస్తాం

## సీఎం రేవంత్‌పై కేంద్ర మంత్రి బండి సంజయ్ ఫైర్

కరీంనగర్ బ్యూరో, ఫిబ్రవరి 16( ప్రజాజ్యోతి )

బండి సంజయ్ కరీంనగర్ వేదికగా కాంగ్రెస్, బీఆర్ఎస్, ఎంఐఎం పార్టీలపై తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు. సోమవారం మున్సిపల్ కార్పొరేషన్ మేయర్, డిప్యూటీ మేయర్ ఎన్నికల అనంతరం మీడియాతో మాట్లాడుతూ సీఎం రేవంత్ రెడ్డి తో సహా ప్రతిపక్షాలపై నిప్పులు చెరిగారు. బీజేపీకి మెజారిటీ సీట్లు వచ్చినప్పటికీ మేయర్ పదవి దక్కకుండా చేయాలని కుట్రలు జరిగాయని ఆరోపించారు. కాంగ్రెస్ (14), బీఆర్ఎస్ (9), ఎంఐఎం (3) సీట్లు కలిపినా మ్యాజిక్ ఫిగర్ దాటలేదని, అయినప్పటికీ బీజేపీని అడ్డుకునే ప్రయత్నాలు జరిగాయని పేర్కొన్నారు. "బీజేపీ సైనికుల పోరాట పటిమ ముందు అన్ని కుట్రలు పటాపంచలయ్యాయి" అని వ్యాఖ్యానించారు.నూతనంగా ఎన్నికైన మేయర్ కొలగాని శ్రీనివాస్, డిప్యూటీ మేయర్ సునీల్ రావుకు అభినందనలు తెలిపారు. కరీంనగర్ కార్పొరేషన్‌పై కాషాయ జెండా ఎగరేయాలన్న కార్యకర్తల కల నెరవేరిందని సంతోషం వ్యక్తం చేశారు.

"ఎన్నికల వరకే రాజకీయాలు... ఎన్నికల తర్వాత అభివృద్ధే మా లక్ష్యం" అని స్పష్టం చేశారు.

"6 గ్యారంటీల అమలు చేసేదాకా పోరాటం" కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన 6 గ్యారంటీల అమలు విషయంలో వెనక్కి తగ్గబోమని హెచ్చరించారు.



"గ్యారంటీలు అమలు చేసేదాకా పోరాటం కొనసాగుతుంది" అంటూ కాంగ్రెస్‌కు సవాల్ విసిరారు.

రాష్ట్ర రాజకీయాల్లో మార్పుకు కరీంనగర్ వేదిక తెలంగాణలో రాజకీయ మార్పులు కరీంనగర్ నుంచే ప్రారంభమవుతాయని పేర్కొన్నారు. బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రామచంద్రరావు సహా పార్టీ నాయకత్వానికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

కేంద్ర సహకారంతో అభివృద్ధి ప్రధాని నరేంద్ర మోదీ కేంద్ర హోంమంత్రి బండి సంజయ్ సహకారంతో కరీంనగర్‌కు అధిక నిధులు తెచ్చి అభివృద్ధి చేస్తామని వెల్లడించారు.ప్రజాస్వామ్య తీర్పును గౌరవిస్తూ, అవినీతి లేకుండా పాలన అందిస్తాం" అని హామీ ఇచ్చారు.

# కేటీ రామారావు సేన రాష్ట్ర కార్యదర్శిగా నా రెడ్డి రామకృష్ణారెడ్డి నియామకం

ముస్తాబాద్, ఫిబ్రవరి 16 ( ప్రజా జ్యోతి ):

ఇల్లంతకుంట మండలానికి చెందిన నా రెడ్డి రామకృష్ణారెడ్డిని కేటీ రామారావు సేన రాష్ట్ర కార్యదర్శిగా నియమించినట్లు రాష్ట్ర అధ్యక్షుడు మెంగని మనోహర్ తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా సేనను బలపరచే కార్యక్రమంలో భాగంగా ఈ నియామకం చేపట్టినట్లు పేర్కొన్నారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ ప్రజలను విస్మరిస్తున్న తీరును పూర్తిగా ప్రశ్నిస్తామని అన్నారు. అలాగే కేసీఆర్ పాలన తెలంగాణకు శ్రీరామరక్షలా నిలిచిందని, మళ్లీ తెలంగాణకు ముఖ్యమంత్రిగా కేసీఆర్ అయ్యే






వరకు సేన విశ్రాంతి తీసుకోదని స్పష్టం చేశారు. నూతన బాధ్యతలు స్వీకరించిన నా రెడ్డి రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ, తనపై నమ్మకంతో రాష్ట్ర కార్యదర్శి బాధ్యతలు అప్పగించిన మెంగని మనోహర్ కి కృతజ్ఞతలు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలు నెరవేర్చే వరకు ప్రభుత్వంపై పోరాటం కొనసాగిస్తామని తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా సేనను మరింత బలపర చేందుకు కృషి చేస్తానని ఆయన వెల్లడించారు.

# ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చొరవతో అభివృద్ధి

## ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం



చొప్పదండి, ఫిబ్రవరి 16 (ప్రజాజ్యోతి):

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సహకారంతో చొప్పదండి మున్సిపాలిటీని, నియోజకవర్గాన్ని ఆదర్శవంతంగా ఉండేటట్లు అభివృద్ధి చేస్తానని ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం అన్నారు. చొప్పదండి మున్సిపల్ చైర్ పర్సన్ గా ఎన్నికైన వడ్లూరి సరిత–శ్రీనివాస్, వైస్ చైర్ పర్సన్ పెరుమాండ్ల మానస – గంగయ్య గౌడ్ లను అభినందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఇటీవల చొప్పదండికి సీఎం రేవంత్ రెడ్డి వచ్చినప్పుడు పట్టణ సమస్యలు, నియోజకవర్గ సమస్యలపై వినతి పత్రం సమర్పించానని తెలిపారు. ముఖ్యమంత్రి సానుకూలంగా స్పందించారని, ఆయన సహకారంతో చొప్పదండిని ఆదర్శవంతమైన మున్సిపాలిటీగా రూపుదిద్దుతామని అన్నారు. నియోజకవర్గ సమస్యలపై కూడా స్పందించిన సీఎం తగినన్ని నిధులు మంజూరుకు హామీ ఇచ్చారని పేర్కొన్నారు. అందరి సహకారంతో నియోజకవర్గాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేస్తామన్నారు. నూతన మున్సిపల్ చైర్పర్సన్ గా ఎన్నికైన వడ్లూరిస్ సరిత శ్రీనివాస్ మాట్లాడుతూ మున్సిపాలిటీని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తానని చెప్పారు. ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం సహకారంతో అభివృద్ధి కార్యక్రమాలు చేపడతామని అన్నారు. అంతకుముందు నూతన కౌన్సిలర్లు అందరూ ప్రమాణ స్వీకారం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కోమటిరెడ్డి పద్మాకర్ రెడ్డి, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు ఇప్ప శ్రీనివాసరెడ్డి, జిల్లా కాంగ్రెస్ కిసాన్ సెల్ నాయకులు పురం రాజేశం, మాజీ ఎంపీపీలు భూమారెడ్డి, కృష్ణహరి, మాజీ ఎంపీటీసీ ముద్దం మల్లేశం గౌడ్, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు నిజానపురం చందు, కాంగ్రెస్ నాయకులు సుధాకర్ గౌడ్, మావురం రాములు, గుర్రం రమేష్ గౌడ్, మహేషుని మల్లేశం, చందు, కళ్యాణపు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# పార్టీ నిర్ణయాన్ని అంగీకరించాల్సిందే





**ఇల్లందు, ఫిబ్రవరి 16, ప్రజాజ్యోతి:** ఇల్లందు మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్ ఎంపిక విషయంలో పార్టీ నిర్ణయాన్ని ప్రతి ఒక్క కౌన్సిలర్ అంగీకరించాల్సిందేనని ఎమ్మెల్యే కోరం కనకయ్య కోరారు. సోమవారం స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కౌన్సిలర్లతో జరిగిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ నేడు అమావాస్య అయినప్పటికీ ఉదయం 11 గంటల నుండి 12 గంటల మధ్యలో కౌన్సిలర్ల ప్రమాణ స్వీకారం, చైర్మన్, వైస్ చైర్మన్ ఎన్నిక పూర్తిచేయడం జరుగుతుందన్నారు. మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్ ల పేర్లను పార్టీ షీల్డ్ కవర్ లో పంపించడం జరుగుతుందని, దానిని ఎన్నికల ప్రొసీడింగ్ అధికారికి అందజేయున్నట్లు తెలిపారు. ఎన్నికల ప్రొసీడింగ్ అధికారి ఆ షీల్డ్ కవర్లను ఓపెన్ చేసి చైర్మన్, వైస్ చైర్మన్ లను ప్రకటించనున్నట్లు పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ 19 మంది, ఇద్దరూ స్వతంత్ర అభ్యర్థులు ఉదయం 10:30 గంటలకు వరకు మున్సిపల్ కార్యాలయం వద్దకు చేరుకోవాలని సూచించారు. ఈ సమావేశంలో మార్కెట్ కమిటీ చైర్మన్ బానోత్ రాంబాబు, పట్టణ అధ్యక్షుడు దొడ్డ డానియల్, సీనియర్ నాయకులు మడుగు సాంబమూర్తి, భోళ్ల సూర్యం, మున్సిపల్ కౌన్సిలర్లు, నాయకులు, మాజీ ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ కౌన్సిలర్ల ప్రమాణస్వీకారం



**ఇల్లందు, ఫిబ్రవరి 16, ప్రజాజ్యోతి:** మున్సిపల్ ఎన్నికల్లో బిఆర్ఎస్ కౌన్సిలర్ గా ఎన్నికైన దండు సారయ్య, పింగళి అనూహ్య, పాబోలు స్వాతి లచే సోమవారం మున్సిపల్ కార్యాలయంలోని కౌన్సిల్ సమావేశ మందిరంలో ప్రొసిడింగ్ ఆఫీసర్, కొత్తగూడెం ఆర్డిఓ మధు ప్రమాణ స్వీకారం చేయించారు. ఇందులో 18వ వార్డు కౌన్సిలర్ పాబోలు స్వాతి రెండవసారి ఎన్నిక కాగా, 13, 19వ వార్డు కౌన్సిలర్లు దండు సారయ్య, పింగళి అనూహ్య మొదటి సారి ఎన్నికయ్యారు. ఉదయం 11:30 గంటల సమయంలో ప్రొసీడింగ్ అధికారి ప్రమాణస్వీకారం చేయించడం జరిగింది.

# ఇట్టబోయిన ఉప్పలమ్మ కుటుంబానికి ఆర్థిక సాయం



**ఇల్లందు, ఫిబ్రవరి 16, ప్రజాజ్యోతి:** మున్సిపల్ పరిధిలోని 13వ వార్డు ఆర్ అండ్ ఆర్ కాలనీకి చెందిన ఇట్టబోయిన ఉప్పలమ్మ మృతి చెందగా సోమవారం 13వ వార్డు కౌన్సిలర్, శివశక్తి దండు సారయ్య (సారిక చౌదరి) మృతురాలు కుటుంబానికి రూ. 11 వేల ఆర్థిక సాయం చేశారు. 13వ వార్డుతో పాటు ఇల్లందు, జనగాం పట్టణాల్లో ఎవరికి ఎలాంటి కష్టం వచ్చిన తన దృష్టికి వస్తే తప్పనిసరిగా వారికి సాయం చేయడం జరుగుతుందని స్పష్టం చేశారు. ప్రజల కష్టసుఖాల్లో పాలుపంచుకోవడం వల్లనే 13వ వార్డు ప్రజలు మున్సిపల్ ఎన్నికల్లో తనకు ఓట్లు వేసి కౌన్సిలర్ గా గెలిపించడం జరిగిందన్నారు. ఎవరికైనా ఆరోగ్య, ఆర్థిక, సమస్యలు, పేదల ఇండ్లలో మృతి చెందితే భవిష్యత్తులో వారికి తన వంతు సాయం చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో 13వ వార్డు ప్రజలు పాల్గొన్నారు.

### కాంగ్రెస్ పార్టీలో

# చేరిన స్వతంత్ర కౌన్సిలర్లు



**ఇల్లందు, ఫిబ్రవరి 16, ప్రజాజ్యోతి:** మున్సిపల్ 1, 22 వ వార్డు స్వతంత్ర కౌన్సిలర్లు షేక్ సైదుమియా, కొర్లపాటి శివ కిరణ్ లు సోమవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే ఎమ్మెల్యే కోరం కనకయ్య పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించారు. వార్డు ప్రజలు నమ్మకంతో ఓటు వేసి గెలిపించడం జరిగిందని, వారి నమ్మకాన్ని వమ్ము చేయకుండా ప్రజల సమస్యల పరిష్కారం కోసం నిరంతరం కృషి చేయాలని కోరారు. వార్డు కౌన్సిలర్లు నిత్యం ప్రజల మధ్యనే ఉండాలని వారికి ఎలాంటి ఆపద వచ్చిన అండగా ఉండాల్సిన బాధ్యత ఉందని తెలిపారు.

# కనుల పండుగగా స్వామి వారి కళ్యాణం





**కారేపల్లి, ఫిబ్రవరి 16, ప్రజా జ్యోతి:** సింగరేణి మండల పరిధిలోని గేట్ కారేపల్లి గ్రామంలో వేంచేసి ఉన్న శ్రీ ఉమా సమేత రామలింగేశ్వర స్వామి ఆలయంలో మహాశివరాత్రి పర్వదిన సందర్భంగా ఆదివారం రాత్రి స్వామివారి కళ్యాణం దేవాదాయ శాఖ,ఆలయ ధర్మకర్త ప ర్సాపట్టాభిరామారావు ఆధ్వర్యంలో ఎంతో కనుల పండుగ నిర్వహించారు. ముందుగా గేటు కారేపల్లి గ్రామంలో ఆంజనేయస్వామి దేవాలయ ప్రాంగణంలో స్వామివారిని, అమ్మవాలను పెళ్ళికొడుకు, పెళ్ళి కూతురులుగా తయారుచేసి పల్లకి సేవలో గ్రామం నుంచి శివాలయం వరకు ఊరేగింపుగా తీసుకొచ్చారు. అనంతరం రాత్రి సమయంలో కళ్యాణం ఘనంగా నిర్వహించారు. ఈ కళ్యాణం పరస పవన్ కుమార్ కావ్య,పరస రఘు అనూష,లకావత్ బాసు నాయక్ రాధ,మాలోతు కిషన్ శారద, అమరగాని జనార్ధన్ రజని దంపతులు పీటలపై కూర్చొని కళ్యాణం నిర్వహించారు. ఈ కళ్యాణపు తంతు మొత్తం ఆలయ పూజారి వలివేటి సురేంద్ర శర్మ, ఉదయశర్మల ఆధ్వర్యంలో నిర్వహించారు. కళ్యాణ అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో వైరా ఎమ్మెల్యే మాలోతు రామదాసు నాయక్ సతీమణి లలిత, కూతురు చందన లు స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఎమ్మెల్యే దంపతుల వెంట రాష్ట్ర కాంగ్రెస్ నాయకురాలు పగడాల మంజుల గేట్ కారేపల్లి సర్పంచ్ పూసం ఎల్లయ్య, కారేపల్లి సర్పంచ్ మేదర టోని, పోలంపల్లి సర్పంచ్ ధారావత్ హేమలత, భాగ్యనగర్ సర్పంచ్ భానోత్ హీరలాల్, ఉసిరికాయ పల్లి సర్పంచ్ గుగులోతు లక్ష్మి, ప్రముఖ వ్యాపారవేత్త సురేంద్ర మనియార్, ఎమ్మెల్యే పి ఏ రవీందర్, ఆలయ సిబ్బంది పరసా సాయి, కృష్ణ,సాయిన్ని నరసింహారావు, నూకల నాగేశ్వరరావు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# కొత్తగూడెం మున్సిపల్ కార్పొరేషన్‌లో మేయర్, డిప్యూటీ మేయర్ ఏకగ్రీవ ఎన్నిక

## - మేయర్‌గా మూడ్ గణేష్ - డిప్యూటీ మేయర్‌గా సిరిపురపు లలితా కుమారి ఎన్నిక









**పాల్వంచ, కొత్తగూడెం కలెక్టరేట్, కలెక్టరేట్ ఫిబ్రవరి 16,ప్రజా జ్యోతి** కొత్తగూడెం మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయంలో సోమవారం సర్వసభ్య సమావేశం నిర్వహించారు, మున్సిపల్ సాధారణ ఎన్నికల అనంతరం నూతనంగా ఎన్నికైన కార్పొరేటర్ల ప్రమాణ స్వీకారం, మేయర్, డిప్యూటీ మేయర్ ఎన్నికల కార్యక్రమం నియమావళి ప్రకారం నిర్వహించారు, ఈ సమావేశానికి జిల్లా అదనపు కలెక్టర్ డి. వేణుగోపాల్ అధ్యక్షత వహించి,ఎన్నికైన సభ్యులతో ప్రమాణ స్వీకారం చేయించారు. మొత్తం 60 డివిజన్లకు గాను ఎన్నికైన కార్పొరేటర్లు ప్రమాణ స్వీకారం చేశారు. సీపీఐ పార్టీకి చెందిన 22 మంది, కాంగ్రెస్ పార్టీకి చెందిన 22 మంది, బీజేపీకి చెందిన 1 మంది, సీపీఎం పార్టీకి చెందిన 1 మంది, స్వతంత్రంగా గెలుపొందిన 6 మంది సభ్యులు ప్రమాణ స్వీకారం చేశారు. బీఆర్ఎస్ పార్టీకి చెందిన 8 మంది కార్పొరేటర్లు గైర్హాజరయ్యారు. అనంతరం మేయర్, డిప్యూటీ మేయర్ ఎన్నికల ప్రక్రియ నిర్వహించారు, 20వ డివిజన్‌కు చెందిన సీపీఐ కార్పొరేటర్ మూడ్ గణేష్ మేయర్‌గా, 8వ డివిజన్‌కు చెందిన కాంగ్రెస్ కార్పొరేటర్ సిరిపురపు లలితా కుమారి డిప్యూటీ మేయర్‌గా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఎక్స్-అఫీషియో సభ్యులుగా సమావేశానికి హాజరైన స్థానిక శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు, ఖమ్మం పార్లమెంటు సభ్యులు రామసహాయం రఘురాం రెడ్డి తమ ఓటు హక్కును వినియోగించారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన మేయర్ మూడ్ గణేష్ మాట్లాడుతూ, కార్పొరేషన్ పరిధిలోని 60 డివిజన్లలో సమాన అభివృద్ధి సాధించేందుకు కట్టుబడి పనిచేస్తానని తెలిపారు. పట్టణంలోని మౌలిక సదుపాయాల అభివృద్ధి, పారిశుద్ధ్యం, తాగునీటి సరఫరా, రహదారుల అభివృద్ధి, ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత ఇస్తానని అన్నారు. ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టుకునే విధంగా పారదర్శక, బాధ్యతాయుత పాలన అందించేందుకు కృషి చేస్తానని తెలిపారు. ఎక్స్-అఫీషియో సభ్యులు నూతనంగా ఎన్నికైన మేయర్, డిప్యూటీ మేయర్,కార్పొరేటర్లందరికీ శుభాకాంక్షలు తెలియజేస్తూ, కార్పొరేషన్ అభివృద్ధి కోసం సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్, మున్సిపల్ ఎన్నికల సాధారణ పరిశీలకులు అమోయ్ కుమార్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందన ఐడీఓసి కార్యాలయం నుండి వెబ్‌కాస్టింగ్ ద్వారా ఎన్నికల ప్రక్రియను పర్యవేక్షించారు. ఎన్నికలు శాంతియుతంగా, పారదర్శకంగా నిర్వహించబడినట్లు అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ సుజాత, సంబంధిత శాఖల అధికారులు ,సిబ్బంది పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ల ప్రమాణ స్వీకారం వాయిదా

## - నేడు నిర్వహించనున్న ప్రమాణస్వీకారం - చైర్మన్, వైస్ చైర్మన్ ఎన్నిక కూడా






**ఇల్లందు, ఫిబ్రవరి 16, ప్రజాజ్యోతి:** రాష్ట్రవ్యాప్తంగా జరిగిన మున్సిపల్, కార్పొరేషన్ ఎన్నికల్లో గెలుపొందిన కౌన్సిలర్లు, కార్పొరేటర్ల ప్రమాణస్వీకారంతోపాటు చైర్మన్, వైస్ చైర్మన్, మేయర్, డిప్యూటీ మేయర్ ఎన్నికను ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు సోమవారం మున్సిపల్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో ప్రొసిడింగ్ అధికారి, కొత్తగూడెం ఆర్డిఓ మధు ప్రక్రియ చేపట్టారు. ముందుగా బిఆర్ఎస్ పార్టీకి చెందిన 13, 18, 19 వార్డుల కౌన్సిలర్లు దండు సారయ్య, పాబోలు స్వాతి, పింగళి అనూహ్య లచే ప్రమాణ స్వీకారం చేయించారు. అనంతరం ప్రొసిడింగ్ అధికారి, కొత్తగూడెం ఆర్డిఓ మాట్లాడుతూ ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ఇల్లందు మున్సిపల్ కౌన్సిలర్ల ప్రమాణస్వీకారంతోపాటు చైర్మన్, వైస్ చైర్మన్ ఎన్నిక నిర్వహించడం జరుగుతుందన్నారు. ఉదయం 11 గంటల నుండి 12:30 గంటల వరకు కౌన్సిలర్ల ప్రమాణస్వీకారం ఉంటుందని, మధ్యాహ్నం 12:30 గంటల నుండి 1:30 గంటల వరకు చైర్మన్, వైస్ చైర్మన్ ఎన్నిక నిర్వహించడం జరుగుతుందన్నారు. 24 మంది వార్డు కౌన్సిలర్ల గాను 13 మంది కౌన్సిలర్లు హాజరై కోరం పూర్తి అయితే చైర్మన్, వైస్ చైర్మన్ ఎన్నిక జరుపుతామని తెలిపారు. కోరం పూర్తి కానీ పక్షంలో మరుసటి రోజుకు వాయిదా వేయడం జరుగుతుందని, ఆరోజు కూడా కోరం పూర్తి కాకపోతే ఎన్నికల సంఘానికి నివేదికలు పంపడం జరుగుతుందని పేర్కొన్నారు. తదనంతరం ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు మరల ఎన్నిక నిర్వహించనున్నట్లు తెలిపారు. మొదటిరోజు కేవలం బిఆర్ఎస్ పార్టీ నుండి గెలుపొందిన ముగ్గురు కౌన్సిలర్లు మాత్రమే హాజరయ్యారని, వారిచే ప్రమాణస్వీకారం చేయించామన్నారు. అదేవిధంగా ఇల్లందు మున్సిపాలిటీలో కాంగ్రెస్ పార్టీ నుండి గెలుపొందిన 19 మంది, ఇద్దరు స్వతంత్ర కౌన్సిలర్లు ప్రమాణ స్వీకారానికి ఆలస్యం కావడం వల్ల నేడు మున్సిపల్ కార్యాలయంలోని సమావేశం మందిరంలో కౌన్సిలర్ల ప్రమాణస్వీకారంతోపాటు చైర్మన్, వైస్ చైర్మన్ ఎన్నిక చేపట్టనున్నామన్నారు. కౌన్సిలర్ సభ్యులు సకాలంలో హాజరుకావాలని ప్రొసీడింగ్ అధికారి, కొత్తగూడెం ఆర్డిఓ కోరారు.

# దాతలకు అభినందనలు: ప్రరస పట్టాభిరామారావు



**కారేపల్లి, ఫిబ్రవరి 16, ప్రజా జ్యోతి :** గుడి అంతర్నిర్మానం కొరకు దాత లు చేసిన సహాయ సహకారాలు మరువ లేనివని ఆలయ ధర్మకర్త పరసా పట్టాభిరామారావు అన్నారు. సింగరేణి మండల గేటుగారేపల్లి గ్రామం లో వేంచేసి ఉన్న శ్రీ ఉమా రామలింగేశ్వర స్వామి దేవాలయం ప్రాంగణంలో సోమవారం ఆయన మాట్లాడుతూ గేట్ కారేపల్లి శివాలయము ఎంతో పురాతనమైనది, రామలింగేశ్వర స్వామి భక్తులు కోరిన కోరికలు తీర్చే మహిమగల స్వామి, ఆయన మీద భక్తితో భక్తులు ఆలయ ప్రాంగణంలో కళ్యాణ మండపం నిర్మాణం కొరకు గోవింద్ రాల గ్రామానికి చెందిన బానూనాయక్ 2 లక్షలు రూపాయలను, ఆలయ ప్రాంగణంలో నాపరాళ్ల ఏర్పాటుకు మాలోతు కిషన్ లక్ష రూపాయలు, గుడి అంతరాలయంలో గ్రానైట్ రాళ్ల ఏర్పాటుకు జనార్ధన్, పరస సనత్ కుమార్ 40,000లు, ధ్వజ స్తంభం మెరుగుల కొరకు రేవూరి మానవ సీత (ఎన్నారై) వరంగల్ నివాసి 18,600 రూపాయలను వితరణ చేసినారు. వారు చేసిన వితరణతో దేవాలయ పరిసరాలను అంతరాలను ఎంతో సుందరంగా తయారు చేయడం జరిగింది. భక్తులు ఆకర్షితులై స్వామివారికి మెు క్కులు చెల్లించుకుంటున్నారని పేర్కొన్నారు. ఈ సందర్భంగా వితరణ చేసిన దాతలను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఈసం ఎల్లయ్య, పరస సనత్ కుమార్, ఆలయ పూజారి వలివేటి సురేందర్ శర్మ, గ్రామస్తులు సాయిని తిరుపతయ్య, సాయిని నరసింహారావు, నూకల నాగేశ్వరరావు, ఆలయ సిబ్బంది పర్స సాయి, కృష్ణ గ్రామస్తులు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# భక్తులతో కిటకిటలాడిన కోటిలింగేశ్వర స్వామి ఆలయం





**కారేపల్లి, ఫిబ్రవరి 16, ప్రజా జ్యోతి:** సింగరేణి మండలం పోలంపల్లి గ్రామపంచాయతీ పరిధిలో గల కోటిలింగేశ్వర స్వామి ఆలయంలో ఆదివారం మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. భక్తులు క్యూ లైన్ లో స్వామివారిని దర్శించుకుని వారి ముక్కులు చెల్లించుకున్నారు. శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని వైరా ఎమ్మెల్యే మాలోతు రాందాస్ నాయక్ సతీమణి లలిత, కూతురు చందన లు కోటిలింగేశ్వర స్వామి వారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. వారి వెంట ఎమ్మెల్యే పిఏ రవీందర్, రాష్ట్ర కాంగ్రెస్ నాయకురాలు పగడాల మంజుల, పోలంపల్లి సర్పంచ్ దారావతు హేమలత, కారేపల్లి సర్పంచ్ టోనీ,భాగ్యనగర్ తండా సర్పంచ్ భానోత్ హీరలాల్, ఉసిరికాయలపల్లి సర్పంచ్ గుగులోత్ లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

**పూర్తి బందోబస్తు నిర్వహించిన అధికారులు**

శివరాత్రి పర్వదినం మొదలుకొని మూడు రోజులపాటు అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించు కోటిలింగేశ్వర స్వామి వారి జాతరకు ఆలయ ధర్మకర్త ఆలేం వెంకటేశ్వర్లు, తన సిబ్బందితో భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా ఏర్పాట్లు చేయించారు. సింగరేణి సిఐ ఎన్ సాగర్, కారేపల్లి ఎస్సై బి. గోపి పర్యవేక్షణలో పోలీస్ సిబ్బంది భక్తులను వారు వచ్చు వాహనాలను క్రమ పద్ధతిలో రాకపోకలను నిర్వహించారు. ప్రత్యేక పార్కింగ్ స్థలాలను ఏర్పాటు చేయించారు. స్వామివారిని దర్శించుకునే టైంలో భక్తులకు ఇబ్బంది కలగకుండా క్షేమంగా క్యూ లో వెళ్లి దర్శించుకుని వచ్చే విధంగా ఏర్పాటు చేశారు. స్వామివారి దర్శనం కొరకు వచ్చే ముఖ్యుల కొరకు బందోబస్తు నిర్వహిస్తున్నారు. సింగరేణి మండల పంచాయతీ అధికారి ఎం. రవీంద్ర ప్రసాద్ ఆధ్వర్యంలో ఆలయ, జాతర ప్రాంగణంలో ఎలాంటి నీటి ఎద్దడి లేకుండా నీటి సౌకర్యం ఏర్పాటు చేశారు. పరిసరాలను ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా తన సిబ్బందితో చేయిస్తున్నారు. తన సిబ్బందితో జాతర కలియ తిరుగుతూ పరిసరాలను శుభ్రంగా ఉంచే విధంగా భక్తులకు పలు సూచనలు సలహాలు చేస్తున్నారు.

# వైరా మున్సిపాలిటీ అభివృద్ధి బాధ్యత నాదే

**మోడ్రన్ పట్టణంగా తీర్చిదిద్దుతా.. ఉపముఖ్యమంత్రి భట్టి**

ఖమ్మం వైరా: ఫిబ్రవరి 16 ప్రజా జ్యోతి: వైరా మున్సిపాలిటీ అన్ని విధాల అభివృద్ధి చేస్తానని, మోడ్రన్ పట్టణంగా తీర్చిదిద్దుతానని ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క అన్నారు. సోమవారం వైరా పురపాలక మొదటి మహిళా చైర్ పర్సన్ గా డాక్టర్ కాపా చంద్రకళని కాంగ్రెస్ కౌన్సిలర్లు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఎమ్మెల్యే ఓటు తో పాటు ఇండిపెండెంట్ కౌన్సిలర్



కూడా చంద్రకళకే చెయ్ ఎత్తారు. ఉప చైర్మన్ గా కట్ల సంతోష్ ని కూడా అంతే ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. చంద్రకళ ఎన్నికైన వెంటనే పట్టణంలో భార్యగా ర్యాలీ నిర్వహించిన అనంతరం, ఎమ్మెల్యే మాలోతు రామదాసు నాయక్, కాంగ్రెస్ పార్టీ జిల్లా మాజీ, తాజా అధ్యక్షులు దుర్గాప్రసాద్, నూతి సత్యనారాయణతో కలిసి మదిర వెళ్లారు. అక్కడ ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్కని మర్యాదపూర్వకంగా కలిశారు. కృతజ్ఞతలు తెలియజేశారు. నూతనంగా ఎన్నికైన చంద్రకళకు బట్టి అభినందనలు తెలియజేశారు. సమర్థవంతంగా పనిచేసి రాజకీయంగా మంచి పేరు తీసుకురావాలని అన్నారు. తన మీద నమ్మకంతో ఆశీర్వదించినందుకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా భట్టి విక్రమార్క మాట్లాడుతూ వైరా మున్సిపాలిటీ అన్ని విధాలుగా తానే అభివృద్ధి చేస్తానని రాష్ట్రంలోనే మోడ్రన్ పట్టణంగా వైరా తీర్చిదిద్దుతానని చెప్పారు. ఎన్నికలకు ముందు ఇచ్చిన అన్ని వాగ్దాలను నెరవేరుస్తానని అన్నారు. అధికంగా వైరాకి నిధులు మంజూరు చేసి అభివృద్ధిలో అగ్రగామిక నిలుపుతానని తెలిపారు ఆయనతోపాటు లైన్స్ క్లబ్ మాజీ గవర్నర్ కాప మురళీకృష్ణ 20వ వార్డు అభ్యర్థి ఉండు వరలక్ష్మి ఆమె భర్త డాక్టర్ శ్యాంబాబు 4వవార్డు కౌన్సిలర్ నిమ్మ తోట శ్రావణి, కాంగ్రెస్ నాయకుడు వేముల రత్నాకర్ నార్పనేనిపల్లి సర్పంచ్ శేఖర్ రెడ్డి తదితరులున్నారు.

# ముున్సిపల్ చైర్మన్ గా పావుశెట్టి సునీల్ కుమార్ అనే నేను..

## వైస్ చైర్ పర్సన్ గా ఏకు దివ్య..

## మున్సిపల్ కౌన్సిలర్ల ప్రమాణ స్వీకారం..

పరకాల, ఫిబ్రవరి 16,(ప్రజా జ్యోతి): పరకాల మున్సిపల్ కార్యాలయంలోని సమావేశపు హాలులో నూతనంగా ఎన్నికైన వార్డు కౌన్సిలర్ ల ప్రమాణ స్వీకార



కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించారు. కౌన్సిలర్ ల చేత పరకాల ఆర్డీవో డాక్టర్ కన్నం నారాయణ ప్రమాణ స్వీకారం చేయించారు. ప్రమాణ స్వీకారం చేసిన కౌన్సిలర్ లను మున్సిపల్ కమిషనర్ అంజయ్య, అధికారులు, సిబ్బంది శాలువాలతో ఘనంగా సన్మానించారు. కౌన్సిలర్ లకు ధ్రువపత్రాలను అధికారులు అందజేశారు. ముందుగా నూతన కౌన్సిలర్ ల ప్రమాణ స్వీకార కార్యక్రమం జరగగా అనంతరం పురపాలక చైర్మన్, వైస్ చైర్మన్ ల ఎన్నిక ప్రక్రియను నిర్వహించారు. చైర్మన్, వైస్ చైర్మన్ ల ఎన్నికకు కౌన్సిలర్ల నుండి ప్రతిపాదనలు అధికారులు ఆహ్వానించారు. ముందుగా చైర్మన్ గా పావుశెట్టి సునీల్ కుమార్ ను కౌన్సిలర్ లు ప్రతిపాదించి బలపరిచారు. అదేవిధంగా వైస్ చైర్ పర్సన్ గా ఏకు దివ్య ను ఎన్నుకున్నారు. చైర్మన్ గా పావుశెట్టి సునీల్ కుమార్, వైస్ చైర్ పర్సన్ గా ఏకు దివ్య ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందర్భంగా పరకాల తహసిల్దార్ విజయలక్ష్మి, ఎంపీడీవో రవీందర్, టిపిఓ సుష్మ, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# చైర్ పర్సన్ పదవి డాక్టర్ కి..

**వైస్ చైర్మన్ పదవి యువ నాయకుడికి..**

**ప్రజా సేవలో ఒకరు.. పార్టీని నమ్ముకున్నది మరొకరు..**

**ఆ ఇద్దరు నాయకుల పదవులను ముందే చెప్పిన ప్రజా జ్యోతి**

**వర్గ విభేదాలు ఉన్నా.. ఎమ్మెల్యే మార్క్ చూపించారు**

ఖమ్మం వైరా ఫిబ్రవరి 16 ప్రజా జ్యోతి: వైరా మున్సిపాలిటీ పరిధిలో జరిగిన ఎన్నికల్లో గెలుపొందిన 20 మంది కౌన్సిలర్లు సోమవారం వైరా మున్సిపాలిటీ కార్యాలయంలో ప్రమాణం చేశారు. అనంతరం గంట గ్యాప్ తర్వాత కాంగ్రెస్ కౌన్సిలర్లంతా చైర్మన్, వైస్ చైర్మన్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. తొలుత డాక్టర్ కాపా చంద్రకళని నాలుగో వార్డు కౌన్సిలర్ నిమ్మతోట శ్రావణి, 20వ వార్డు కౌన్సిలర్ ఉండు వరలక్ష్మి బలపరిచారు. వైస్ చైర్మన్ గా కట్ల సంతోషిని 9వ వార్డు కౌన్సిలర్ ముళ్లపాటి విజయలక్ష్మి, 16వ వార్డు కౌన్సిలర్ రాసబంటి బలరామయ్య బలపరిచారు. డాక్టర్ కాపా చంద్రకళని చైర్ పర్సన్ గా, కట్ల సంతోష్ ని వైస్ చైర్మన్ గా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు 12 మంది కాంగ్రెస్ కౌన్సిలర్లు, ఎమ్మెల్యే, ఒక ఇండిపెండెంట్



చేతులెత్తి బలపరిచారు. బిఆర్ఎస్ 6, సిపిఎం1 మొత్తం ఏడు మంది కౌన్సిలర్ ఉన్నారు మాదినేని సునీత సిపిఎం కౌన్సిలర్ కృష్ణని చైర్మన్ అభ్యర్థిగా బలపరిచారు. చైర్మన్ ఎవరు, వైస్ చైర్మన్ ఎవరు అనేదానిపై గత మూడు రోజులుగా జరిగిన ఉత్కంఠకు తెరపడింది. ఎన్నిక ప్రశాంతంగా ముగిసింది ఎన్నికల నిర్వహణ జరుగుతున్నంత సేపు ఉత్కంఠంగా సాగింది కాంగ్రెస్ ఎవరిని నియమిస్తుందోనని, ఒక దశలో అభ్యర్థుల్లో టెన్షన్ మొదలైంది చైర్మన్ ఉప చైర్మన్ ఎవరిని వరిస్తుందోనన్న, ఉత్కంఠ రెండు గంటలు సాగింది. అయితే చైర్మన్ రేస్ లో ఉన్న బొర్ర ఉమాదేవి రెండుసార్లు తన సీట్లో నుంచి లేచి ఎమ్మెల్యే దగ్గరకు వెళ్లి మాట్లాడారు. టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ గౌడ్ ఎన్నిక ప్రక్రియ వాయిదా వేయాలని సూచిస్తున్నట్లు చెప్పారు. మాట్లాడి వాయిదా వేయాలని చెప్పారు. అయిన ప్పటికీ ఎమ్మెల్యే ఎన్నిక ప్రక్రియ పూర్తి చేశారు. అయితే ఎన్నికల నిబంధన ప్రకారం పార్టీ అధ్యక్షులు చెబితే ఎన్నిక ఆపడం జరగదు, అధికారుల చేతుల్లో ఉంటుంది ఉంటుంది కాబట్టి, అందుకు ఎన్నికల కమిషన్ ఆదేశాలు, లేదా కలెక్టర్ ఆదేశాలు ఉంటే ఎన్నికలను వాయిదావేసే అవకాశం ఉంటుంది. ఎన్నిక పూర్తయ్యే వరకు ఉమాదేవి అసహనంగా కనిపించారు. బొర్ర వర్గానికి అన్యాయం జరిగినట్టుగా ఆ వర్గ శ్రేణులు అసంతృప్తిగా ఉన్నారు. ఎన్నికల నిర్వహణ అధికారిగా ఖమ్మం ఆర్డీవో, వైరా మున్సిపల్ కమిషనర్ నిర్వహించారు. ఆర్డీవో రాజ్యాంగ నిబంధనలను కౌన్సిలర్లకు ముందుగా వివరించారు. కాంగ్రెస్ పార్టీ విప్పుజారీ చేసిందని చెప్పారు. స్థానిక ఎమ్మెల్యే రాందాస్ నాయక్ కి ఆ పార్టీ అధ్యక్షుడు విప్ జారీ అధికారం ఇచ్చినట్టుగా తెలిపారు. ఇతర పార్టీల నుండి విప్పు రాలేదన్నారు. కాంగ్రెస్ పార్టీకి వ్యతిరేకంగా చెయ్యి ఎత్తితే మాండేట్ మీద గెలిచారు కాబట్టి, విప్పు జారీ అయిన మూడు రోజుల్లో వాళ్ళ గెలుపు నియామకం రద్దవుతుందని తెలియజేశారు. విప్పు గురించి చెప్తున్నంతసేపు ఆల్ మొత్తం పిన్ డ్రాప్ సైలెంట్ గా మారింది. ఇష్టం లేని కౌన్సిలర్లు కూడా అనివార్యంగా అందరూ చేతులెత్తారు. ఎన్నిక ప్రక్రియ ప్రశాంతంగా జరగడంతో ఎమ్మెల్యే ఊపిరి పీల్చుకున్నారు. ఎన్నిక ప్రక్రియ పూర్తికాగానే, తాజా, మాజీ ఖమ్మం జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు నూతి సత్యనారాయణ, పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ వైరా మున్సిపల్ కార్యాలయానికి చేరుకొని, చైర్పర్సన్ డాక్టర్ కాపా చంద్రకళని,




వైస్ చైర్మన్ కట్ల సంతోషిని అభినందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాందాస్ నాయక్ మాట్లాడుతూ, వైరా పట్టణాన్ని సుందరీ కరణ చేస్తానని చెప్పారు. ఉపముఖ్యమంత్రి సహకారంతో అధిక నిధులు తెస్తానని, ఎన్నికల్లో ఇచ్చిన హామీలన్నీ నెరవేరుస్తానని తెలిపారు. వైరా సీఐ వెంకటకృష్ణ పర్యవేక్షణలో బందోబస్తు నిర్వహించారు.

# ఇక ఈ అవమానాన్ని భరించలేను

మొదటిపేజీ తరువాయి..

ఎన్నికయ్యారు. దీంతో జీవన్‌రెడ్డి అసహనానికి గురైనట్లు సమాచారం. ఈ ఎన్నిక ముగింపు కాదు.సోమవారం జీవన్ రెడ్డి మీడియాతో మాట్లాడుతూ.. జగిత్యాలలో ఎమ్మెల్యే సంజయ్ ఉ



న్నంతకాలం నాకు వేధింపులు తప్పవు. పవర్ ఆఫ్ అటార్నీ ఎమ్మెల్యే సంజయ్‌కు రాసిచ్చారా అంటూ ఆవేదన చెందారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యేకు జగిత్యాల కాంగ్రెస్ పట్టా రాసిచ్చారు. ఎమ్మెల్యే పార్టీ మారలేదని స్పీకర్ అంటున్నారు. ఆయన మాత్రం కాంగ్రెస్ పార్టీతో సంసారం చేస్తున్నారు. కార్యకర్తల మనోభావాలను పార్టీ అధినాయకత్వం గౌరవించాలి. జగిత్యాలలోనే ఇలా ఉంటే.. పార్టీ మారిన మరో 9 ప్రాంతాల్లో ఎలా ఉందో..అని జీవన్‌రెడ్డి వ్యాఖ్యానించారు. జగిత్యాల మున్సిపల్ చైర్ పర్సన్ ఎంపిక విషయంలో కాంగ్రెస్ సీనియర్ నేత, ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి అసంతృప్తితో ఉన్నారు. తన ప్రతిపాదనను కాదని, ఎమ్మెల్యే సంజయ్ కుమార్ వర్గానికి అధిష్టానం ప్రాధాన్యత ఇవ్వడంతో ఆయన కలత చెందారు. తన వర్గానికి చెందిన వ్యక్తికి కాకుండా.. ఎమ్మెల్యే సంజయ్ కుమార్ వర్గానికి చెందిన సమిండ్ల వాణిని జగిత్యాల మున్సిపల్ చైర్ పర్సన్‌గా ఎంపిక చేయడాన్ని ఆయన అవమానంగా భావిస్తున్నారు.

'నా గురించి, పార్టీతో నాకు ఉన్న అనుబంధం గురించి మీకు తెలుసు. పార్టీలో కొనసాగాలనే విషయంపై ఆలోచించుకోవాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఆయన ఎవరో వచ్చి మా మీద ఆధిపత్యం చెలాయిస్తున్నారు. మా హక్కులను కాలరాస్తున్నారు. మా కాంగ్రెస్ కార్యకర్తల హక్కులను కాపాడలేకపోతున్నా. ఈ క్షోభ ముగింపు కాదు. ఈ వేధింపులు భరిస్తూ పార్టీలో కొనసాగగలుగుతామా? అన్న ప్రశ్న తలెత్తుతోంది. ఈ వేధింపులు భరించగలుగుతానా? ఎంత కాలం భరించగలుగుతాను? దీనికి పరిష్కారం ఏంటి? అని కూడా ఊహించలేకపోతున్నా' అంటూ ఆవేదన వ్యక్తం చేశారు.

# నేటినుంచి హైటెక్స్ వేదికగా బయో ఏషియా సదస్సు

మొదటిపేజీ తరువాయి..

వస్తున్న విప్లవాత్మక పరిణామాలు' అనే ప్రధాన ఇతివృత్తంతో నిర్వహిస్తున్నారు. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానమైన ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ), ఆటోమేషన్ వంటివి లైఫ్ సైన్సెస్ , హెల్త్‌కేర్ రంగాలను ఎలా ప్రభావితం చేస్తున్నాయనే అంశాలపై ఈ సదస్సులో లోతైన చర్చలు జరగనున్నాయి. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ముందుగా అంతర్జాతీయ ఎగ్జిబిషన్‌ను ప్రారంభించి, అనంతరం సదస్సును ఉద్దేశించి ప్రసంగించనున్నారు. ఈ సదస్సులో పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు తో పాటు అంతర్జాతీయ స్థాయి నిపుణులు పాల్గొంటారు. పెన్సిల్వేనియా యూనివర్సిటీ స్కూల్ ఆఫ్ మెడిసన్ ప్రొఫెసర్ ప్రొఫెసర్ బ్రూస్ ఎల్ లెవిన్, ఆమ్జెన్ చీఫ్ సైంటిఫిక్ ఆఫీసర్ డాక్టర్ హోవర్డ్ వై చాంగ్ పాల్గొననున్నారు.



వీరితో పాటు 50కి పైగా దేశాల నుండి సుమారు 4,000 మంది ప్రతినిధులు, శాస్త్రవేత్తలు , ఫార్మా దిగ్గజాలు ఈ వేదికపై తమ అభిప్రాయాలను పంచుకోనున్నారు.రెండు రోజుల పాటు జరిగే ఈ సదస్సులో లైఫ్ సైన్సెస్ రంగానికి సంబంధించిన అనేక కీలక అంశాలతో పాటు నెక్స్ట్ జనరేషన్ బయోలాజిక్స్.. ఔషధ తయారీలో వస్తున్న నూతన మార్పులు. ఏఐ / డిజిటల్ ట్రాన్స్‌ఫార్మేషన్.. డేటా అనలిటిక్స్ , ఏఐ సాయంతో రోగ నిర్ధారణ, చికిత్స. తెలంగాణ రైజింగ్ 2047.. 2047 నాటికి తెలంగాణను వరల్డ్–క్లాస్ లైఫ్ సైన్సెస్ ఎకోసిస్టమ్‌గా మార్చే రోడ్‌మ్యాప్. ఆర్ / డీ (పరిశోధన).. గ్లోబల్ హెల్త్ ఇంపాక్ట్ , కొత్త వ్యాధుల చికిత్సకు అవసరమైన మౌలిక వసతులు వంటి వాటిపై చర్చాగోష్టులు నిర్వహించనున్నారు. ఈ సదస్సు ద్వారా హైదరాబాద్ నగరం ప్రపంచ లైఫ్ సైన్సెస్ మ్యాప్‌లో తన స్థానాన్ని మరింత సుస్థిరం చేసుకోనుంది. లైఫ్ సైన్సెస్ రంగంలో సుమారు 9,000 చదరపు మీటర్ల విస్తీర్ణంలో ఏర్పాటు చేసిన ఎగ్జిబిషన్, 175కి పైగా ప్రదర్శనకారులు ఈ సదస్సు ప్రత్యేక ఆకర్షణగా నిలవనున్నారు. దేశంలోనే అతిపెద్ద 'టెక్‌బయో' హబ్‌గా తెలంగాణను తీర్చిదిద్దడమే లక్ష్యంగా ఈ సదస్సు రూపుదిద్దుకుంది.

# సెంట్రల్ వర్సిటీ ల్యాప్‌టాప్ చోరీ కేసు

మొదటిపేజీ తరువాయి..

కూకట్‌పల్లికి చెందిన రేగుల చంద్రశేఖర్‌ని (30) ప్రధాన నిందితుడిగా గుర్తించారు. మిగిలిన ఇద్దరు సాయి చరణ్ (19), అశ్విన్ రావు (19)లను అరెస్ట్ చేశారు. వీరిద్దరూ విద్యార్థులే. యూనివర్సిటీ భద్రతా వ్యవస్థ గురించి సరైన అవగాహనతో, అర్ధరాత్రి సమయంలో దుండగులు లోపలికి ప్రవేశించి చోరీకి పాల్పడ్డారు. సీసీటీవీ ఫుటేజ్, సాంకేతిక ఆధారాలతో ప్రత్యేక బృందాలు దర్యాప్తు చేసి.. నిందితులను గుర్తించి, అరెస్ట్ చేశారు. నిందితుల వద్ద నుంచి సుమారు 60 ల్యాప్‌టాప్‌లను స్వాధీనం చేసుకున్నారు. అలాగే చోరీకి ఉపయోగించిన 2 కార్లు, 3 సెల్ ఫోన్లను కూడా సీజ్ చేశారు. ఈ కేసులో నిందితులను రిమాండ్‌కు తరలించారు గచ్చిబౌలి పోలీసులు. యూనివర్సిటీ క్యాంపస్‌లో భద్రతా లోపాలపై కూడా దృష్టి సారించి తదుపరి చర్యలు తీసుకుంటామని అధికారులు పేర్కొన్నారు.

# రైతులకు ప్రభుత్వం తీపి కబురు

మొదటిపేజీ తరువాయి..

నేరుగా జమ కానున్నాయి. దీని ద్వారా సుమారు 2.17 లక్షల మంది రైతులు నేరుగా లబ్ధి పొందనున్నారు. ఇప్పటి వరకు రాష్ట్ర ప్రభుత్వం రైతులకు మొత్తం 1,939.58 కోట్ల రూపాయల బోనస్‌ను చెల్లించింది. రాష్ట్రంలో సన్న బియ్యం సాగును ప్రోత్సహించడం, రైతులకు మెరుగైన గిట్టుబాటు ధర అందించడమే ప్రభుత్వ లక్ష్యమని అధికారులు తెలిపారు. ల్గ÷తుల సంక్షేమమే ప్రాధాన్యంగా .. ధాన్యం కొనుగోళ్లు, బోనస్ చెల్లింపులు, ఎమ్ఎస్‌పీతో పాటు అదనపు ప్రోత్సాహకాలను రాష్ట్ర ప్రభుత్వం అందిస్తోంది. ఈ నిధుల విడుదలతో పెండింగ్ బకాయిలు దాదాపు పూర్తిగా క్లియర్ అయ్యే అవకాశం ఉంది. రైతులు తమ బ్యాంక్ ఖాతాలను చెక్ చేసుకోవాలని, ఏవైనా సమస్యలు ఉంటే సంబంధిత కొనుగోలు కేంద్రాలు, సివిల్ సప్లైస్ శాఖను సంప్రదించాలని అధికారులు సూచించారు. పెండింగ్ బకాయిలు విడుదలతో రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.




# అన్నిరంగాల్లో కృత్రిమ మేధ వినియోగం

మొదటిపేజీ తరువాయి..

ప్రజాస్వామ్య వ్యవస్థ దెబ్బతినే అవకాశం ఉందని ఆందోళన వ్యక్తంచేశారు. దిల్లీలో ఏఐ ఇంపాక్ట్ సమ్మిట్ ప్రారంభం కానున్న నేపథ్యంలో.. నిర్వహించిన ఓ కార్యక్రమంలో కేంద్రమంత్రి మాట్లాడుతూ ఈ వ్యాఖ్యలు చేశారు. ఏఐ ద్వారా విద్య, వైద్య, వ్యవసాయం, పరిపాలన వంటి అన్ని రంగాల్లో పనులు సులభమవుతు న్నాయని కేంద్రమంత్రి పేర్కొన్నారు. కాబట్టి దేశప్రజలందరూ కృత్రిమ మేధపై అవగాహన పెంచుకోవాల్సిన అవసరం ఉందన్నారు. భారత్ వంటి అధిక జనాభా గల దేశాల్లోని ప్రజలకు డిజిటల్ అక్షరాస్యత లేకపోతే సైబర్ నేరాలకు గురయ్యే ప్రమాదం ఉందన్నారు. కాబట్టి కృత్రిమ మేధ వినియోగంపై పాఠశాల స్థాయి నుంచే పిల్లలకు అవగాహన కల్పించాలన్నారు. పాఠ్యాంశాల్లో ఈ సమాచారాన్ని పొందుపరచాలన్నారు. ఇదిలావుంటే దేశ రాజధాని దిల్లీ వేదికగా 'ఇండియా– ఏఐ ఇంపాక్ట్ సమిట్' ప్రారంభమైంది. 20వ తేదీ వరకు కొనసాగనుంది. ప్రధాని మోదీ ఆహ్వానం మేరకు బ్రెజిల్, ఫ్రాన్స్, స్పెయిన్, స్విట్జర్లాండ్, యూఏఈ తదితర దేశాల నేతలు హాజరుకానున్నారు. 45కుపైగా దేశాల ప్రతినిధులు పాల్గొంటున్నారు. ఈ నేపథ్యంలో అధికారులు పకడ్బందీ భద్రతా ఏర్పాట్లు చేశారు. సదస్సు వేదిక 'భారత్ మండపాన్ని' కృత్రిమ మేధ ఆధారిత నిఘా, ఆధునిక రక్షణ వ్యవస్థలతో శత్రుదుర్భేద్యంగా మార్చారు. వైమానిక దాడులను అడ్డుకునేందుకు భారత్ మండపం కాంప్లెక్స్‌లో అయిదు యాంటీ డ్రోన్ వ్యవస్థలు, నాలుగు ఎయిర్ డిఫెన్స్ గన్‌లను మోహరించారు. ఉగ్రదాడుల వంటి ఘటనలను తిప్పికొట్టేందుకు ఎన్ఎస్‌జీ సహా పలు భద్రతా సంస్థలను రంగంలోకి దించారు. మూడంచెల భద్రతను ఏర్పాటు చేశారు. ప్రధాని మోదీ, అంతర్జాతీయ వీవీఐపీల భద్రతా బాధ్యతలను ఎస్పీజీకి అప్పగించారు. సీఐఎస్ఎఫ్, బీఎస్ఎఫ్, సీఆర్పీఎఫ్, ఐటీబీపీ బృందాలు భారత మండపం పరిసరాల్లో భద్రతను పర్యవేక్షిస్తున్నాయి. దిల్లీ వీధుల్లో 10 వేలమందికిపైగా పోలీసులను మోహరించారు. సదస్సు జరుగుతున్న ప్రాంతాన్ని 10 జోన్‌లు, 22 సెక్టార్లుగా విభజించారు. వీటిని కమాండ్, కంట్రోల్, కమ్యూనికేషన్, ఇంటెలిజెన్స్ సిస్టమ్ ద్వారా పర్యవేక్షిస్తున్నారు. ఏఐ కెమెరాల ద్వారా రద్దీ నిర్వహణ, అనుమానాస్పద కదలికలు, గుర్తుతెలియని వస్తువుల విశ్లేషణ చేపడుతున్నారు. డిజిటల్ పాసులు, క్యూఆర్ కోడ్‌ల ద్వారానే అతిథులను లోపలికి అనుమతిస్తున్నారు. వీవీఐపీల రాకపోకల సమయంలో ట్రాఫిక్, సెక్యూరిటీ ఇబ్బందులు తలెత్తకుండా ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. విదేశీ అతిథుల కోసం కేంద్రం బుల్లెట్ ప్రూఫ్ కార్లను సమకూర్చింది. వారు బస చేస్తున్న హోటళ్లలో రెండు వారాల నుంచే భద్రతా ప్రొటోకాల్‌లు అమలులో ఉన్నాయి.

Printed and Published by V. SRINIVAS REDDY on behalf of M/S SAI KRISHNA PUBLICATIONS Owned by M/S SAI KRISHNA PUBLICATIONS Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industrial Estate, IDA, Gandhinagar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri Dist, Telangana. Published at H.No. 1-2-79/4/A, Shanthi Nagar, Adilabad, Adilabad Dist, Telangana. Editor: V. SRINIVAS REDDY, RNI No. TELTEL/2008/24799, Ph No: 9440231967